# జ్యోతి


సచిత్ర మాస పత్రిక

7 A. శివాజీ స్ట్రీట్

టి. నగర్, మద్రాసు-17.

ఫోన్ : 442001

విడి ప్రతి వెల

ఒక రూపాయి

సాలీన చందా

పన్నెండు రూపాయలు

సంపుటి 9

నవంబరు 1971

సంచిక 11

సంస్థాపకులు :

శ్రీ. శే. వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్ :

శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

Edited & Published by V. Leelavaty Raghavaiah 7-A, Sivaji Street Madras-17 and Printed by B. V. Narasimha Rao, at Sri Krisha Chitra Printers, 7, Nageswara Rao Road, Madras-17




ముఖచిత్రం
సత్యచిత్ర వారి
'తాసిల్దారుగారి అమ్మాయి'

# తొలిమాట

శ్రీమతి సులోచనారాణి అస్వస్థతగా హాస్పిటల్‌లో వున్నందున ఈ నెల 'ఆశల శిఖరాలు' సీరియల్ పాఠకులకు అందికచలేక పోయినందుకు విచారిస్తున్నాము. వారు త్వరలో ఆరోగ్యవంతులవాలని 'జ్యోతి' మనసారా కోరుకుంటూంది.

*　　*　　*

దీపావళి సంచికను సర్వాంగసుందరంగా తీర్చి దిద్దటంలో మాకు సహకరించిన రచయిత రచయిత్రులకు, ఏజంట్లకు, ప్రకటనదార్లకు, సంచికను ఆదరించిన పాఠకులకు మా హృదయపూర్వక అభివందనలు.

*　　*　　*

అనుకొన్న విధంగా కొన్ని శీర్షికలు ఈ నెల ప్రచురించలేకపోయాం. అందుకు కారకులు ఎవరైనా పాఠకుల దృష్టిలో మాత్రం మేమే అవుతాం. వచ్చేనెల నుంచి మా మాట నిలబెట్టుకొంటాము.


అనురాగ
వల్లరి
కొల్లకుదురు-
రాజశేఖరరెడ్డి

బ్రాడ్ బజార్ గల్లీలోంచి హడా వుడిగా రాము పరుగెత్తు కొంటూ వచ్చాడు. అప్పుడే బయలుదేర బోతోతున్న డబుల్ డెక్కర్ బస్‌లో ఎక్కబోయాడు. ఫుట్ బోర్డు ప్రయాణీకులతో కిక్కిరిసి వుంది. ఎక్కేందుకు తావే కను పించలేదు. "సలామ్ బాబూజీ! నన్నెక్కనివ్వండి" అని అడి గాడు.

ఇంతలో ఆ బస్ దగ్గరికి సడన్ బ్రెక్‌తో కారాగింది. గబగబా ఓ యువతి కారు దిగి బస్ కేసి నడిచింది. జనం కళ్ళన్నీ ఆమె వైపు తిరిగాయి. ఆమె రాగానే ఫుట్‌బోర్డుపై వ్రేలాడు తున్న కొందరు కిందకు దిగారు. "ఎక్కమ్మా" అన్నా రెవరో!

రాము ఆమెను చూసి ఉత్సాహితు డైయ్యాడు. ఏదో ఆశ్చర్యం కళ్ళలో పొరగమ్మింది. ఆమెను వెంబడిస్తూ జొర బడాలని ప్రయత్నించారు. అప్పటికే దిగిన వారు ఎక్కేశారు. ఆమెకు ఏర్పరిచిన దారి మూసుకు పోయింది. బస్సు బయలు దేరింది.

'పీచే బస్‌మె ఆవ్ రే'' అన్నాడొక ప్రయాణీకుడు.

ఆ మాటలు వినిపించుకోలేదు. కదులు తున్న బస్‌తో పాటూ పరుగెత్తాడు. అంత లేదు. అయినా పట్టుదలతో వెంటపడ్డాడు. చివరకు రాడ్ చిక్కించు కొని ఒక కాలు లోపల పెట్టి వ్రేలాడాడు. లోపలనుండి ఎవరో పైకి రమ్మని లాగారు.

పై అంతస్థులో సీట్లన్నీ నిండి వున్నాయి. రాము ఉసూరు మన్నాడు. అతడి కళ్ళు ఎవరి కోసమో వెతికాయి. ఆమె కూర్చొని వుండడం చూచి తృప్తి పడ్డాడు. ఏవో ఆలోచనలు పలుకరించాయి.

బయట సన్నని వాన తుంపర పడు తోంది. నేల ఈవి నట్టు జనం తిరుగాడు తున్నారు. బడికి పొయ్యే పిల్లలతో రోడ్లు కళకళ లాడు తున్నాయి. రాము కళ్ళు విప్పార్చి ఉత్సాహంతో వారిని చూస్తూ నిలబడ్డాడు.

బస్ అఫ్‌జల్‌గంజ్‌లో నిలచింది. ఇద్దరు లేచి నిలబడ్డారు. అటుకేసి రాము రివ్వున దూసు కొంటూ పోయాడు. ఆ సీట్లో జారపడ్డాడు. తను కోరిన వారి చెంత సీటు దొరికి నందుకు సంబర పడుతూ ఆమె కేసి చూశాడు.

ఆమె కిటికీలోంచి చూస్తోంది. వర్షంలో పరుగులు తీసే పిల్లల్ని చూస్తూ ముచ్చట పడుతుంది. కళ్ళతో నవ్వు తోంది. ఆమె మనస్సులోని సువాసన లేవో అంటినట్టు రాము బలంగా గాలి పీల్చాడు. బస్‌కోటి దగ్గర ఆగింది. కొం దరు దిగిపోయారు. కొత్తవారు పై

కొచ్చారు. రాము కుడివైపు కూర్చున్న యువతిని చూసి "హలో లీలా హౌ ఆర్ యూ" అన్నాడో ప్రయాణీకుడు విష్ చేస్తూ. లీల తలతిప్పి 'ఫైయిన్' అని నవ్వింది. రాముకు ఆ నవ్వు ఎంతో బలం ఇచ్చినట్టు అనిపించింది. అతని అంతరాత్మకు అనిర్వచనీయమైన ఆనందం కలిగించింది.

ఒక లావు పాటి స్త్రీ తన శరీరాన్ని మోయలేక మోస్తు వచ్చింది. రొప్పుతూ రాము పక్క కూలబడింది. ఆ బరువు రాముపై బడి సన్నగా మూలిగాడు.

"యాడకే ఎల్లమ్మా"! అంది ముందు సీట్లో కూర్చొన్న ముసలావిడ లావు పాటి స్త్రీని పలుకరిస్తూ.

"పోచమ్మ గుడికి" అంధి ముక్త సరిగా.

ఎల్లమ్మ ఎందుకో కోపంగా ఉంది. రుసరుసలాడుతోంది. మళ్ళీ పలకరిస్తే మీదబడి కరిచేట్టు కొరకొరా చూస్తోంది. ఆమెకు పెళ్ళయి పదేళ్ళు. పిల్లలు లేరు. భర్త రెండో వివాహం తల పెట్టాడు. ప్రతి రాయికీ రప్పకీ మొక్కుకుంది. రకరకాల నాటు మందుల్నీ వాడింది. ఎల్లమ్మకు పసిపిల్లల్ని చూస్తే చిరాకు. తనకు పుట్టలేదని కోపం. ఎక్కడ చూచినా పిగిలిన ఉసిళ్ళ పుట్టల్లా కనపించి, తనకు పిల్లలు లేరని పదేపదే జ్ఞప్తికి తెస్తుంటారని క్రోధం.

ఎల్లమ్మ తన మధ్యలో కూర్చున్న రాము కేసి కోపంగా చూసింది. అటు వైపు జరగమన్నట్టు కళ్ళతో సైగచేసింది. ఆ చూపులు రాముని భయపెట్టాయి. ఒకసారి తన కేసి చూసుకొని కుడివైపు ఒదిగాడు. బయటకు తొంగిచూచాడు.

వర్షం పెద్దదైంది. చల్లని గాలి ఈడ్చికొట్టు తోంది. రోడ్డుమీద ఒకావె బిడ్డపై చెంగు కప్పి తను తడుస్తూ పరుగులు తీస్తోంది. పాపల్ని ఒడిలో కూర్చొ పెట్టి ఆయా రిక్షాకి పరదా కట్టిస్తోంది. బిచ్చగత్తె చంటిబిడ్డను అక్కున చేర్చుకొని జరిగిన పైట కప్పి చేయిచాపి యాచిస్తోంది.

వర్షపు జల్లు బస్‌లో ఎగిరి పడుతోంది. "ఆ కిటికీ అద్దం మూయండి అంది ఎల్లమ్మ లీలను ఉద్దేశించి ఉల్లాసంతో బయటకు తొంగి చూస్తున్న రాము గతుక్కుమన్నాడు. మూసిన అద్దంలోంచి బయటకు నిక్కినిక్కి చూశాడు. అంతా అస్పష్టంగా కనుపిస్తోంది.

రాముకు లీలను చూస్తుంటే చెప్పలేనంత హాయి అనిపించింది. కట్టూ.... బొట్టూ.... ఆ తీరు చూసి తన ఆత్మీయులెవరో గుర్తు కొచ్చి కమల ముందు నిలిచారు. రాము మనోఫలకంపై లీల రూపం కొట్టి వచ్చినట్టు ప్రతిబింబించింది. రాము ఆలోచనా అలల నుండి ఏదో రూపం పైకి వచ్చింది.

ఊహ లేవో రాములో బొంగరంలా గుక్కపెట్టి గిర్రున తిరిగాయి. మనస్సుకు రెక్కలు మొలిచాయి. ఎక్కడెక్కడికో పరుగులు తీయించాయి. తారా జువ్వలా తారాపథం అందుకొన్నాయి.

రాము తన కుబుసం విడిచాడు. ఊహారాజ్యంలో పాదం మోపాడు. అక్కడ రాముకి.... కావలసినంత స్వేచ్ఛ! కోరినంత హాయి! ఏ చీకూ చింతా వుండదు! తిట్లూ .... దండింపులూ లేవు. యిష్టం వచ్చినట్టు తిరుగుతాడు. కోరిక దాన్ని అందుకొంటాడు. తన ఊహల రెక్కలు ఒక్కొక్కటి విప్పదవడం మొదలుపెట్టాడు.

అక్కడ....రాము కో చిన్న గుడిసె వుంది, కుక్కి మంచంపై వెచ్చగా పడు

---

తెలుగు భాషా పత్రిక

(తెలుగు భాషా సేవకై కంకణం కట్టుకున్న అమెరికా ఆంధ్రుల పత్రిక)

నిర్వహిస్తున్న

# సైన్సు ఫిక్షను కథల పోటీ

ఆధునిక విజ్ఞాన ప్రచారానికి సైన్సు ఫిక్షను (సైన్సు సూత్రాలను ఆధారం చేసుకుని వస్తున్న కథలు, నవలలు) ఎంతైనా ఉపకరిస్తుందని, అట్టి సాహిత్యం తెలుగులో అంతంతమాత్రంగా ఉందని "తెలుగు భాషా పత్రిక" సంపాదక వర్గం గ్రహించి సైన్సు ఫిక్షను కథల పోటీ నిర్వహిస్తున్నది.

**నిబంధనలు :**

1. స్వీయ రచనలే కాని అనువాదాలు పంపరాదు.
2. వ్రాతలో పదిహేను పేజీలను మించరాదు.
3. బహుమతి పొందిన కథలు 'తెలుగు భాషా పత్రిక' సంచికలో ప్రచురించబడతాయి.
4. రచనలు పంపుటకు ఆఖరు తేది జనవరి 31, 1972.

**మొదటి బహుమతి :** 300 రూపాయలు (మూడు వందల రూపాయలు)

**రెండవ బహుమతి :** 150 రూపాయలు

తెలుగు భాషా పత్రిక వివరాలకోసం దిగువ చిరునామాకు వ్రాయండి. రచనలను రిజిష్టర్డు బుక్ పోస్టులో పంపండి.

శ్రీ రెడ్ల శేషగిరిరావు, M. A., B. A. I. I. B.
'తెలుగు భాషా పత్రిక' గౌరవ ప్రతినిధి,
బ్యాంక్ ఆఫ్ ఇండియా,
విశాఖపట్నం-1, ఆంధ్రప్రదేశ్.

కొని ముసుగు తన్నిపెట్టాడు. మంచం క్రింద కుక్క విదురపోతోంది. బారెడు పొద్దెక్కింది. మంచి గంధం సువాసనలా తల్లివచ్చి నిలబడింది 'నా బంగారు కొండా విదురలేరా'- నాచిట్టితండ్రి మేలు కోరా' అని మేలుకొలుపులు పాడింది. చిద్దకంగా ఒత్తిగిల్లాడు. మారాం చేశాడు, తల్లి బ్రతిమలాడింది. ఏవేవో తియ్యని ఆశలు పెట్టింది. చివరకు ముసుగు లాగేసింది.

అరమోడ్పు కన్నులతో తల్లిని చూపి చిరునవ్వులు ఒలకబోశాడు. తల్లి మొహంలో అనురాగం....వాత్సల్యం చిందాడుతోంది. ఆప్యాయంగా రాముని ముద్దుపెట్టుకొంది. చిట్టి చేతులతో తల్లిని చుట్టివేసి గారాలు గువిశాడు.

తల్లి స్నానం చేయించింది. దొర బాబులా సింగారించింది. గోరుముద్దలు కలిపి అన్నం తినిపించింది. అకులో జొన్నరొట్టెలు పెట్టి కట్టింది. గూట్లో పుస్తకాల్ని తెచ్చిఇచ్చింది. బయట 'బెల్' విపిపించింది. రాము పరిగెత్తుకొంటూ వచ్చి 'నేను రెడీ' నాన్నా?'' అన్నాడు. ఇంతలో తల్లివచ్చి మురిపెంగా తండ్రి వద్దకు తీసుకెళ్ళి సైకిల్‌పై కూర్చొ బెట్టింది. ఒక్కసారిగా ముగ్గురు పకపకా నవ్వారు. ఆ నవ్వులు గుడిసెంతా ప్రతి ధ్వనించాయి. సంతోషంతో కుక్కతోక ఆడించింది. తల్లిచెయ్యి వూపుతూ టాటా చెపుతోంది. రాముకన్నుల్లో తల్లిరూపం కదిలాడుతోంది.

రాములో కన్నీళ్ళు తిరిగాయి. సాయం కాలందాకా తల్లివియోగంతప్పదు. సైకిల్ సాగిపోయింది. తండ్రి స్కూల్లో దిగవిడి చాడు. స్కూలు మెట్లెక్కుతూ పుస్త కాల్లోనుండి తల్లిఫొటో తీశాడు. చూసు కొని తృప్తిగా నవ్వాడు. ఫోటోని ముద్దు పెట్టుకున్నాడు.

''అలా మోచేతితో పొడుస్తావేం అటు జరిగి కూర్చో''అంది ఎల్లమ్మ కసిరి రాముని నెట్టేస్తూ.

రాము ఊహలఉండ జారిపడింది. కమ్మనికలలు చెదిరిపోయాయి వాస్తవ ప్రపంచంలోకి వచ్చాడు. బిడియపడుతూ లీలవైపు వొత్తిగిల్లాడు. అప్పుడే లీల రాముకేసి చూపింది. ఇద్దరి కనులూ క్షణంసేపు కలుసుకొన్నాయి. ఆ చూపులో ఆప్యాయత వుంది. అనురాగం వుంది. వాత్సల్యం వుంది. ఆ చూపులోని ఏదో వెలుగు రాముని ఒళ్ళంతా తడిమింది. పులకరించాడు, లీలఆత్మను రాము ఆమె కన్నుల్లో చూసినట్టయింది. ధనికుడు ధనం కోరుతాడు. దరిద్రుడు హృదయం కాంక్షిస్తాడు.

రాములో ఎంతో ధైర్యం వచ్చింది. ఉత్సాహంతో ఉరకలు వేశాడు. తన ఆత్మీయులైన వారెవరో తనచెంత వున్నట్టు తబ్బిబ్బు అయ్యాడు. లక్కపై

....పీలు హత్తుకున్నట్లుగా రాము వొదిగి వొదిగి లీలను హత్తుకొన్నాడు. మళ్ళా తియ్యని ఆలోచనల్లో మునిగాడు.

లీల రాముని గమనిస్తూనే వుంది. తను చూసిన చూపుతో ఒక్కసారిగా వచ్చిన మార్పు కనిపెట్టింది. రాములో మారుతున్న భావాల్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ కనుగొనల్లోంచి చూపు సారించింది. అతడి మహదానందం చాటున దాగిన రహస్య మేమైఉంటుంది? ఈ పసివాడు తనమండి ఆసిస్తున్న దేమిటి? ప్రపంచాన్ని జయించిన తృప్తి ఆ మొహంలో ఎందుకు కనిపిస్తున్నది?

లీల కుడిచెయ్యి చూపుడు వేలితో గెడ్డంపై రాసుకొంటూ ఆలోచించ సాగింది. ఆమెకు అంతుచిక్కలేదు. లీల బయటకు చూసింది. వర్షంతగ్గింది. కిటికీ గ్లాసు పైకెత్తింది. రోడ్డుపై పిల్లలు గుంపులు గుంపులుగా కదిలిపోతున్నారు. ఈ ప్రపంచమంతా పిల్లలమయం అని పిస్తున్నాయి. హరి విల్లువిరిసినట్లు రంగు రంగుల దుస్తుల్లో మెరుస్తున్నారు.

ఈ పసిపాపల్ని కనిపెంచే తల్లిదం డ్రులు ఎంత అదృష్టవంతులు? ఎంతో పెట్టి పుట్టివుండాలి! పసిపాప నట్టింట పారాడే అదృష్టం తనకు లేదు. సమస్త భోగాలున్నాయి. ఏరి కోరి వలచినభర్త నీడలోనే జీవితం సాగుతోంది. తన జీవితం నందనవనంలోకి విసిరివేయబడి? దని అందరూ మురుస్తారు. అతృప్తత.... కనుపించని ముళ్ళమంటలున్నాయని వారి కేం తెలుసు?

తనకు మన స్తత్వ శాస్త్రంలో డిగ్రీ లుంటేనేం? తన అంతరాంతరాల్లో పేరు కున్న అతృప్తి తొలగించుకో కలిగిందా? జీవితంతో రాజీపడి నెట్టుకొస్తోంది! లీలలో ఏవేవో కోరికలు మోసులెత్తాయి. తను తల్లి అయి....లాలిస్తున్నట్టు....ముద్దుమురి పాలు తీర్చుకొంటున్నట్టు .... ఊహలు కలిగాయి.

బస్ సడన్ బ్రేకుతో కీచుకొంటూ ఆగింది. అబిడ్ సర్కిల్ దాటి తాజమహల్ దగ్గర నిలబడింది. రాము నిక్కినిక్కి చూచాడు. అక్కడ ఎన్నో స్కూళ్ళకు కూడలి. వారికోసం ట్రాఫిక్ అంతా పెద్ద జామ్ అయింది. కాన్‌స్టేబిల్ మరీ చిన్న చిన్న పిల్లల్ని రోడ్డు దాటిస్తున్నాడు.

సైజులవారిగా సాగిపోతున్న పిల్లల్ని చూస్తూ రాము ఉల్లాసంతో ఊగాడు. పైకి లేచి నిలబడి కిటికీలోంచి బయటకు చూచాడు.

"తప్పుకో పాపా! అ...రె....రె రిజా వచ్చేస్తోంది! ఓయ్ రిజా వాలా.... అలా స్పీడుగా పోనిస్తావేం! నెమ్మది .. నెమ్మది అ....మ్మ ...య్య! పాపవాచే సింది" అని కేకలు పెట్టాడు.

"ఓ....య్ పాపా! అలా దిక్కులు చూస్తూ నడుస్తావేం! నీ వెనుక సైక్లి

లొస్తుంటే! తప్పుకో .... తప్పుకో..... అయ్య బాబోయ్ ఎంత చెప్పినా వినిపించు కోదేం! ఏయ్ సైకిల్‌వాలా! ఏంటా విసురు! పాపాయి కనుపించడం లేదూ. కళ్ళు నెత్తి కెక్కాయా'' అని అరుస్తూ చప్పట్లు చరిచాడు.

''ఓ....బాబూ చెల్లిని వదిలేసి అలా పరుగిడతావేం! నీతో తీసుకపో! అ.... రె....రె పాప ఏడుస్తున్నదే? కానిస్టేబుల్ గారూ! ఆ పాపను రోడ్డు దాటించండి'' అని రాము చెప్పుకుంటూ పోయాడు.

ఎదురుగా గ్రామర్ స్కూలు ఆవర ణలో క్రికెట్ ఆట సాగుతుంది. వారిని చూస్తూ....తను అలా ఎప్పుడు ఆడ గలడు? ఆట చూస్తూ....నేనైతేనా?....ఆ బంతిని ఫోర్ కొట్టేవాణ్ణి అ....రె....రె కాచ్.... కాచ్ .... పట్టుకో .... పట్టుకో ఛీ....ఛీ వదిలేశాడు!''

బస్సుకదిలింది.రామువచ్చి కూర్చొన్నాడే కానీ మనస్సంతా పిల్లల పైనే వుంది. తల్లిదండ్రులు చిన్న పిల్లల్ని వదిలి ఎలా వుంటారో? వారి కేమైనా ఐతే ఏమౌ తారో? స్కూళ్ళన్నీ పిల్లల ఇళ్ళ దగ్గరే పెడితే ఎంతో మేలు—అనుకున్నాడు. రాము.


బస్సు మెల్లగా సాగుతోంది. చర్చిలో చెట్టుపై కోతులు గెంతుతున్నాయి. పెద్దకోతి తన పొట్ట కింద పిల్లలు కరుచుకొని వుంది. రాము ఆ కోతిని పదేపదే ఆశ్చ ర్యపోతూ చూశాడు. జాన్స్ బేకరీ గోడ పై ఓ పిల్లి తన రెండవ కూనను నోటకరుచు కొని పరుగులు తీస్తోంది. అ....రె....రె ఆ కూన ఎక్కడైనా జారిపోతే? అను కొన్నాడు రాము. పిల్లాడ్ని వీపుకు కట్టు కొని తోపుడు బండిపై భర్తను పెట్టు కొని నెట్టు కొంటూ బిచ్చగత్తె అడు క్కుంటోంది చిన్న ..చిన్న పిట్టలు ఆ కా శ ం లో ఎగురుతూపోతున్నాయి. కుక్క తన పిల్లలకు పాలిస్తోంది.

ఇవి చూస్తున్న రాములో వింత వింత ఊహలేవో ఉబికి వచ్చాయి. కళ్ళు మూసుకున్నాడు—వాడు కోతిగా పిల్లిగా పుట్టాడు. కాసేపు కుక్కపిల్లగా మారాడు. మరి కాసేపు పిల్లికూనగా అవతరించాడు. పక్షిరూపంలో ఆకాశంలో ఎగిరిపో యాడు. చుక్కల్ని తాకుతూ పక్కకు వొరిగాడు.

రాముని చూపిస్తూ ''మీ బురద కాళ్ళతో ఎలా తొ క్కు తు న్నా రో చూడమ్మా'' అంది ఎల్లమ్మ లీలను ఉద్దేశించి.

ఆకాశంలో పక్షి రూపంలో విహ రిస్తున్న రాము పూర్తిగా ఎల్లమ్మవైపు తిరిగిపోయివున్నాడు. బురదబూట్లతో ఆమె చీరను తొక్కుతున్నాడు.

ఆలోచనాదాహంలో దప్పిక తీర్చు కొంటున్న లీల ఎల్లమ్మ మాటలకు తేరు కొంది. కానీ తనను ఉద్దేశించి కావట్టు చూసి ఊరుకుంది.




"మీ కేనమ్మోయ్! చెప్పేది! పోరణ్ణి అలా జరుపుకోండి" అంది రామును గట్టిగా నెట్టివేస్తూ.

ఆకాశంలో వెక్కిర్లుకొడుతున్న రాము ఆ కేకలకు తెప్పరిల్లాడు. కన్నులు తెరిచాడు.

"బెల్లం కొట్టిన రాయిలా చూస్తావేమ్మా! మీ పిల్లోడికాళ్ళు తీయమనండి" అంది ఎల్లమ్మ కోపంగా చూస్తూ.

ఏవో ఆలోచనల్లో మునిగిన లీలకిదేమీ అర్థం కాలేదు. ఒక్కసారిగా చిత్తరవోయి తికమక పడింది. ఏం చెప్పాలో తోచలేదు. "మా అబ్బాయి కాదమ్మా" అంది చటుక్కున. అనకూడని మాట గబుక్కున జారి అన్నప్పుడు కలిగే సున్నితమైన సంకోచావస్థతో లీలమనస్సు తహతహ లాడింది.

మీ పోరడుకాడా! అరేయ్! ఆ దొక్క సీట్లో ఎందుకొచ్చినవ్? లేచిపో!" అంటూ ఎల్లమ్మ రాముచొక్కా పట్టుకొని లేవదీసి నెట్టబోయింది!

లీల అన్నమాట రాములో వెన్నులో శూలంపెట్టి గుచ్చి ఎత్తినట్టయింది. కష్టపడి కట్టుకొన్న ఆనకట్ట ఒక్కసారిగా కట్లుతెగి కొట్టుకపోయింది. ఆశాప్రపంచం తల్లక్రిందులైంది. పరకాయ ప్రవేశాలు ముగించుకొని వాస్తవంలోకి వచ్చాడు. నిరాశ....విస్పృహ....భయం ఒక్కుమ్మడిగా నొక్కాయి.

హఠాత్తుగా కాలు జారి నీళ్ళలో పడబో

తున్నప్పుడు ఎలాంటి భయమేస్తుందో— ఆధారం కోసం శరీరం ఎలా తపిస్తుందో అలాంటి భయం లోపలనుంచి పొగ వలెకమ్మి వేసింది.

రాములో కలుగుతున్న మార్పును చూస్తూ లీల బిత్తర పోయింది. ఏదో ఊహించు కోవడానికి ప్రయత్నించింది. "పోనీలేమ్మా! ఎవరైతేనేం పసివాడు! ఇలా కిటికీ వద్ద వచ్చి కూర్చోం టాడులే" అంటూ లీల రాముని చెయి పట్టుకొని కూర్చొ పెట్టింది. కానీ ఆమె మనస్సంతా రాముపైనే కేంద్రీకృత మైయింది.

రాము మనస్సంతా టోపిగా దోబూచి గావుంది. కళ్ళుమూసు కొన్నాడు. వెచ్చని కన్నీరు ఉబికివచ్చింది. ధారాపాతంగా కురిసింది. రాముకళ్ళు తెరిచాడు. చూపుకు నీళ్ళు అడ్డం వచ్చాయి. ఏమీ కనపడ లేదు. మళ్ళీ కళ్ళు మూసుకొన్నాడు.

రాము చీకటి గుయ్యారంలోకి అడుగు పెట్టాడు. అక్కడ ఒంటరి వాడైయ్యాడు. అసహాయంగా శూన్యంలోకి చూశాడు. ఇప్పుడక్కడ రాముడి ఇల్లు లేదు. తల్లి లేదు. తండ్రి లేదు. స్కూలు లేదు. కుక్క లేదు. అన్నీమాయమై పోయాయి. గుడ్డివాడు దారి కోసం తడుము కొన్న ట్టుగా రాము అక్కడ తప్పటడుగులు వేశాడు.

అక్కడ... రాముని ఎవరో వెక్కి రించారు. ఎద్దేవా చేశారు. అగాధంలోకి పడదోశారు. రాము మొహంలో ప్రతి నిమిషము ఏవేవో భావాలతో పరుగులు తీశాయి.

బస్సు కవాడిగూడ వద్ద నిలచింది. ప్రయాణీకులు చాలామంది దిగి పోయారు క్షణక్షణమూ రాములో మారి పోతున్న ముఖ కవళికల్ని చదవ ప్రయత్నిస్తోంది. పసివాడి మనస్తత్వం పసిగట్ట ప్రాకులాడు తోంది.

రాము చొక్కా తడిసి పోయింది. వెక్కిళ్ళ కన్నీళ్ళు ఆపు కోవాలని చూశాడు. వాడి దైన్యం బాధ లీల గుం డెల్ని పిండింది. ఆమె మనస్సు అస్త వ్యస్తమైంది. తను చేసిన తప్పు సరిగ్గా అర్థంకాక వాపోయింది.

రాము తలపై ఆప్యాయంగా చేయి వేసింది దగ్గరకు తీసుకొని "ఎందుకు బాబూ! ఏడుస్తున్నావ్! అంది లీల సుతి మెత్తనగా.

రాము జవాబేమీ చెప్పలేదు. మూగ చూపులతో గుచ్చెత్తాడు. కన్నీరు వర్షంలా కురుస్తూనేఉంది.

"అ....రె....రె! అలా ఏడవచ్చునా! ఆవిడ....దిగిపోయింది లే" అంది బుజ్జ గిస్తూ.

లీల లాలనచేసే కొద్దీ—రాములో వెక్కెళ్ళు ఎక్కువయ్యాయి. బిగపటుకో

లోపలి గుక్కిళ్ళు మ్రింగాడు. మింగినట్టు మ్రింగి మళ్ళీ వెక్కి-వెక్కి ఏడ్చాడు.

లీలలో జాలి....దయ.... వాత్సల్యం ఒలికిపోయింది. తన చెంగుతో కన్నీళ్ళు తుడిచింది. తలపై చేయివేసి నిమురుతూ కూర్చుంది. కొంతసేపు నిశ్శబ్దంగా ఓదార్చింది. పాపాత్ములు పాపాలను పాపపరిహారం చేసిన జీసస్ హస్తంలా కారుణ్యంతో....వాత్సల్యంతో....దువ్వింది.

రాములో కొంత స్వార్థం వచ్చింది. ఏడుపు దిగమింగాడు. ఆమెలోని ఏదో అనిర్వచనీయమైన శక్తి ఆకట్టుకొంది. కన్నీరు తుడుచుకొన్నాడు. కానీ.... ఎక్కడో ఏదో గాయం కెలకవేసింది. అది ....మానని గాయం .... సరిపెట్టుకోక తప్పదు.

లీల మొహంలో ఆలోచనా రేఖలు దట్టమయ్యాయి పసివాడిలో రేగిన క్షోభకు మూలం వెతుకుతోంది. అంతు చిక్కక ఆరాటపడుతోంది.

''నీ పేరేంటి బాబూ'' అంది లీల ఎంతో ప్రేమగా.

''రా....ము'' అన్నాడు మెల్లగా ఆ మాట పాముబుసలా వినిపించింది.

''ఎక్కడికెడుతున్నావ్ స్కూలుకా?'' అంది నిజంకానట్టు ఊహిస్తూ.

కాదన్నట్టు తలఊపాడు. కాసేపు లీల నిశ్శబ్దంగా వుంది. రాము తేరుకుంటున్నట్టు గ్రహించింది.

''నీ చేతిలో ఆ....పళ్ళెం.... ఏంటీ''

''అన్నం.''

''ఎవరికోసం?''

''మా బాబాయికి. సికింద్రాబాద్‌లో పోస్టాఫీస్‌లో పని.''

''అయితే ఇంతదూరం తీసుకెళ్ళాలా? ఇంటికి రాడూ?'' అంది విస్తుపోతూ.

''సరిగ్గా రాడు; ఎప్పుడో వస్తాడు. రానప్పుడు నేను అన్నం తీసుకపోతా.''

''ఇంటికి ఎందుకు రాడు రామూ?'' అంది.

రాము కాసేపు మౌనంవహించాడు.

''బాబాయి పేకాడతాడు. తాగుతాడు. పిన్నితో ఎప్పుడూ పోట్లాడతాడు. జీతం ఇంట్లో ఇవ్వడు దోస్తులతో కూడి ఖర్చు చేస్తాడు. అన్నం తీసుకరాపోతే నన్ను చావగొట్టాడు ఆ....భయంతో తీసుకపోతా'' అన్నాడు రాము.

బాధ....దిగులూ .... భయమూ అన్నీ ఒకటై మొహంలో పేరుకొన్నాయి.

''నీ కంటె పెద్దవాళ్ళు ఎవరూలేరా?'' అంది లీల బాధగా.

''ఉన్నారమ్మా. కానీ ఎవరూపోరు.''

''అయ్యో! ఇంత పసివాడికో అంత దూరంనుంచి ఎలా పంపిస్తున్నారు? ఈ మహాపట్నంలో ఎలా దిక్కు తెలుసు కాని ఎలా పోగలుగుతున్నావ్ రామూ?'' అంది లీల జాలిపడుతూ.

"నా కేం భయంలేదమ్మా! ఒక్కణ్ణే వెళ్ళిరాగలను" అన్నాడు రాము తేలిగ్గా.

"ఇలా తిరుగుతుంటే స్కూలు కెప్పుడు పోతావ్!" అంది.

"నేను చదవటం లేదమ్మా" అన్నాడు దిగులుగా.

"అదేం రామూ! చదువుకోకపోతే ఎలా? మీ అమ్మా నాన్నా ఎలా వూరుకొంటున్నారు" అంది.

రాము మౌనం వహించాడు. ఆ మౌనం వెనుక ఏదో దాగివున్నట్టు లీలకు అనిపించింది. కొంత ఊహించింది. రాము ఏదో చెప్పబోయి తమాయించుకున్నాడు. దిగమింగాడు. స్తబ్దుగా వుండిపోయాడు, చివరకు తెమిలాడు.

"నా ... కి ... అమ్మా ... నాన్నా లేరమ్మా" అన్నాడు పట్టుకొన్న కొమ్మ విరిగి జారిపడినట్టుగా నిట్టూరుస్తూ.

లీల గుండెలపై ఏదో బరువుపెట్టి నొక్కినట్టయింది. రాము విడచిన నిట్టూర్పులోని వేడి లీల హృదయంలోకి సోకి కాలినట్లయింది.

"స్కూలు కెళ్ళకుండా ఇంట్లో రోజూ ఏం చేస్తూంటావు" అంది లీల.

రాము గట్టిగా వూపిరి పీల్చుకొని భారంగా నిట్టూర్చాడు. ఇప్పుడు పూర్తిగా మామూలు మనిషి అయ్యాడు. వొంచిన తల పైకెత్తాడు.

"రోజూ అంట్లు తోముతాను. కసువు ఊడుస్తాను. పంపునుంచి నీళ్లు తెస్తా. బజారుకెళ్ళి సామానులు తెస్తా. పిల్లల్ని ఆడిస్తా" అన్నాడు మామూలుగా.

లీల పై సమాజంలో వ్యక్తి. ఆమెకు ఊహకు అందనివర్గంలో వాడు రాము. బుక్కెడు మెతుకులకోసం ఇంత బండ చాకిరి ఎలా చేయిస్తున్నారో అని ఆశ్చర్యపోయింది.

"ఇన్ని పనులు నీ వొక్కడివే ఎలా చేస్తున్నావు" అంది విచారిస్తూ సానుభూతిగా.

"చెయ్యకపోతే మా పిన్ని వూరుకొంటుందా!" అన్నంపెట్టదు. తంతుంది. ఇన్ని చేస్తున్నా .... రోజూ .... ఏదో సాకుతో కొడుతూనే వుంటుంది.

"నీ ...అమ్మ పంపించి నా మొహాన పారేసిందిరా' అని మా అమ్మను తిడుతుంది" అన్నాడు రాము జీరపోయిన గొంతుతో కన్నీరు అప్రయత్నంగా కారింది.

లీల మనస్సు ఏకిన దూదైంది. హృదయం గిలగిలమని కొట్టుకొంది. 'మా అమ్మను తిడుతుంది' అని చెప్పినపుడు రాము కనిపించినతీరు ఆమెను చలింపజేసింది. పసివాడిలో మరణించిన తనతల్లిపై ఎంత ప్రేమ దాగివుందో చూచి కరిగిపోయింది.

"ఈ మాత్రం దాకిరిచేస్తే ఎవరింట్లో అయినా బతకొచ్చుగా" అంది లీల ఆవే దనపడుతూ. ఆమె కన గొనల్లో కన్నీరు తొంగిచూసింది. సమాజంలో ఇలాంటి వర్గం ఒకటి వుందని తన కెన్నడూ తట్ట నందుకు సిగ్గుపడింది.

"ఔనమ్మా! కాని మా పిన్నికూతురు నాలుగేళ్ళది. అదంటే నాకు భలేయిష్టం! అరడజను మందిలో ఆదొక్కటి నాలా నోరూవాయీ లేనిపిల్ల. పైగా అందరూ దాన్ని ఆడిపోసుకొంటారు. తిడతారు. కొడతారు. దాన్ని.... నేను పెంచుతున్నా అనుకోండి. నేను వెళ్ళిపోతే అది దిక్కు లేకుండా చచ్చిపోతుంది రవమ్మా—ఎలా వదలివెళ్ళను" అన్నాడు రాము.

లీల అతని అంతరంగం చూసి అదిరి పోయింది, ఊహించలేక పోయింది. తన క్రింది వర్గంలో ఇంతటి త్యాగమూర్తులు పుట్టి పెరుగు తున్నారని తనెప్పుడూ ఎక్కడా చదవలేదే? పేదరికంలోని బాధల్ని ఊహించగలదే కానీ వారి బాధల అడుగున దాగిన పరమార్థాన్ని తనెప్పుడూ పసికట్టలేదే? ఒక విధమైన సంతోషంతో లీల హృదయం కొట్టుకొంది. ఏదో ఒక కొత్త సత్యాన్ని కనిపెట్టినపుడు కలిగే స్పందన ఆమెలో కలిగింది. అనాథుడైన పసివాడు కష్టాల్ని ఓర్పుతో సహిస్తున్నాడు అక్కడ నుండి రాలేక పోయే అను బంధాన్ని పెంచుకుని నరిపెట్టు కొంటున్నాడు చాతక పక్షి మేఘాన్ని కోరుతుందే కానీ నీరు తాగదు. అనుకొంది లీల.

లీల కురిపించిన వాత్సల్యం....కారుణ్యం ..లాలన రాముణ్ణి దుఃఖం నుండి ...భయం నుండి వెదికి వెళ్ళికి పొందగలి నట్టపింపించింది. ఇన్ని ప్రశ్నలు ఇంత ఓపిగ్గా ఇంతకు ముందు ఎవరూ అడిగి తెలుసుకోలేదు. సానుభూతి చూపలేదు. తనను ప్రేమించ గల అమృత హృదయులు నిజంగా వుంటారని ఊహించ లేదు అలాంటి భావన కేవలం పిచ్చి ఊహలకే పరిమితం చేసుకొన్నాడు.

గాలి లేక ఊపిరాడక చెమటలు పోసి తడిసి ముద్దయినపుడు ఎక్కడినుండో చల్లని గాలి ప్రసరించినపుడు కలిగే తృప్తి రాములో కలిగింది. లీల మానవాత్మను పలికించే దేవతలా అనిపించింది.

లీలను వేధిస్తున్నది [illegible] అది లీలలో అంతకంతకూ క్యూరి యాసిటీ పెంచుతోంది.

"రామూ! ఇందాక అలాఏడ్చా వెందుకూ" అంది లీల.

రాము వెంటనే జవాబు చెప్పలేదు. అలా చెప్పడానికి యిష్టపడటం లేదని లీల కనిపెట్టింది. "ఫరవాలేదు. చెప్పు రాము" అంది.

ఆమె గొంతులో నిమార్దవం వినని తుణ్ణి చేసింది. "అమ్మా నాన్న పోయి

నన్నటి మంది ఆదరించేవాళ్ళేలేరమ్మా! నా బోవతి ఎవరూ కోరరు. నాతో ఎవరూ సరిగా మాట్లాడరు. నేను ఎవరికీ అవ సరం లేదు. ఎప్పుడూ ఒంటరిగానే వుం టాను. ఎక్కడికెళ్ళినా తోడూపీడా లేరు. నా కెవరూ లేరని అనుకుంటే ఒక్కసారి భయమేస్తుంది, దిగులు. నాకు కావాల్సిన వాళ్ళు నాతో ఉన్నారని ఊహిస్తుంటాను. వారితో కలసి ప్రయాణం చేస్తున్నట్టు అను కొంటూ పోతాను.' అని రాము అపి తలవొంచు కొన్నాడు. కాసేపటి తరువాత అందుకే.... మిమ్మల్ని అ....లా అనుకొని కూర్చొన్నా ఎందు కంటే చూసే వారికి మీతో కలిపి ప్రయాణం చేస్తున్నానని అను కొంటారు కదమ్మా "అన్నాడు రాము కాసేపు ఆగి గాలి పీల్చుకొని మీరు ఆ....మెతో అన్న మాట విన్నప్పుడు.... ఏడు పొచ్చిందమ్మా" అన్నాడు రాము జాలాగా ఆమె కేపి చూస్తూ ఆ చూపులు చాలా లోతుగా ఎక్కడ నుండో చూస్తూ న్నట్టుగా వన్నాయి. ఆ చూపుల్లో పైకి చెప్పుకో లేక ఎప్పటి నుండో దాచుకొన్న బాధ దాగివుంది.

లీల మనస్సు వెన్నముద్దలా కరగి పోయింది, పసివాడు తనెవరికో ఒకరికి చెంది వుండాలని తపిస్తున్నాడని విని మనస్సు తరుక్కుపోయింది. ఈ పరమ సత్యాన్ని నోటి గుండా రావడంతో ఆమె మనస్సు ఆర్ద్రమైంది.

బస్సు సికింద్రాబాద్ స్టేషన్ కొచ్చి నిలిచింది ప్రయాణీకులందరూ దిగి పోయారు. లీల రాముణ్ణి నడిపించుకొంటూ మెల్లగా [illegible] రాముని చూసే కొద్దీ ఆమెలో ప్రేమ పొంగి పొర్లు తోంది. పొదివి పట్టుకొని భుజంపై చేయి వేసి దగ్గరకు తీసుకొంది.

ఉన్నట్టుండి రాము 'అబ్బా' అని అన్నాడు. లీల ఉలిక్కిపడి పోయింది. రాము తలదించు కొన్నాడు. "ఎందుకలా అరి చావు. రామూ" అంది లీల రాము ఏమీ చెప్పలేదు. కాసేపు రాముణ్ణి చూస్తూ ఆలో చించి వెంటనే ఏదో తట్టి చొక్కా తొల గించి చూపింది. ఏవో వాతలు కనుపిం చాయి. "అబ్బే ఆదేం లేదులేమ్మా! మొన్న మా పిన్ని దంటోణ్ణి ఆడించ లేదని కోపం వచ్చి గరిటెతో కాల్చింది"

లీల హృదయం గిలగిలా కొట్టుకొంది. ఎంత తమాయించు కొన్నా కన్నీరు చింది పడింది. ఆమె పడుతున్న బాధ రాముకు ఆశ్చర్యమేపించి. వింతగా ఆమె కేపి చూశాడు.

ఈ దిక్కులేని వాడికోసం మీరెందుకు ఏడుస్తారమ్మా! ఇవన్నీ నాకు మామూలే "అన్నాడు రాము జొక్క సరిచేసు కుండగా లీల గట్టిగా గాలి పీల్చుకొని" నువ్వు ఎప్పటికీ దిక్కులేని వాడివి కావు రామూ! దేవుడనే వాడుంటే నీలాంటి అనాథుల దగ్గరే వుండాలి నిన్ను కొడు కని చెప్పుకోవడానికి ఏ తల్లీ సిగ్గుపడదు. ఈ ప్రపంచం మీదే! మీదే! ఇదంతా మీ కోసమే! నీకేం భయం లేదు, ఇక నుంచి ....నే....ను....న్నా" అంది అక్కున చేర్చుకొని పసిపాపన్ని పవిత్ర మనసుతో ప్రేమించిన మనిషి పునీతురాలౌతాడను కొంటూ.

([illegible] ప్రయా ణంలో మరో [illegible] అనాథ బాలుడు [illegible])

# మనసు జారితే

(కేంద్రప్రభుత్వ అవార్డు పొందిన నాటకం)

మొదటి రంగం

సమయం: రాత్రి 10 గంటలపైన.

(తెర తీసేసరికి ఒక గది. గదిలో ఒక మూల టేబిలు. కుర్చీలు రెండు చెరి ఒక ప్రక్క ఉన్నాయి. టేబిలుపైన టేబిల్ లాంప్. చిందరవందరగా పుస్తకాలు పడివున్నాయి. గోడలకు వివేకానంద, రామకృష్ణ పరమహంస, గాంధీ, బుద్ధ భగవానుల ఫోటోలున్నాయి. ఒక మూల కూజాలో నీళ్ళు, గ్లాసువున్నాయి. గదికి ఒక ప్రక్క తొలుగమీద చొక్కాలు, పేంట్లు. హేంగర్లతో వ్రేలాడుతూ వున్నాయి.

మనోహర్ ఒక కుర్చీలో కూర్చొని చదువుతూ కునుకుతూ వున్నాడు. చదవటానికి నిద్ర ఆపటానికి చాల ప్రయాసపడుతూ వున్నాడు. మధ్యలో చేతిపైన దోమ వ్రాలితే కొట్టి చంపాడు. రక్తాన్ని చూచి అసహ్యించుకొని, తొలుగుపైని తువ్వాలు తీసి తుడిచాడు. మళ్ళ కూర్చొని చదవాలని ప్రయత్నిస్తున్నాడు. ఉక్కపోస్తున్నట్లు ఫీలయి విసురుకున్నాడు చేతితోనే. పుస్తకం మార్చి మరో పుస్తకం తీసుకున్నాడు. వెంటనే ఆవులించాడు. కొద్దిక్షణాలు అలా సతమతమయాక... పెద్దగా అరుస్తూ-)

మనోహర్: మనసా! ఏమిటీ రభస! (మధుతో) ఒరేయ్ మధూ! పాడు మనస్సు నిలకడగా నిలిచి చావదేంరా?

మధు: (తల ఎత్తకుండానే) దాని బుద్ధే అంత.

మనో: (సంతోషంగా) అయితే నా తప్పేం లేదుగా?

మధు: ఉంది దాన్ని నిలకడగా నిలిపివుంచడానికి ప్రయత్నించక పోవడమే.

మనో. (కోపంగా) పోవడమే (వెక్కిరించాడు) ఒరేయ్! యింతసేపటి నుండి ఆ మనస్సుని వెతికి వెతికి పట్టుకొచ్చి ఈ పుస్తకంపైన పెట్టాలని ఎంత ప్రయత్నిస్తున్నానో. దాన్ని ఎంత బుజ్జగించి బ్రతిమాలుతున్నానో, అది నా మాట వినక ఎలా జావలాగ జారిపోతున్నదో కళ్ళారా చూస్తూ నువ్వేగా...

మధు: మనసు జారితే తప్పు అస్సుది కాదురా.

మనో: మనిషి దంటావు! సరే ఈ సారి ఆ మనస్సుని జారనివ్వకుండా ఇనప సంకెళ్ళు. కాదు స్టెయిన్ లెస్ స్టీల్ సంకెళ్ళు వేసి బంధించేస్తాను. (చప్పట్లు కొట్టి నాటకీయంగా) ఎవరక్కడ?

మధు: (చటుక్కున లేచి చేతులు జోడిస్తూ) ప్రభూ!

మనో: తక్షణమే వెళ్ళి ఆ దుర్మార్గురాలు, చంచల అయిన నా మనస్సుని వెతికి పట్టుకుని స్టెయిన్ లెస్ స్టీల్ సంకెళ్ళతో బంధించి తీసుకురండు, పొండు.

మధు: చిత్తము మహా ప్రభూ! (రెండడుగులు వెనక్కి నడిచివెళుతూ) ఎక్కడ? మనసా నువ్వెక్కడ? మా రాజుగారి మనసా! రాజ్యాలేలేమనసా! ఎక్కడ? ఎక్కడ? ...ఆc యిదిగో నిన్ను పట్టుకుని...(అంటూ మనోహర్ తలని రెండుచేతులతో పట్టుకుని జుట్టు పీకుతున్నాడు.)

మనో: (బాధ పడ్తూ) ఓరీ సేవకుల్లారా! మనస్సును బంధించమంటే జుత్తు పీకుతారేంరా! మనసు, మనస్సునిరా!

మధు: జారిపోతున్నది ప్రభూ!

మనో. స్టెయిన్ లెస్ స్టీల్ సంకెళ్ళు తీసుకెళ్ళాయి కదరా!

మధు: ఆగ్రహించకండి ప్రభూ! కొంచెం ఓపికపట్టండి, యిప్పుడే పట్టుకుంటాము. మీ పాదసన్నిధికి నెట్టుకొస్తాము (జారిపోతున్నట్లు నటించి మనోహర్ ముక్కు పట్టుకుని) ఆc దొరికింది ప్రభూ! దొరికింది.

## ఇందులో

1. మధు....
   మెడికల్ స్టూడెంటు-వయస్సు 29
2. మనోహర్....
   మధు స్నేహితుడు-వయస్సు 25
3. రాజారావు....
   మధు స్నేహితుడు-వయస్సు 30
4. రఘురామయ్య....
   మధు బాబాయి-వయస్సు 56
5. శారద....
   అనాధ-వయస్సు 18

వస్తారు.

❋

రంగాలు—2

స్థలం—ఒకటే

మనో: (గింజుకుంటూ) ఒరేయ్, ఒరేయ్! ఊపిరాడటంలేదు, వదలరా...

మధు: (నవ్వుతూ వదిలేశాడు.)

మనో: అమ్మయ్య, మనస్సు సంగతేమోగాని నిద్రమత్తుమాత్రం పూర్తిగా వదలిపోయిందిరా. (ముక్కు పట్టుకుని బాధపడ్తూ) అబ్బ! ఎంత గట్టిగా పీకావురా పరాయివాడి ముక్కుని!

మధు: పరాయా? ఊcహుc నా ప్రియమైన ప్రాణస్నేహితుడి ముక్కు.

మనో: అందుకే స్వంత వస్తువులాగ ముచ్చటైన నా ముక్కుని పిండి పారేశావు.

మధు: పారేయలేదు లేవోయె. ఉన్న చోటనే వుంది.

మనో: ఉందా? ఉండనీయ్ పాపం.

మధు: ఒరేయ్ ఫూల్! నా చదువు పాడుచేశావు కదరా.

మనో: ఒరేయ్ యిడియట్! నా స్టడీస్ డిస్టర్బ్ చేశావు కదరా.

మధు: ఆహాఁ! సరే చదువు.

మనో: అయ్యోపాపం పూర్ తుమ్ము! తమ్ముడు లేడని ఎంతబాధపడుతున్నదో!

మధు: చ్. చ్. చ్. ఆ తుమ్ముకి తమ్ముడిలాగ నువ్వెందుకు బాధపడతావు గాని తమ్ముడూ. పరీక్షలు దగ్గరికొచ్చాయి. చదువుమీద మనస్సు పెట్టి చదువు.

మనో: మనస్సా? (విసుక్కుని) ఓ మనసా! ఏమిటే నీ రభస! మళ్ళీ మొదటకొచ్చాం. సరే, చదవొచ్చులే, ఎప్పుడూ చదివేదేగా! ఒరేయ్ మధూ! ఏవైనా

## రచన: విజయబాబు

మనో: సరే చదువు (పుస్తకం తీసుకుని) ఎంతయిందిరా టైం?

మధు: (రిస్టువాచ్ చూసి) టెన్ ఫ్టి.

మనో: అబ్బ! అప్పుడే అంతయిందిరా? (ఆవలించాడు)

మధు: ఏం అప్పుడే నిద్రా?

మనో: నో, నో దానిముక్కు పిండి చంపేశావుగా.

మధు: (ఆవులించాడు)

మనో: నీకూ కూడా నిద్రొస్తున్నదన్నమాట.

మధు: నిద్రమస్తు వాడివి ప్రక్కనుంటే రాకేం చేస్తుంది. పైగా ఆవులింతకు అన్నదమ్ములున్నారుగాని తుమ్ముకు తమ్ముడు లేడన్నారు.

కబుర్లు చెప్పరా.

మధు: కబుర్లా?

మనో: (తలాడించాడు ముద్దుగా)

మధు: యింతసేపూ ఆడింది.

మనో: కాలక్షేపం.

మధు: ఓహో! అయితే నీతో కబుర్లు కాలక్షేపాలు చేస్తూ కూర్చోడానికి తీరిక లేదుగాని, నువ్వు హాయిగా నిద్రపోరా నాన్నా.

మనో: ఒరేయ్! ఒరేయ్! పరీక్షలు దగ్గరపడుతున్నాయి. ప్రాణమిత్రుడివి. నిద్రపొమ్మని సలహా యిస్తావా!

మధు: ఒరేయ్ మిత్రమా. [illegible] పత్రమా! వీరారెడ్డి సత్రమా! నన్నేమైనా చదవనిస్తావా లేదురా?

మనో: ఒరేయ్ మిత్రమా! గాడిద గాత్రమా! చదువుకోరా నన్ను కూడా చదువుకోనీయ్‌రా. అందుకేనా నాకబుర్లు చెబితే నా నిద్ర కూడా. నీ కబుర్లు వింటూ మేలుకునే వుంటుంది.

మధు: నీ నిద్ర కబుర్లు వింటూ మేలు కోదురా పది పైసల బఠానీలు తెచ్చు కుని తింటూ కూర్చో నీతో పాటు ఆ నిద్ర కూడా తింటూ కూర్చుంటుంది.

మనో: ఆఁ! తినడం అంటే జ్ఞాపకం వచ్చింది. ఒరేయ్ ఈ రోజు మా అమ్మ బిరియానీ చేసింది. ఓహ్ ఎంత బ్రహ్మాండంగా వుందను కున్నావ్. అలాగే ప్లేటులో పెట్టించుకుని తెచ్చి నీకు రుచి చూపిద్దామను కున్నాను. కాని వెంటనే ను వ్వు ప్యూర్ వెజిటేరియన్‌వని గుర్తొచ్చి నీ దురదృష్టానికి చాల బాధ పడ్డానురా.

మధు: మాంసం తినే వాళ్ళే అదృష్ట వంతులంటావు?

మనో: అసను. కానీ మా అమ్మ చేసిన బిరియాని టేస్టు చేయడానికి నోచుకోని వాడు హండ్రెడ్ పర్సెంట్ దురదృష్ట వంతుడంటాను. ఒరేయ్! నా కోసం మా అమ్మ ప్రతిరోజు ఏదో ఒక స్పెషల్ చేస్తూ వుంటుంది. ఏంచేసినా అంత బ్రహ్మాండంగా వుంటుంది. మొన్న పాయసం చేసింది. ఓహ్! వండర్ ఫుల్! ఆమె చేసిన వంట ఏనాడైనా సరిగ్గా తినక యూనా. ఆరోజు మా అమ్మ మొహం

షో

చూడాలి. ఏడుపొక్కటే తక్కువనుకో ఒక్కొక్కసారి కావాలని ఏడిపిస్తుం టాను మా అమ్మని నామీద మా అమ్మ కున్న ప్రేమ ఈ ప్రపంచంలో ఏ తల్లికీ ఏ కొడుకు పైనా వుండదు.

మధు: ఊఁ. అయిందా?

మనో: అప్పుడే అవుతుందిరా! మా అమ్మ గురించి చెబుతూ వుంటే ఎన్ని రోజులైన చాలవు. కాలేజ్ నుంచి ఏ రోజైనా యింటికి రావడం కాస్త ఆల స్యమైందా యిక గుమ్మం దగ్గరే కాపలా! చంటిపిల్లాడ్ని వెతికించినట్లు యింట్లో వాళ్ళందర్నీ వీధిలోకి పంపడం. వీధిలో వెళ్ళే వాళ్ళందర్నీ నా గురించే అడగడం నేను వచ్చి కనిపించిన తర్వాత గాని ఆమె ఆరాటం ఆగదు. ఒక రోజు మా అమ్మ...

మధు: (విసుగ్గా) యిక చాల్లేరా.

మనో: వినరా మా అమ్మ ఒకరోజు ఏంచేసిందంటే...

మధు: ఒకరోజు ఒకరోజు అంటూ అన్ని రోజులూ వినిపిస్తూనే వున్నావు కదరా అరిగిపోయిన రికార్డు లాగ!

మనో: ఆఁహాఁ యిది కొత్త సంగతి ఏమిటంటే మా అమ్మ...

మధు: ఒరేయ్! ప్రపంచంలో నువ్వూ మీ అమ్మా తప్పితే యింకెవరూ లేరేంటిరా?

మనో: ఉన్నారుగాని, వినరా మా అమ్మ...

మధు: ఒరేయ్ నాన్నా! నీకో నమస్కారం, మీ అమ్మకో నమస్కారం గాని దయచేసి నన్ను చదువుకోనీయ్‌రా

మనో: చదువుకోరా కానీ, మా అమ్మ సంగతి విని...

మధు: (కోపంతో అరుస్తూ) షటప్ యిడియట్! వద్దని చెప్తూంటే అర్థం చేసుకునే జ్ఞానం వుండాలి.

మనో: (షాక్ తిని, తర్వాత పెద్దగా నవ్వి) అబ్బ! ఎంతకోపం వచ్చేసిందిరా బుజ్జినాన్నకి! యిడియట్ అంటి యిడియట్! ఫూల్! బ్రూట్! స్కౌండ్రల్! డాంకీ! మంకీ! డుబ్ కీ! డబ్ కీ! ...(అలిసిపోయి) అబ్బ! యిన్ని తిట్టినా నా నిద్రమత్తు వదలలేదేంటిరా!

మధు: నన్ను తిడితే నీ నిద్రమత్తు వదులుతుందన్న మాట!

మనో: యస్!

మధు: యింకా వదల లేదుగా?

మనో: నో!

మధు: అయితేరా వదిలిస్తాను. (చెవి పట్టుకున్నాడు.)

మనో: ఆల్‌రైట్! (అని మళ్ళీ భయంతో వెనక్కి తగ్గి) వద్దురాబాబూ! యిందాక ముక్కుకి మూడింది. యిప్పుడు చెవి ఊడి చేతిలోకి వస్తుంది. దాన్ని మళ్ళీ అతికించి రిపేరు చేయాలంటే చాల పెద్దపని. నువ్వు బుద్ధిగా బుద్ధిమంతుడిలా చదువుకో నేను మత్తుగా గమ్మత్తుగా నిద్రపోతాను.

మధు: అయినా నీకు నిద్రెలా పడ్తుందిరా! దోమలు కుడుతూ, గాలిలేక యింత ఉక్కపోస్తుంటే...


మనో: దోమలా! నిద్రపోయేవాడికి దోమలొక లెఖ్ఖా! ఆనాడు మా పెద్దన్న కుంభకర్ణుడు నిద్రపోతూ వుంటే, శూలాలతో పొడిస్తేనే లేవలేదు. ఈ నాడు నేను, ఆఫ్‌ట్రాల్ దోమలు కుడితే లేచిపోతే (చేతిమీది దోమని కొట్టాడు) అన్నట్లు ఈ సంగతి విన్నావురా?

మధు. ఏ సంగతిరా?

మనో: నీ లవ్, యింతి, వాసంతి...

మధు: నా లవ్వా? ఏం, ఒళ్ళు యిన్సూర్ చేశావా?

మనో: ఆఁ ఆఁ కాదులే నువ్వామెను ప్రేమించడం లేదుకదూ! వన్ వే ట్రాఫిక్‌లాగ ఆమె నిన్ను ప్రేమించేస్తుందిలే గాని, అసలు విషయం వినరా! ఆ వాసంతిగారికి యింజెక్షన్ యివ్వడమంటే చాల భయం కానీ, రాత్రి డ్యూటీలో ఎవరో పేషెంట్‌కి యింజెక్షన్ యివ్వాల్సి వచ్చి భయపడుతూకి మూడు పోట్లు పొడిచి, నాలుగో పోటు, వీన్ దొరికిందనుకుని యింజెక్షన్ యిస్తే-కాస్సేటికి ఆ మందు ఎక్కక ఆ పేషెంట్ చెయ్యి యింత వాచిపోయిందంట! పాపం, ఆ పేషెంట్ బాధ ఆ పరమాత్ముడికి తెలియాలి. ఆఁ- చెప్పొచ్చేదేమంటే, యిన్ని సంవత్సారాలు మెడిసన్ చదువుకునే మనిలాంటి డాక్ట




ర్లకంటే, ఆ దోమలే ఎంత నైస్‌గా, నదురూ బెదురూ లేకుండా, నొప్పి లేకుండా యింజెక్షన్లు యిస్తాయి. కాబట్టి అవే మన కంటే తెలివైనవి, గొప్పవీని!

మధు: మరింకేం. నీ రీసెర్చి పైన థీసిస్ వ్రాసి డాక్టరేట్ సంపాయించు

మనో: వద్దులే ముందీ డాక్టరు కానీయ్, ఆ తర్వాత ఆ డాక్టరేట్,

మధు: ఈ రేటులో చదివితే ఆ డాక్టరేట్ వచ్చినట్లే!

మనో: ఏ రేటులో చదివినా నేను తప్పకుండా డాక్టర్ని అవుతానని నా జాతకంలో వుంది గాని, ఒక చిన్న డౌటురా.

మధు: (విసుగ్గా) ఏమిటిరా?

మనో: నీకు ఆడపురుగంటేనే పడదు కదా, మరి నీ రూంలో యిన్ని ఆడ దోమలతో...

మధు: అవి నువ్వొచ్చిన దగ్గర్నుంచే ఎక్కువైనయిరా! దయచేసి వాటిని కూడా నీతో పాటే తీసుకుపోవా బాబు,

మనో: ఈజ్ యిట్? దట్సాల్ రైట్ ఐ విల్ టేక్ దెం ఎవే. డోంట్ ఫియర్ అభయ హస్త మిచ్చితి.

మధు: కృతార్ధుడనైతిని.

మనో: అట్లయిన నేను చరితార్ధుడనైతిని వచ్చెదగాక.

మధు: మళ్ళీ రావొద్దు, పోరా నాన్నా!

మనో: వెళ్తున్నా, (వెళ్ళబోయి తిరిగొచ్చి) అది సరేగాని, పాపం ఆ వాసంతి నీ మీద కన్నేసి కలవరిస్తూందే మరి నీ కన్ను కాస్త తెరవకూడదురా?

మధు: (కళ్ళు వ్రేలితో విప్పిచూపించి) తెరిచానురా.

మనో: అది కాదురా బ్రహ్మచారీ! నీ కోసం ఆ కాంత అంత తపస్సు చేస్తున్నదే కొంత కరుణించి వరం ప్రసాదించ కూడదురా?

మధు: వరాలిచ్చేది దేముడి పనిరా!

మనో: ఆమె పాలిటికి నువ్వేకదరా దేముడూ, రాముడూ, నవమన్మథుడూ అన్నీని...

మధు: ఒరేయ్! దెయ్యంలాగ పట్టుకుని వదలవేంరా!

మనో, వదుల్తాగాని, ఒరేయ్! ఆ మహేష్‌గాడు నీ నిగ్రహ శక్తిని, నీ ప్రిన్సిపల్సని తారుమారు చేస్తానని, ఆడదానికి లొంగని మగవాడు లేడని, అన్ని కబుర్లు చెప్పి, నీ మీద పంతం పట్టి కంకణం ధరించాడే మరి యింత వరకూ నీ వ్రతభంగం చేయడానికి ఏ ఊర్వసినీ, మేనకనీ పంపించి ప్రయత్నం చేయలేదేం?

మధు: అది వాన్ని అడగాల్సిన ప్రశ్నరా! అయినా నా వ్రతభంగం చేయడానికి అలాంటి మహేష్‌లు వంద మంది పంతం పట్టి వెయ్యి ప్రయత్నాలు చేసినా నెగ్గలేరు. నా నియమాల్ని, నిశ్చయాన్ని ఎవ్వరూ మార్చలేరు. నా మనస్సు కొన్ని విషయాల్లో ఎంత కోమలమో, కొన్ని విషయాల్లో అంత కఠినం అని తెలుసుకో.

మనో: ఒఠి కఠినమా! కఠోరం. నీ సంగతి నాకు తెలీదూ? అయినా ఎందుకురా అంత కఠిన శిక్ష. కాదు కాదు దీక్ష?

మధు: తర్వాత చెప్తాగాని, నువ్వెళ్ళి విశ్రాంతి తీసుకోరా బాబూ!

మనో: అలాగే లేరా పోతున్నా నిద్రపోతున్నా (వెళ్ళబోయాడు)

మధు: మనూ! మనూ! ఆగరా. యిక్కడి దోమ కొరసానుల్ని తీసుకెళ్తానన్నావు కదరా!

మనో: దోమ కొరల్ని యిక్కడే వుంచనా?

మధు: తప్పమ్మా! వాటికి ఎడబాటు కలిగించకు.

మనో: సరే కమాన్ మైడియర్ మస్కిటోస్! దోమ దొరల్లారా! కొరసానులారా! రండు. నేను శయనించెద కుంభకర్ణుడిలా అపర కర్ణుడిలా నా రక్తము దానము చేసెద రండు. ఎటెన్షన్! మార్చ్! లెఫ్ట్! రైట్! లెఫ్ట్! రైట్! (అంటూ లోపలికి వెళ్తూన్నాడు.)

మధు: స్వీట్ డ్రీంస్!

మనో: (ఆగిపోయి, తిరిగొచ్చి) ఆఁ డ్రీంస్ అంటే గుర్తొచ్చింది. నిన్న రాత్రంతా అందమైన అప్సరసల్లాంటి అమ్మాయిలు నలుగురు...

మధు: ఎక్కడ?

మనో: కలలో!

మధు: కలలో కనిపించినా నీకు సంతోషమేగా!

మనో: ఏం సంతోషం! ఆ కలలో ఆ అమ్మాయిలతో పాటు నేను కూడా అమ్మాయి లాగ కనిపిస్తే!

మధు: చ్-చ్-చ్ ఈ రాత్రి అబ్బాయిలాగే కనిపిస్తావులే, వెళ్లు.

మనో: (సంతోషంగా) థేంక్యూ:- కానీ యింకో డౌట్ రా ఆ అమ్మాయిలు కూడా అబ్బాయిల్లాగ కనిపిస్తే...

మధు: అది నీ ఖర్మ పోరా!

మనో: (అలాగా అన్నట్లు తలాడించి) ఓ.కే (అంటూ వెళ్లాడు లోపలికి)

మధు: (నవ్వుకుని) సిల్లీ ఫెలో!

(పుస్తకం తీసి చదువుతూ కూర్చున్నాడు. తర్వాత కుజా దగ్గరికెళ్ళి, గ్లాసులో నీళ్ళు పోసుకుని త్రాగాడు. మళ్లీ కుర్చీలో కూర్చుని చదువుతూ వున్నాడు. దూరంగా కుక్కలు మొరిగాయి. మధు విసుక్కున్నాడు. కొన్ని క్షణాల తర్వాత తలుపు బాదిన శబ్దం. మధు విసుక్కుంటూ లేచి)

మధు: అబ్బబ్బ! పిరికి సన్నాసి! కుక్కలు మొరిగినా భయమే!

(లోపలి తలుపు తీయబోయాడు. బయట తలుపు బాదిన శబ్దం అయ్యేసరికి, తన పొరపాటు తెలుసుకుని, వెళ్ళి బయటి తలుపు తీశాడు. శారద, భయంతో అలసటతో రొప్పుకుంటూ పరుగెత్తుకు వచ్చి, మధుని ప్రాధేయ పడుతూ)

శారద: రక్షించండి. రక్షించండి. ప్లీజ్ హెల్ప్,

మధు: ఎవరు? ఎవరు మీరు?

శారద: రౌడీ! ఎవడో రౌడీ అండీ! వెంటబడ్డాడు. నన్ను... (చెప్పలేక కంగారుగా లోపలి గదిలోకి పరుగెత్తింది.)

మధు: ఏయ్! లోపలి కెళ్ళొద్దు. విషయమేమిటో సరిగ్గా చెప్పు. ఏయ్! (ద్వారం వరకూ వెళ్లి) బయటికిరా! ఊఁ రమ్మంటే.

శారద: (భయం భయంగా వచ్చి) నన్ను కాపాడండీ ఏమండీ! నన్నెక్కడైనా దాచేయండి. ఆరౌడీ నాప్రాణాలు తీస్తాడు.

మధు: ఎవడా రౌడీ? ఎక్కడున్నాడు?

శార: ఎవడోనండీ, నన్ను తరుముకుంటూ వస్తున్నాడు,

మధు: (బయటికి వెళ్లి చూసి తిరిగొచ్చి) ఏడీ, ఎవరూ లేరే!

శార: వస్తున్నాడండీ. వీధిలో దీపాలు లేక పోవడం...

మధు: కనిపించ లేదంటావు! మరి వచ్చే అలికిడి కూడా లేదే! (నవ్వి,)

పోం నీ నాటకం నా దగ్గరకాదు. ఏదో సాకు చెప్పి, నా మనస్సుని ఆకట్టుకుని యిక్కడ తిష్ట వేయాలని, నన్ను ఫూల్‌ని చేయాలని ప్రయత్నించవద్దు. ఈ యింటిలో ఆడ పురుగుకూడా వుండ డానికి వీల్లేదు. మర్యాదగా బయటికి నడు. ఊఁ.

శార: అయ్యో! ఎక్కడికి పోయే దండీ. అంతా చీకటి ఈచుట్టు ప్రక్కల వేరే యిల్లు కూడా లేదు. ప్రాణాలకు తెగించి పరుగెత్తుకొచ్చి ఎలాగో యిక్కడికి చేరుకున్నాను. ఆ రౌడీ బారి నుండి తప్పించుకున్నాను. నా మాట నమ్మండి, నేను అబద్ధం చెప్పడం లేదండీ.

మధు: అంతా నిజమే చెబు తున్నావు, నిజమే. మరి నిన్ను తరుము కుంటూ నీ వెంటే వచ్చిన ఆ విలన్ యింతలో ఎక్కడికెళ్ళి పోయాడో! నువ్వి యింటిలో దూరుతూనే వాడు జారుకున్నాడా? నీ మాయ మాటలు నా దగ్గర కాదు. నీలాంటి వగలాడుల వల లో చిక్కుకునే వాడిని కాదు. బయటికి పో! ఊఁ!

శార: అయ్యో భగవంతుడా! ఏ మండీ! నా మాట నమ్మండి. నిజంగానే నన్నొక దుర్మార్గుడు తరుముతూ వచ్చా డండీ! మాది ఈ ఊరుకాదండీ, విశాఖ పట్నం అండీ!

మధు: ఊఁ ?

శార: అవునండీ ఉద్యోగం కోసం మద్రాసు బయలుదేరాను. ట్రైన్‌లో ఆ రౌడీ పరిచయమై, తన ఫ్రెండ్ యిక్కడ ఏదో కంపెనీలో డైరెక్టరుగా వున్నా డని, అతనితో చెప్పి నాకు ఉద్యోగం యిప్పిస్తానని చెప్పాడండీ, పైగా, అతని భార్య నాలాంటి వాళ్ళని ఎంతో సంతో షంగా ఆదరిస్తుందనీ చెప్పాడు. అతని మాటలు నమ్మి వాళ్ళయింటికెళ్తే, అతనికి భార్యలేదని. అతను చెప్పిదంతా అబద్ధమనీ తెలిసిందండీ. "మీకు భార్య వుందని, నన్ను ఆదరిస్తుందనీ చెప్పారు కదా?" అంటే, "మన యిద్దరికీ మధ్య అడ్డంగా యింకొక భార్య ఎందుకు? నీకు వేరే ఉద్యోగం ఎందుకు? నా తోనే వుండిపో, నీ కోరికలన్నీ తీరుస్తాను, నా కోరికా తీర్చు" అంటూ నన్ను బలవంతం చేయబోయాడండీ! ఎలాగో తప్పించుకు కుని బయట పడివచ్చాను. ఏమండీ! ఈ సమయంలో నన్ను బయటికి పొమ్మన కండి. ఈ ఒక్క రాత్రి తలదాచుకోనీ యండి. మీ మేలు ఎన్నటికీ మరచి పోనండి.

మధు: (నవ్వి) కథ చాల బాగుంది, బ్రహ్మాండంగా నమ్మతగినట్లుగానే అల్లావు అందుకే అన్నారు. ఆడది అబద్ధా లాడక పోవడం. సముద్రంలో నీరు లేక పోవడం సంభవం కాదని. అందులోనూ నువ్వు చాలా ఎక్స్‌పీరియన్సుడ్ హేండ్ లాగున్నావు.

శార: అబద్ధం కాదండీ! నే చెప్పిం దంతా నిజమండీ. ప్రమాణం చేసి...




మధు: షటప్! (గట్టిగా అరిచాడు.)

శార: (బెదరి పోయింది.)

మధు: (ఆమె దగ్గరికి నవ్వుతూ వెళ్తూ) ఎవరు? ఎవరు పంపారు నిన్ను? ఎవరు నేర్పారు? చెప్పు ఫర్వాలేదు చెప్పు.

శార: నేర్పడం ఏమిటండీ! నన్నెవరు పంపలేదు, నేనే ఆ దుర్మార్గుణ్ని తప్పించుకుని యిక్కడికొచ్చానండీ.

మధు: ఓహో! తప్పించుకొచ్చావ్! చ్ చ్ చ్- అక్కడెవడో బలవంతం చేస్తే యిక్కడికి తప్పించుకొచ్చావు. బాగుంది మరి, యిక్కడ నేను బలవంత చేయనని ఏమిటి నమ్మకం?

శార: ఆఁ! (భయపడి ప్రక్కకి తప్పుకుంది.)

మధు: నేనెవర్నో. ఎలాంటి వాడినో నీకు తెలీదు. నిన్నురక్షిస్తానని. నీ శీలాన్ని కాపాడుతానని ఎలా అనుకున్నావు? నేను కూడా యౌవనానికి దాసుడనై, కామానికి బానిసనై నీ మానాన్ని కోరనని ఏమిటి గ్యారంటీ? నేను కోరినా ఫర్వాలేదు కదూ? అదే నీ కోరిక కదూ? నా నియమాల్ని, నీతినీ గోతిలో కలపడమే నీ ధ్యేయం కదూ? అందుకే యింత రాత్రివేళ పనికట్టు కొచ్చావు కదూ?

శార: (భయపడి వెనక్కి పోతూ, నోట మాటరాక, ఊరికే ఏడుస్తూవుంది.)

మధు: (నవ్వి)నీలాంటి పడుపుకత్తెలు వెయ్యి కథలు చెప్పినా నమ్మేవాణ్ని కాదు. నీ వగలూ, కన్నీరు నన్ను వశపర్చుకోలేవు. నన్ను మార్చాలని పంపిన

ఆ మహేష్‌లాంటి మూర్ఖులు ఎందరు ప్రయత్నించినా నా మనస్సు జారదు. పో గెటవుట్! (అరిచాడు.)

శార: (అయోమయంగా, భయంగా, ఏడుస్తూ వెనక్కి పోతూ ఆగింది.)

మధు: (కోపంగా, ఆమెని బయటికి పొమ్మని చూపిస్తూ) ఊఁ!

శార: (యిక లాభం లేదనుకుని, ఏడుస్తూ బయటికి నడచి, వెంటనే తిరిగొచ్చి కంగారుగా) అదిగో, వాడేనండీ! వచ్చేశాడండీ. ఏమండీ! యిప్పుడైనా మాట నమ్మండి నన్ను కాపాడండీ. [అంటూ టేబిలు చాటుకు వెళ్ళి, వెంటనే లోపలికి పరుగెత్తింది. మదు వీధి వైపు చూశాడు. శారద వైపు ద్వారం వరకూ వెళ్ళి చూశాడు. తిరిగి వీధివైపు వెళ్ళబోయాడు. రాజారావు లోపలికి వస్తూ దభాలున క్రింద పడబోతూ మధు పైన పడి ఆగి మధుని చూచాడు. మనిషి పూర్తిగా త్రాగివున్నాడు. మధుని పోల్చుకుని)

రాజారావు: మధూ!

మదు: రాజా! నువ్వా!

రాజా: నేనేరా రాజాని. రాజాధి రాజాని! కనబడటం లేదేంటిరా గుడ్డి సన్నాసీ! లైటేసుకో ఆఁ-ఒరేయ్ మధూ! యిటువైపొక చిలకొచ్చిందిరా. బ్రహ్మాండమైన బుల్‌బుల్! నీ గదిలోకేమైనా వచ్చి వాలిందేమిటిరా? ఆఁ? ఈ చుట్టుప్రక్కలంతా వెతికాను. ఎక్కడా కనిపించలేదు. బలే తెలివిగా తప్పించుకుందిరా! ఏమిటిరా అలా చూస్తావు మొద్దూ, అడుగుతూంటే జవాబు చెప్పకుండా!

మధు: రాజా! ఏమిటిరా యిది! నువ్వు త్రాగావా?

రాజా: అబ్బే ఓకేసారి ఏకంగా తాగలేదురా కొంచం కొంచం సిప్ చేశాను, ఆ చిలుక చేతికి చిక్కేసరికి కొంచం ఎక్కువగానే సిప్ చేశాను. ఆ కలర్‌ని కిస్ చేద్దామనుకుంటే పట్టుజారి పారిపోయింది. యిక్కడేమైనా దూరిందా? నువ్వు దాచావా? ఒరేయ్! నాకివ్వవా?

మధు: రాజా! పెళ్ళి చేసుకున్న వాడివి, నువ్వుకూడా...

రాజా: చేసుకున్నారా, కానీ ఏం లాభం? నా పెళ్ళాం సంగతి నీకు తెలీదురా. పెళ్ళయిన ఈ ఆరునెలల్లో అరవై ఆరు సార్లు వెళ్ళొచ్చానురా వాళ్ళింటికి కన్న వాళ్ళపైన మమకారం వదలక అది ఆ యిల్లు వదలనంటూంది. ఏం చేసేది? నేనేం చేసేదిరా? నా కంటే వాళ్ళ అమ్మే ఎక్కువరా దానికి. ఆఁ దాని పిలుపు కెళ్ళి వస్తుంటేనే ట్రైన్‌లో తగిలిందిరా ఆ పిల్ల పిల్లంటే పిల్లకాదురా పంచదార చిలకనుకో! మంచి పాకంలో వుంది. బలే కలర్! ఒరేయ్ మధూ! యిటే వచ్చిందిరా. చెప్పరా పిల్ల బాగుందని నువ్వేమైనా దాచావా? ఊఁ...

(సశేషము)

# కుమారి వాణిశ్రీ

## జ వా బు లు

**అత్తినేని రాజమల్లయ్య. జగిత్యాల**

ప్ర: వాణిశ్రీగారూ! మీరు సినీ జీవితంలో ప్రవేశించి ఆజీవితంలో కలిగే ఒడుదుడుగులన్నింటిని అవగాహన చేసుకున్నారు. ఈ సినీ జీవితం యొక్క లైఫ్ ఎలా ఉంటుందో మీరు కాస్త వివరిస్తారా?

జ: లైఫ్ జీవితంలా వుంటుంది. ఇంతకీ మీ జీవితం లైఫ్‌లా వుందా లేక లైఫ్ జీవితంలా వుందా? మీరు కాస్త వివరిస్తారా?

**వల్లాల, ఖమ్మం**

ప్ర: మూగప్రేమ, మరపురాని కథ చిత్రాలలో మీ పాత్రలు అత్యున్నతమైనవి. అటువంటి పాత్రలు మీరు అనుభవం మీద నటించారా? లేక కృషి చేసి నటించారా?

ఏ చిత్రములో నైనా మీ పాత్రకు అన్యాయం జరిగితే నా కెంతో బాధగా ఉంటుంది.

వాణిశ్రీగారు మీ అసలు పేరేమిటి? మీకు ఎటువంటి పాత్రలు ఇష్టము?

సినిమాలో ముద్దులు ప్రవేశ పెట్టితే మీరు నటిస్తారా?



జ: ఇప్పటికీ ఆపాత్రలను ఊహించుకున్నప్పుడు నా కళ్ళంబడి నీళ్ళు తిరుగుతాయి.

కృషిచేసి నటించాను.

నా అసలుపేరు రత్నకుమారి, మీ అభిమానాన్ని పొందే ఎటువంటి పాత్రయినా నా కిష్టమే.

మన తెలుగు చిత్రసీమ ఆనాటి స్థితికి దిగజారదు. అలా నటించవలసివస్తే గుడ్‌బై చెప్తాను.

**బి. జగన్నాథరావు, నాగిలుగ్గ**

ప్ర: "మనుషుల్లో దేవుడు" చిత్రం 200 దినములకు పైగా ఆడినది పాత్రధారుల నటనా చాతుర్యమా? (లేక) ప్రేక్షకుల అభిమానాదరణములా?

జ: ఆ చిత్రానికి తెరముందు, తెర వెనుక పనిచేసినవారి కృషితోబాటు ప్రేక్షకుల అభిమానం

**పి. వి. నర్సింహము, ఘణపురం**

ప్ర: అక్కయ్యా, మిమ్మల్ని సినీ లోకానికి పరిచయం చేసిన వారెవరు?

జ: కన్నడ చిత్రనిర్మాత, దర్శకులు శ్రీ హుణుసూరి కృష్ణమూర్తిగారు.

**సుబ్బయ్య, చెన్నూరు.**

ప్ర: మీరు సమాధానాలు యిస్తున్నారనే సరికి లాటరీలో లక్ష రూపాయలు వచ్చినంతగా సంతోషం కల్గింది. కారణమేమిటంటారు?

నా అభిమాన నటి వాణిశ్రీ అని చెప్పటంలో నేను ఎంతో గర్విస్తాను. ఈ మాట మీరు విన్నప్పుడు ఎంత గర్విస్తారు?

సొంత చిత్రం నిర్మించాలని గాని, దర్శకత్వం వహించాలని గాని వుద్దేశ్యం కలదా?

కళాదృష్టితో నిర్మించే చిత్రాలు విజయవంతం కాక పోవటానికి కారణం ఏమిటి?

జ: నా ఉద్దేశం [illegible] [illegible] నిర్మాత కావాలని లేదు [illegible] చిత్రంనిర్మిస్తే దర్శకత్వ [illegible] వహించాలని [illegible]

మీ దృష్టిలో విజయవంతం అంటే డబ్బు రావటమా? పేరు రావటమా?

**శిలవరశెట్టి తులసిలక్ష్మి, ఖర్గపూర్**

ప్ర: మీ వివాహము కోసం ఏమి ఆలోచించినారు?

మీరు ఎప్పుడైన విదేశాలకు వెళ్ళినారా? వెళ్ళుటకు ప్రయత్నించుచున్నారా?

మీరు ఏదైనా హిందీ చిత్రంలో నటిస్తున్నారా?

జ: **ఆలోచించ లేదు. వెళ్ళలేదు. వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాను. ఇంత వరకు లేదు.**

**యం. శంకరరెడ్డి. బెల్లంపల్లి**

ప్ర: చూడండి! ఒక్కగా నొక్క కొడుకు కుటుంబ గౌరవం నిలబెట్టి తల్లి తండ్రుల పేరు ప్రతిష్టలు నిలబెడతాడనుకొన్న తల్లికి అతను ఒక దొంగ, వంచకుడు, పరమ దుర్మార్గుడు అని లోకం వేలెత్తి కొడుకును చూపిస్తుంటే చూసిన ఆ తల్లి హృదయం ఎలా వుంటుందండీ?

జ: అది మాటల్లో చెప్పటం కష్టం. ఒక్కసారి 'బంగారు తల్లి' సినిమా చూడండి.

**బి. నానిబాబు, విశాఖపట్నం**

ప్ర: అక్కయ్యా మీరు పెళ్ళి చేసుకోవాలను కుంటున్నారా? చేసుకుంటే ఎలాంటి అర్హతలు గల భర్తను ఎన్నుకుంటారు?

మీకు 'జీవిత చక్రం' సినిమాలాంటి పాత్రలంటే ఇష్టమా? 'దసరాబుల్లోడు' సినిమాలాంటి పాత్రలంటే ఇష్టమా?

నాకు మీ ఫోటో కావాలి? పంపిస్తారా?

జ: మీరే చెప్పండి. చక్కగ నటించేందుకు అవకాశం వుండే పాత్రలు ఏవైనా యిష్టమే!

నేనంటే మీ కంత అభిమానం అన్న మాట.

ఎస్. కె. బేగంపారా. తిరుపతి

ప్ర: వాణిశ్రీగారు మీరంటే మాకు చాలా ఇష్టము! మీతో మాట్లాడాలని ఉంది. మా యింట్లో అన్ని మీ క్యాలండర్లే మీ యింటికి మేము వస్తే మాట్లాడుతారా?

జ: మద్రాసు వస్తే తప్పక మా యింటికి రండి.

P. Nandakumar,
Karimnagar

ప్ర: Day by bay your glamour is inereasing but not decreasing. Really it is God's gift. Now a days every body talks about you and your luck. But I say it is not your luck. It is of your good Performance in films. Do you agree with me?


జ: I am very much pleased with your kind letter.



ప్రశ్నలు కుమారి వాణిశ్రీ C/o జ్యోతి, 7-A, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17కు పంపండి.

—మేనేజర్.

# డ్రూడిల్స్




సమాధానాలు [illegible]వ పేజీలో చూసేముందు ఒక సారి మీ తెలివితో ప్రయత్నించి చూడండి.



# సిరాజ్ స్వప్నం


బెంగాలీ మూలం: సతీకాంత్ గుహ
అనువాదం: చాగంటి తులసి


ఒంటెల సర్దారు మురళి ఊదుతున్నాడు.

ఒంటెలకి మత్తెక్కుతుంది. వాటికళ్ళు మూతలు పడతాయి. జోగుతూ జోగుతూ అవి మురళీ పాటని వింటాయి. వింటూ వింటూ నిద్రపోతాయి. సంజె వేళలో ఆ మురళిపాట ఒక్కటే వినపడుతూ ఉంటుంది. సంజె వెలుగులో ఆ కరుణాపూరితమైన స్వరం ఎప్పుడో ఏకమై [illegible] వినిపించడం మానేస్తుంది.

పన్నెండేళ్ళ వాడు. బక్క పల్చగా సన్నగా ఉన్న కుర్రాడు. ఒంటెల సర్దారు వెనకాతలనిల్చుని మురళీ పాటని వింటు న్నాడు. వాడిపేరే సిరాజ్.

పాట ఆగిపోగానే ఒంటెల సర్దారు భుజంమీద చెయ్యివేసి పిలుస్తాడు— "సర్దార్!"

"ఓహో, సిరాజా!! ఏం బాబూ?" ఒంటెల సర్దారు అడుగుతాడు.

"నీ పుస్తకం ఏదీ? తియ్యమరి సర్దార్."

"పుస్తకమా? ఇప్పుడొద్దులే. రాత్రయి పోయింది. పొద్దస్తమానం పని చేసి చేసి అలిసిపోయేను."

సిరాజ్‌కి ఏడ్పువచ్చింది. వాడి కళ్ళ నిండా నీళ్ళు నిండుకొచ్చేయి. తన చొక్కా జేబులోంచి సుందరంగా ఉన్న రెండు రంగురాళ్ళు పైకితీసేడు.

"ఇదిగో! ఇవి తీసుకో!" ఒంటెల సర్దార్ చేతిలో పెట్టేడు.

రంగు రాళ్ళని అటూ ఇటూ తిప్పి చూసేడు సర్దార్. తన సన్నటి వేళ్ళల్లో వాటిని మూటకట్టేడు. సర్దార్ ముఖం విప్పారింది. ఒక్కడొక్కడే పిచ్చి. రంగురంగు రాళ్ళు పోగుచేసి జాగ్రత్తపెట్టడం. ఇదిగో ఇలాంటి రంగు రంగు రాళ్ళే అందం ఇచ్చి స్వర్గాన్ని నందనవనాన్ని. అప్సరసల్నీ ఎవరోచూసి వచ్చేరుట! ఒంటెల సర్దార్ కి సంగతి ఎవరో చెప్పగా తెలిసింది! అదిగో ఆ రోజునుంచీ రంగురంగు రాళ్ళు ఏరి సంపాదించి జాగ్రత్త పెడ్తున్నాడు.

"సిరాజ్! కూర్చో బాబూ!" తను కప్పుకున్న దుప్పటి ఇసకమీద పర్చేడు. సిరాజ్‌ని దానిమీద కూర్చోమన్నాడు. ఎర్రగావంచా గుడ్డలో కట్టిఉంచిన పాత గ్రంథాన్ని మెల్లిగా విప్పేడు. దారంతో కట్టుకున్న సులోచనాలుపెట్టుకుని గ్రంథపు పుటలు తిరగేసేడు. గొంతు సరిచేసు కున్నాడు.

"శ్రద్ధగా వింటున్నావా సిరాజ్! ఆ కథే చదువుతున్నాను బోధ పర్చుకుం టున్నావా?"

సుల్తాన్ సంషేర్ కథ! అద్భుతమైన కథ. కథవిని విని సిరాజ్‌కి పూర్తిగా కథ యాపత్తూ కంఠస్థమైపోయింది. వెయ్యి సార్లు విన్న కథైనా సిరాజ్‌కి మళ్ళీ మళ్ళీ వినాలనే ఉంటుంది. ఎన్నిసార్లు విన్నా వాడికి విసుగన్నది లేనేలేదు. ఆ కథ కోసమే వాడు ఒంటెల సర్దార్ దగ్గరికి వస్తూఉంటాడు.

సుల్తాన్ సంషేర్ కథని ఎవరురాసేరో ఏమో ఎవరికితెల్సు? హస్తలిఖిత గ్రంథం! ఆ గ్రంథంలో కథకుడి పేరులేదు. చాలా అద్భుతమైన కథ!

సుల్తాన్ సంషేర్ చచ్చిపోయి ఐదు వందల సంవత్సరాలయింది. అయితే ఈ

గ్రంథంలో ఉన్న కథలో ఆ సంగతే లేదు. సుల్తాన్ ఈ ప్రపంచాన్ని వదిలేసి మరో అద్భుతమైన లోకానికి వెళ్ళిపోయేడు. ఆయన ఎక్కడికి వెళ్ళేరో మంత్రులికీ తెలీదు. సేనాపతుడికీ తెలీదు! రాజకుమారులూ ఎరగరు. బేగమ్ ఎరగదు. అయితే ఆయన అంతఃపురం నుంచీ ఆయన జనానా, దర్బారులో ఉన్న యావన్మంది ఒక్కొక్కరూ వేరు వేరుగా ఆయన ఉన్న ఆ లోకానికి వెళ్ళేరు. వాళ్ళందరూ చచ్చిపోయేరని చరిత్రలో చెప్తారు కాని ఈ గ్రంథంలో ఈ కథలో పుచ్చుకొని సంగీత విద్వాంసులతో ఈ లోకానికి వస్తాడు. ఎడారిలో సంషేర్ పాలరాతి సమాధి వెన్నెల్లో మెరిసిపోతూ ఉంటుంది. అదిగో అక్కడ దర్బారు తీరి పాటలు వింటాడు. అయితే ఈ లోకంలో ఎవరన్నా సంషేర్‌ని చూడగలరా? ఎవరన్నా వాళ్ళపాటలు వినగలరా? ఉహూఁ ఎవరూ ఆయన్ని చూడలేరు. ఎవరూ ఆ పాటలని వినలేరు!

సందేహంతో, అనుమానంతో చూస్తే సుల్తాన్ కనిపించడు. ఈ లోకంలో అందుకే ఎవరూ ఆయన్ని చూడాలేరు.

---

కలలు కల్లలు ఎప్పటికీ కావు.
మంచో చెడో జరిగితీరుతుంది.
తను వూహించుకొన్న గమ్యం చేరితీరుతాడు.—
మంచి మనసుగల **మానవుడు.**

---

వాళ్ళందరూ ఆ కొత్తలోకానికి **సుల్తాన్** దగ్గరికి వెళ్ళేరని స్పష్టంగా రాసిఉంది.

తుఫాను రాత్రి ఐదులక్షల మంది దండుతో ఆ అద్భుతమైన లోకంనుండి సుల్తాన్ ఈ ప్రపంచానికి వస్తాడు తుఫానులావచ్చి ఎడారినుంచి దూసుకుపోతాడు. తుఫాన్‌లో దూసుకుపోతుంటే, చీకట్లో ఎవరూ వాళ్ళని చూడలేరు. ఐదు లక్షల గుఱ్ఱపుదండు ఎవరికీ కనిపించదు!

వెన్నెల రాత్రుల్లో తెల్లగా పాలలాంటి ఒంటె నెక్కి సుల్తాన్ సంషేర్ సారంగి ఆయనమాటల్ని వినాలేదు. ఈ గ్రంథం రాసిన కథకుడికి ఏం సందేహంలేదు. అనుమానం మొదలే లేదు. అందుకే ఆయన సుల్తాన్ సంషేర్‌ని చూడగలిగేడు. సంషేర్ ఐదులక్షల గుఱ్ఱపుదండుని చూడగలిగేడు. ఆయన చూడకపోయినట్లయితే ఐదు లక్షల దండో ఆయనకి ఖచ్చితంగా ఎలా తెల్సింది? సుల్తాన్ పెదిమలు తెల్లగా పాలరంగులో ఉంటాయని ఆయనకి ఎలా తెల్సింది?

"తనేగాని ఈ కథ రాస్తే ఎంత

బాగుండేదో కదా! ఆహా! ఎంత గొప్పగా ఉండేది! సుల్తాన్ తనకీ కనిపించేవాడు! ఇలా కనిపించకుండా దాక్కునేవాడు కాదు!'' సిరాజ్ లోలోన అనుకున్నాడు!

"ఈ కథ విని పిచ్చెక్కుతోంది. అవునా సిరాజ్? చెప్పేనుగా ఈ కథ నిజం! ఇది ఉత్తుత్తి కథ కాదు.'' కథ చదవడం పూర్తిచేసి ఒంటెలసర్దార్ ఎర్రగావంచా గుడ్డలో గ్రంథాన్ని తిరిగి కట్టాడు.

సిరాజ్ కళ్లు రెండూ విప్పారితాలవు తాయి.

సర్దార్ సుల్తాన్‌ని నువ్వెప్పుడన్నా చూశావా? ఆయన తెల్లటినోరుని ఎప్పుడూ చూడలేదా?'' సిరాజ్ సర్దార్‌కి దగ్గరగా జరిగి వాణ్ణి అంటిపెట్టుకునికూర్చున్నాడు.

''లేదయ్యా!చూసిన జ్ఞాపకం రావటం లేదు. రాత్రుళ్లప్పుడు ఒంటిమీద ఎడారిలో ఎన్నిసార్లో ప్రయాణం చేస్తున్నాను. తెల్లఒంటా కనపడలేదు. సుల్తానూ కనుపించలేదు. అయితే ఒక్క ఉయ్యోయ్! ఓ సారి మాత్రం తుఫాన్ పట్టింది. అప్పుడు విన్నాను,అది బహుశా సంషేర్‌గొంతే అయివుంటుంది. అయ్యో బాబోయ్! అది గొంతా!! పిడుగు! పిడుగు లాంటి గర్జన! అది ఆయన కంఠస్వరమే అయివుంటుంది, అది సరే కాని సిరాజ్, సుల్తాన్ గురించి ఇంత పిచ్చెక్కినట్టు ఆలోచిస్తున్నావెందుకూ?'' ఒంటెల సర్దార్ గంభీరంగా మొహంపెట్టి అడుగుతాడు.


సిరాజ్ ఓ పెద్ద నిట్టూర్పు విడిచేడు. జవాబు ఏం చెప్పలేదు!

''సర్దార్! నీ గ్రంథంలో ఉన్న కథ యావత్తూ నిజం కథే అనిపిస్తోంది'' అన్నాడు.

''అనిపించదూ! అనిపిస్తుంది! అని పిస్తుంది!'' పైమీద దుప్పటిని దులుపు కుంటూ సర్దార్ అన్నాడు,

సిరాజ్ ఎడారిలో ఉండే పిల్లాడు. సంషేర్ కథని వాడు మర్చిపోలేక పోతున్నాడు. సుల్తాన్ కథని తలచుకుంటూ రోజంతా జోగుతూఉంటాడు. రాత్రిపూట జాగరణ చేస్తాడు. పగటిపూట ఇంత వెలుతురెందుకో కదా!'' అని వాడు చాలాసార్లు అనుకుంటాడు. ఈ వెలుతురు మూలంగానే సుల్తాన్ ఈ లోకానికి రావడానికి భయపడుతున్నాడు. వెలుతురులో వస్తే అందరూ చూసేస్తారు కదా.!

సిరాజ్ ఇంటికీ ఒంటెల సర్దార్ మకాంకీ ఆట్టేదూరంలేదు. అప్పుడప్పుడు సిరాజ్ అక్కడికి వెళ్లి కూర్చుంటూ ఉంటాడు, ఎంతోమంది యాత్రికులు వస్తూఉంటారు, వెళుతూంటారు. ఒంటెల దళాలు సంజె వెలుగులో నీడల్లా కదిలి పోతూ ఉంటాయి, సిరాజ్ అప్పుడప్పుడు వాళ్ళలో ఎవర్నో ఒకర్ని అడుగుతూ ఉంటాడు!




''మీరుగాని సుల్తాన్ సంషేర్‌ని చూసేరా?''

''సుల్తాన్ సంషేరా? ఆయన చచ్చి ఏనాడైందో స్వర్గంలో ఉన్నాడు!''

''అబ్బే లేదు. లేదు. మీరు ఒంటెల సర్దార్ గ్రంథాన్ని చదివిఉండరు! సుల్తాన్ సంషేర్ చచ్చిపోలేదని అందులో స్పష్టంగా రాసిఉంటేనే!''

''ఏమో ఎవరికి తెలుసు! మేం మాత్రం ఎప్పుడూ చూడలేదు'' వాళ్ళు తమ-తమ పనుల్లో మునిగిపోయే వారు.

మనుష్యుల ప్రవర్తన చూసి కోప గించుకుని సంషేర్ ఈ లోకానికి రాక పోకలే మానేస్తాడేమో అని సిరాజ్ అను కున్నాడు. అలా ఐతే వాడింక సుల్తాన్‌ని చూడలేడు. పెద్దయేక వెన్నెల రాత్రప్పుడు ఒంటె ఎక్కి ఎడారంతా తిరిగి చూడాలని వాడు నిర్ణయించుకున్నాడు. తెల్ల ఒంటె ఎక్కి సుల్తాన్ సంషేర్ వెళ్తూ ఉంటే వాడెప్పుడు తృప్తిగా కావల్సినంత సేపు చూస్తాడు!!

ఇలాగ్గా రోజులు దొర్లిపోతున్నాయి. ఒంటెల సర్దార్ గ్రంథం మరింత పాత బడింది. సిరాజ్ ఒంటరిగా కూర్చుని ఊహలో సంషేర్ కథని చూస్తూ ఉన్నాడు. తెల్ల ఒంటెమీద తిరిగే సుల్తాన్ విగ్రహం వాడికి కలలో కనిపించేది. రాత్రీ పగలూ తేడా లేకుండా పోయింది. ఎవరన్నా ఏదన్నా కొత్త దేశానికి వెళ్తున్నారన్న

సంగతి తెలిసిందా. చిన్న కాగితం పట్టుకుని వాళ్ళ దగ్గరికి పరిగెట్టేవాడు.

''ఈ ఉత్తరం సుల్తాన్ సంషేర్‌కి యివ్వు. సిరాజ్ యిచ్చేడని చెప్పు.''

ఓ రోజు ఓ ముసిలి యాత్రికుడు నవ్వి అన్నాడు కదా——''సంషేర్ లోకానికి ఒంటెక్కి వెళ్ళడానికి నా ఒంట్లో శక్తి ఎక్కడుంది? ఆ దేశానికి పిలుపు వస్తేనే గాని వెళ్ళలేం.''

''పిలుపు వస్తేనేగాని వెళ్ళలేం! ఐతే సంషేర్ పిలుస్తారన్న మాట!''

''ఐతే నీకు పిలుపు ఎప్పుడొస్తుంది? నన్నూ పిలుస్తారా?'' సిరాజ్ ఆదుర్దాగా అడిగేడు.

యాత్రికుడు పెద్దరికంతో బుర్రూపి చెప్పేడు——''పిలుస్తారా అని అడగాలా? పిలుపు వస్తుంది!''

''నీకు పిలుపు రాగానే నాకు చెప్పేం? ఈ ఉత్తరం తీసుకు వెళ్దువుగాని.''

సిరాజ్ మాటలు విని యాత్రికుడు గంభీరంగా మొహం పెట్టేడు.

''అలా ఎలా కుదురుతుంది నాయినా! ఆ పిలుపు వాళ్ళదీ వీళ్ళదీనా? స్వయంగా సుల్తాన్ పిలిచే పిలుపు! పిలుపు వచ్చిందా ఓ క్షణం కూడా ఆగడానికి వీలుండదు. నీ ఉత్తరం ఏదో యిప్పుడే యియ్యి. తర్వాత పుచ్చుకోడానికి సమయం ఉండదు.''

సిరాజ్ మొహం సంతోషంతో కలకల్లాడింది. వాడు తన ఉత్తరాన్ని యాత్రికుడి చొక్కా జేబులో పెట్టేడు.

కాని ఏదీ? అలా ఎన్ని ఉత్తరాలో పంపేడు. ఒక్క ఉత్తరానికన్నా జవాబు రాలేదు. ఆ ముసిలి యాత్రికుడు తిరిగి రానే రాలేదు.

ఐనా సిరాజ్ ఆశ వదలలేదు. వాడికి సందేహం అన్నది లేదు. శంకా అనుమానం లేనే లేవు. అందుకని ఆ గ్రంథం రాసిన కథకుడిలా తనూ ఎప్పుడో అప్పుడు సుల్తాన్ సంషేర్‌ని తప్పకుండా చూస్తాడు. అదీ కాక 'ఇప్పటివరకూ సుల్తాన్‌కి తన సంగతి తెలీదు కదా! తన పేరు విని ఉండడు కదా! సుల్తాన్‌ని చూడ్డం కోసమని ఎంతో ఆశతో తను కూర్చున్న సంగతి ఆయనకి తెలిస్తే ఆయన తప్పకుండా వస్తాడు! రాకుండా ఆయన ఉండగలడా? వెన్నెల రాత్రివేళ తెల్ల ఒంటె ఎక్కి వస్తాడు. తిన్నగా తన యింటి గుమ్మంలో కొచ్చి కేకేస్తాడు——''సిరాజ్! ఓ సిరాజ్! నేను సుల్తాన్ సంషేర్‌ని. వచ్చేను....'' తను తుళ్ళిపడి లేస్తాడు. సుల్తాన్‌కి సలాం పెట్టి యింట్లో కూర్చోపెడతాడు ఒక్క పరుగున వెళ్ళి ఒంటెల సర్దార్‌ని పిలుచుకు వస్తాడు. పాపం ఒంటెల సర్దార్! వాణ్ణి సుల్తాన్ సంషేర్‌ని చూడనీ! వాడు గాని ఆ గ్రంథంలో కథ చదివి తనకి చెప్పక పోతే తనకీ సుల్తాన్ గురించి తెలిసిఉండేది కాదు కదా!

ఆ ఎడారిలో ఉన్న వాళ్ళంతా సిరాజ్‌ని చూసి విచారించడం మొదలెట్టేరు.

"అయ్యో పాపం-కుర్రాడు! పిచ్చెక్కి-పోయింది."

"దెయ్యం పట్టింది. ." ఎవరో అన్నారు.

"ఇది చాలా భయంకరమైన జబ్బు. అల్లా ఆశీర్వాదం వల్ల తగ్గితే తగ్గాలిగాని లేకపోతే బాగు పడడు." మౌల్వీలు బుర్ర ఊపుతూ అన్నారు.

"కుర్రాడు అసత్యాన్ని సత్యం అని నమ్ముతున్నాడు. దీనంత విషపు రోగం మరోటి లేదు" అన్నారు పండితులు.

"కుర్రాడు పెద్ద కవి: మనం చాలా సంగతులు రాస్తాం. ఐతే వాటిని నమ్మం. ఈ కుర్రాడు రాసినవన్నిటినీ నమ్ముతున్నాడు." 'ఇస్ఫహాన్'లో ఓకవి అన్నాడు.

వీళ్ళ మాటలేవీ సిరాజ్ చెవిని పడలేదు. పైవాళ్ళ మాటలు వినడానికి వాడికి తీరుబడి ఏదీ? సుల్తాన్ సంషేర్ కలలు కనడానికే ప్రతి క్షణం వాడు వెచ్చించేవాడు. సంషేర్ వచ్చి వెళ్ళిపోతే!!.... వెన్నెల రాత్రి ఒంటెల యాత్రికుల దళం ఆకాశపు అంచుల్లో కలిసిపోతూ ఉంటే, సంషేర్ గుర్రపు దళంతో అంతర్ధానమౌతున్నాడేమో అని సిరాజ్ ఊహించుకునేవాడు. తుఫాన్ రాత్రుళ్ళు సంషేర్ ఐదులక్షల దండు తీసుకుని తీవ్రవేగంతో వెళ్తున్నాడని సిరాజ్‌కి అనిపించేది రాత్రి పూట వాడు కిటికీలో దీపం వెలిగించి పెట్టేవాడు. ఆ దీపాన్ని చూసి సంషేర్ తన యిల్లు పోల్చుకుంటాడు. ఈ యింట్లో తన సిరాజ్ ఉన్నాడని ఆయనకి తెలుస్తుంది!!

ఓ రోజు ఎడారంతా చీకట్లు ఆవరించి తుఫాన్ కమ్ముకొచ్చింది. అది మామూలు తుఫాను కాదు. నాలుగు దిశలూ దద్దరిల్లేయి. భూమి బద్దలై మళ్ళా కొత్త సృష్టి జరుగుతుందా అనిపించింది. సిరాజ్ ఒక్కడూ తన యింట్లో కూర్చున్నాడు. "భయంకరమైన ఈ తుఫాన్‌లో సుల్తాన్

ఎక్కడున్నారో కదా....తను గుఱ్ఱపు దండుని తీసుకొని బయల్దేరి ఉంటారు" అని వాడు అనుకున్నాడు.

ఉన్నట్టుండి వీధి తలుపు బద-బదా ఎవరో బాదేరు.

సిరాజ్ గొంతు వణికింది.

"ఎవరు వారు?" అని అడిగేడు.

"నేను ...తొందరగా తలుపు తియ్యి"

ఎవరిది? ఇది సంషేర్ గొంతా?.... సిరాజ్ తలుపు తెరిచి పక్కగా నిల్చున్నాడు.

కంగారుగా ఓ మనిషి లోపలికొచ్చేడు. వర్షంలో తడిసి ముద్దయి పోయేడు. నిలువెల్లా వణికి పోతున్నాడు. ఆ మనిషి అద్భుతంగా ఉన్నాడు. అలాంటి భయంకరమైన రూపాన్ని సిరాజ్ తన జీవితంలో ఎప్పుడూ చూడలేదు. లాంతరు వెలుగులో సిరాజ్ ఆ మనిషిని చూసేడు. ఆ మనిషి మొహం చాలా క్రూరంగా ఉంది .. లోపలికి వచ్చీ రావడం తలుపు వెంటనే గడియ పెట్టేసేడు. చేతిలో పిస్తోలు ఉంది. ఆయాసంతో రొప్పుతూ తలుపు వేసి రెప్పార్చకుండా చూస్తూ నిలబడ్డాడు .. భయంతో గడగడా వణికిపోతున్నాడు.

సిరాజ్ ఏదో అడుగుదామని నోరు విప్పేడు. ఇంతలో నోటి కడ్డంగా వేలు పెట్టి మాట్లాడొద్దని ఆ మనిషి సంజ్ఞ చేసేడు. తర్వాత గదంతా పరకాయించి చూసేడు—"ఇదొక్కటే గదా?"

సిరాజ్ ఏం జవాబు చెప్పలేదు.

ఆ మనిషి రెండు చేతుల్తో గుండెని అదిమి పట్టుకుని కుప్పలా కింద కూలి పడ్డాడు. వాడి గుండెల మీద చొక్కా అంతా నెత్తురుతో తడిసి ఉన్నట్టు సిరాజ్ చూసేడు. గభాల్న ఆ మనిషిపక్క మోకాళ్ళ మీద కూర్చుని, "ఉండు-ఉండు. తడిగుడ్డ కడ్తాను!" అన్నాడు. తన దుప్పటిని చింపి పెద్దముక్క తీసేడు

రెండు చేతుల్తో గుండెని అదిమి పట్టుకుని వణుకుతున్న గొంతుకతో ఆ మనిషి అన్నాడు—"నీకు రాదు. నువ్వు కట్టలేవు."

"ఎందుకు కట్టలేను. బాగానే కట్ట గలను" అన్నాడు సిరాజ్.

ఆ మనిషి మొహంలో కాస్త నవ్వు వచ్చింది. దాంతో వాడి మొహం యింక భయంకరంగా కనిపించడం మానేసింది. వాడి కళ్ళు సిరాజ్ మాట విని ఆర్ద్రాలయేయి.

"రక్తం కారడం కట్టిందిలే. ఇంక లే. వెళ్ళి మెల్లిగా కిటికీ తలుపు తెరిచి చూడు. గుఱ్ఱపు దండు వెళ్తొందో లేదో చూడు" అన్నాడు.

గుర్రపు దండు! అయితే ఎవరీతను? ఈ గుర్రపు దండు ఎవరిది? సిరాజ్ గుండె




వణికింది. వాడి గొంతుకలోంచి మాట పెగిలి రాలేదు. ఎలాగో తనని సంభాళించుకుని అడిగేడు—"నువ్వు....నీ.... నీ పేరేమిటి?"

"నా పేరా? సంషేర్!"

సంషేర్! సుల్తాను సంషేర్!!

"నువ్వు సుల్తాన్ సంషేర్వా?" గుసగుస లాడుతూ నెమ్మదిగా సిరాజ్ అడిగేడు.

కాని వాడి ప్రశ్నకి ఆ మనిషి ఏం జవాబు చెప్పలేదు. ఆ మనిషికి ఒంటిమీద తెలివి తప్పిపోయింది.

సిరాజ్ కిటికీ తలుపు తెరిచి చూసేడు. ఎడారిలో చాలా దూరంలో ఓ గుర్రపు దళం నీడలా జరిగి వెళ్తున్నట్టు కనిపించింది. ఐతే ఆ దండు సంషేర్ గుర్రపు దండన్న మాట అని సిరాజ్ అనుకున్నాడు.

తెల్లవారు ఝాముకి ఆ మనిషి లేచేడు. ఒంటినొప్పులు కాస్త తగ్గినట్టున్నాయి.... "మంచినీళ్ళు." నెమ్మదిగా అడిగేడు.

సిరాజ్ మాత్రం రాత్రి తెల్లవార్లు నిద్ర పోలేదు. ఆ మనిషి తల దగ్గర కూర్చునే ఉన్నాడు. మంచినీళ్ళని అడగ

గానే లేచి వెళ్ళి కప్పుతో ఖర్జూర రసం తెచ్చేడు.

"ఆఁ అను." అని ఆ మనిషి నోట్లో రసాన్ని ఒక్కొక్క చుక్కగా పోసేడు.

"నువ్వు సుల్తాన్ సంషేర్‌వేనా? . చెప్పు. అవునా కాదా?" అని అడిగేడు.

ఆ మనిషి ఆ ఎడారి ప్రాంతం వాడే. సుల్తాన్ సంషేర్ కథలు ప్రచారంలో ఉన్నవన్నీ వాడూ విన్నాడు. వాడు కాసేపు ఆలోచించేడు.

"సుల్తాన్ సంషేర్ కోసం నువ్వెందుకలా తాపత్రయ పడుతున్నావ్? ఎందుకు ఆయన్ని వెతుకుతున్నావ్? " అని అడిగేడు.

ఎన్ని రాత్రులు-ఎన్ని పగళ్ళు వాడు సుల్తాన్ కోసం ఎదురు చూసేడో! వాడు 'ఇస్‌పహాన్' కిశోర కుమారుడు! వాడి శాంతినీ, సుఖాన్నీ దోచుకుని సంషేర్ ఎక్కడో తన లోకంలో హాయిగా దాక్కున్నాడు. వాడు సిరాజ్! ఒంటెల సర్దార్ గ్రంథం. ఆ గ్రంథంలో ఉన్న కథ. ఇన్ని రోజుల బట్టి వాడి ఆశ, ప్రదీక్ష అంతా పూస గుచ్చినట్టు ఆ మనిషికి చెప్పేడు.

"సుల్తాన్ సంషేర్ లోకం భూకంపం వచ్చి పిప్పి ఐపోయింది, అంతా ధ్వంసమయి పోయిందని విన్నాను. సుల్తాన్ యిప్పుడు ఎండనకా-వాననకా, ఇల్లూ-వాకిలీ లేక తిరుగుతున్నాట్ట. సుల్తాన్‌గాని యిక్కడికి వస్తే నువ్వు నీ యింట్లో ఉంచుకుంటావు కదూ? ఆ మనిషి-సిరాజ్ చెప్పిందంతా విన్నాక అన్నాడు.

ఈ మనిషికేం పిచ్చా? అనుకున్నాడు సిరాజ్. సంషేర్ తనింటికి వస్తే తను ఆయన్ని అట్టే పెట్టుకోడూ? వెళ్ళగొడతాడా ఎక్కడన్నా?

"ఎందుకు ఉంచుకోనూ? ఆయనకోసం నేను ఎదురు చూస్తూ ఉంటేనే;..." అన్నాడు.

ఆ మనిషి గొంతు తగ్గించి "నేనే సంషేర్ సుల్తాన్ని" అన్నాడు.

సిరాజ్‌కి కొండెక్కినట్టైంది. వాడి దుఃఖం అంతా పోయింది. పట్టలేని సంతోషంవల్ల వాడి కళ్ళలో ఆనందాశ్రువులు వచ్చేయి. దుఃఖం! ఇంక దుఃఖం ఏమిటి? సుల్తాన్ సంషేర్ వాడింటికి వచ్చేక! దుఃఖం ఏం లేదు. ఐతే పాపం సుల్తాన్ కొత్త లోకం అంతా ధ్వంసమై పోయింది. ఆయన గుర్రపు దండు ఆయన్ని వదిలేసి వెళ్ళిపోయింది. ఎందుకని? సుల్తాన్ యింక వాళ్ళందరికీ మంచి మంచి దుస్తులు, తినుబండారాలు యివ్వలేడనా వాళ్ళు ఆయన్ని వదిలేసి వెళ్ళిపోయేరు? ఏమైతే ఏం అయన సుల్తాన్ సంషేర్! ఇన్ని రోజులు ఎదురు చూసేక సిరాజ్ యింటికి ఆయన వచ్చేడు! అంతే

చాలు! ఆయన కొత్త దేశం భూకంపంలో పిప్పి-పిప్పి కాకపోతే ఆయన వచ్చి ఉండే వాడే కాదు. సుల్తాన్ సంషేర్ చెప్పిన ఈ మాటలన్నీ విని సిరాజ్‌కి చాలా సంతోషం కలిగింది. .

సిరాజ్ ఉన్నట్టుండి లేచి నిల్చున్నాడు.

"ఎక్కడికి వెళ్తున్నావ్?" సంషేర్ భయకంపిత స్వరంతో అడిగేడు.

"ఒంటెల సర్దార్‌ని పిలుచుకు వస్తాను. ఆయనా నిన్ను చూడాలని ఎంతో అనుకుంటున్నాడు."

సంషేర్ మొహం మారిపోయింది. క్రూరత్వం-భయం మొహంలో కొట్టొచ్చినట్టు కనిపించేయి.

"ఖబడ్దార్! నేనిక్కడ ఉన్న సంగతి ఎవరికీ తెలీడానికి వీల్లేదు! జాగ్రత్త!" అని గర్జించేడు.

సిరాజ్ కొంచెం భయపడి వెనక్కి తగ్గేడు. వెంటనే సర్దుకున్నాడు. సుల్తాన్ సంషేర్ దొంగతనంగా రావడమే యిష్టపడతాడు. ఈ లోకం మనుష్యులకి కనపడ్డం ఆయనకి యిష్టం లేదు. ఆ సంగతే తను మర్చిపోయేడు. వాడికి నవ్వొచ్చింది.

"అలాగే-అలాగే" అన్నాడు.

"ఆహా! ఎంత వింతైన మనిషో కదా సుల్తాన్! ఎవర్నీ చూడ్డానిక-ఎవరికీ కనిపించడానికి ఆయనకి యిష్టం లేదు. కాని తనకి మాత్రం కనిపించేడు-సిరాజ్ మనస్సులో అనుకున్నాడు.

ఇల్లాగా ఆ ఎడారిలో, ఒంటెల సర్దార్ మకాంకి దగ్గరలోనే రెండో కంటి వాడకి తెలీకుండా పదహారేళ్ళ కిశోరకుమారుడు సిరాజ్ యింట్లో సుల్తాన్ సంషేర్ ఉన్నాడు. ఓ రోజు గడిచింది. రెండు రోజులు గడిచేయి. సుల్తాన్ సంషేర్ తింటాడు; నిద్ర పోతాడు. రోజంతా అశాంతితో యింట్లో పచార్లు చేస్తాడు

---

బోనులో సింహంలా కొట్టుకుంటు న్నాడు.

మధ్య-మధ్య సిరాజ్ అనుకుంటూ ఉన్నాడు. వాడేమో ఒంటెల షూటీలో పని చెయ్యడానికి వెళ్ళిపోతాడు. రోజంతా అక్కడే ఉంటాడు. సుల్తాన్ యింట్లో ఒక్కడే ఉంటాడు. ఆయనతో మాట్లాడ డానికి మరో ప్రాణి అన్నా లేదు. ఒక్క డికీ పాపం ఏం తోస్తుంది?

"నీకు ఒంటెల సర్దార్ గ్రంథం పోనీ తెచ్చి యివ్వనా? ఒక్కడివీ ఏం కూర్చుంటావ్? చదువుకుందువు గాని" అన్నాడు సిరాజ్.

"నేనే సుల్తాన్ సంషేర్‌ని; నా కథ నేనే చదువుకోవాలా?" సంషేర్ మెల్లగా అన్నాడు.

"మరే! తనెంత చవటో!" అను కున్నాడు సిరాజ్.

రోజులు గడుస్తున్న కొద్దీ సుల్తాన్ సంషేర్ అశాంతి ఎక్కువ అయింది. ఓ రోజు సంజె వేళప్పుడు సిరాజ్ యింటికి తిరిగొచ్చేడు. సుల్తాన్ సంషేర్.గుడ్డలన్నీ చింపేసుకుని భూతంలా కూర్చున్నాడు. గోడకేసి తల బద్దలు కొట్టుకున్నాడేమో ఆయన తల పగిలింది. గోడ పెళ్లలు రాలి పడ్డాయి. ఈ దృశ్యం చూసి సిరాజ్ గుండె బద్దలయింది. వాడికి సుల్తాన్ కష్టం బోధ పడకేం—బోధ పడ్డది ఆయన భూలో కంలో ఇరవై-ఇరవై ఐదు యుద్ధాల్లో దిగ్విజయం పొందేడు. సుల్తాన్ అయ్యేక ఐదు లక్షల గుర్రపు దండుని తీసుకుని తుఫాన్‌లో ఎడారిని దూసుకు వచ్చినవాడు. ఆయన స్థితి ఈ రోజు యిలా ఉంది. ఒంటరిగా ఈ యింట్లో బోనులో పెట్టిన మృగంలా బందీ అయి రోజులు గడుపు తున్నారు. ఎడారి ఆకాశాన్ని రంగులతో నింపి సూర్యుడు అస్తమించే దృశ్యాన్ని

---

* కవిసమ్మేళనానికి ఆహ్వానితుడైన మంత్రిగారు కవిత్వధోరణిలో ప్రసంగించారు: 'మహా కవులారా! మీరు యింతయిదిగా కూర్చుంటే మా వూళ్ళో పొలాలగట్లు వరి కంకులు, బీరువాల్లో వుండే బ్లాక్ మనీ, యింకా చెప్పాలంటే అతి మెత్తగా గుండె ల్లోకి దిగే బాకు మొనలు... ...."

రణగొణధ్వని బయలుదేరడంతో తారుమారయ్యాడు మంత్రిగారు. లేని ఉద్రే కాన్ని తెచ్చుకొని, 'ఇది ప్రజాస్వామ్యం. అంతా కలిసి కట్టుగావుండాలి. నేటి మన అసెంబ్లీలా కాదు. మీ రంతా నా ప్రతిపాదన ఆమోదించి నాకు ఓటు వేయండి' అని కూలబడ్డాడు.

—అనుపమ

చూసి సిరాజ్ అనుకుంటాడు. "అలాగ్గా అన్ని రంగులతో సుల్తాన్ సంషేర్ జీవితం సుఖవంతంగా గడిస్తే ఎంత బాగుండి ఉండేది! అంత పెద్ద సుల్తాన్ చీకట్లో బాధతో కొట్టుకోడం ఏం బాగుంటుంది? ఆయన యిలాగా ఉండవల్సిందా?"

భయంకరమైన ఆ మనిషి కళ్ళ ముందు అదే సమయంలో ఓ భయంకరమయిన దృశ్యం కదులుతోంది. ఒంటెల వీపుల మీద రత్నరాసులు, ధనం, వజ్ర వైఢూర్యాలతో నిండిన బరువైన సంచులు వేసి యాత్రికులు దళా లు-దళాలుగా వెళ్తున్నారు. సరిగ్గా ఆ సమయానికి దిగంతాల్ని ధూళి మేఘాల్తో నింపుతూ చేదూయిన్ బందిపోటు దొంగలు దూసుకు వచ్చేరు. ఇంకేముంది? కొట్లాట, నరహత్య. కాగడా కాంతుల్లో మనుషుల రక్తం ప్రవాహంలా పారింది. తను ఆ చేదూయిన్ బందిపోటు దొంగల సర్దారు! తనేమన్నా సుల్తాన్ సంషేరా?! మనిషి తాజానెత్తురు రుచి చూడాలని వాడి ప్రాణం కొట్టుకొంటోంది. వాడికి పిచ్చెక్కుతోంది. పిచ్చివాడిలా మనుషుల్ని చంపుతున్నాడు. ఇంతలో హఠాత్తుగా ఎక్కణ్ణించో సర్కారు గుర్రపు దండు వచ్చి పడ్డది. గుండెల మీద గండు దెబ్బ తగిలింది. గుండెని అదిరి [illegible] పట్టుపడిపోతావన్న భయంతో [illegible] తాను పారిపోయి [illegible] తర్వాత? తర్వాత!" ఆ భయంకరమైన [illegible] మొహం [illegible]మయి పోయింది. హతాశుడై పోయేడు. పిడికిళ్లు బిగుసుకు పోయేయి. వాడి ఒంట్లో చేదూయిన్ నెత్తురు ప్రవహిస్తోంది. వాడు సర్కారు గుర్రపు దండు భయంతో చీకటింట్లో ఎలకలా రోజులు గడుపుతూన్నాడు! ఎంత కష్టం!

హఠాత్తుగా భయంకరమైన ఛీత్కారం చేసి వాడు నేలమీద దొర్లి పడ్డాడు. ఆ ఛీత్కారంతో సిరాజ్ ఆలోచనలు ఆగిపోయేయి

సాయంత్రం గడిచేక ఆ మనిషి పేలా పనలోకి దిగేడు. పేలావనలో చాలా సంగతులు దొర్లేయి, మనుషుల హత్యలు! దోపిడీలు, దోచుకోడాలు, కొట్లాటలు - అన్నీ భయం కలిగించే కథలు భయంతో సిరాజ్‌కి వణుకు పుట్టింది ఈయనా సుల్తాన్ సంషేర్! అయినా సిరాజ్‌కి ఆయనని చూస్తే అయిష్టత కలగలేదు. అంత క్రూరంగా ఉండబట్టే ఆయన దిగ్విజయం చెయ్యగలిగేరు! మెత్తటి గుండె అయితే ఎవరన్నా సుల్తాన్ సంషేర్ అవగలరా?

రాత్రి చాలా గడిచింది ఆ మనిషి నిద్ర పోయేడు. సిరాజ్ [illegible]ల్లోంచి బైటికి వచ్చేడు. రాజధాని వేపు నడక సాగించేడు. రెండు గంటల దూరం!

[illegible]

''ఖలీఫా యింతవరకూ మెళకువగా ఉంటారా సిరాజ్‌బాబూ! ఆయన గుర్రు పెట్టి నిద్ర పోతున్నారు. ఆయన్ని నిద్ర లేపడమే! అయ్యో బాబోయ్! మాకందరికీ భయమే :....'' కొత్వాలు నవ్వుతూ చెప్పేడు.

''ఖలీఫాను ఎందుకు లేపరు? బోధపరిస్తే ఆయనే లేస్తారు, ముఖ్యమైన పని మీద వచ్చేను. ఖలీఫా నాకెలాగో పారితోషికం యిస్తారు. మీకూ ఏమన్నా యిస్తారు....'' అన్నాడు సిరాజ్.

''ఆ సంగతేమిటో నాకు చెబితే చాలదూ! నాతో చెప్పు. ఖలీఫాని [illegible] నిక్కర్లేదు'' అన్నాడు కొత్వాలు.

సిరాజ్ ముద్ర చూపించేడు.

''అరే అలాగైతే, పద'' అని కొత్వాలు [illegible] సిరాజ్‌ని [illegible].

ఖలీఫా [illegible] లేచేరు. ''[illegible] కొత్వాల్! ఇంత రాత్రివేళ [illegible] వచ్చి [illegible]'' అన్నారు.

[illegible] కొత్వాలు గుండె దడదడ [illegible]. [illegible] ''[illegible]! [illegible] సిరాజ్ [illegible] చెప్తున్నారు. [illegible] వినండి'' అన్నాడు.

ఖలీఫా మొహం విసుగ్గా పెట్టేరు ... అయినా ఆయనకి కుతూహలమూ కలిగింది. సిరాజ్ మోకాళ్ళమీద పడి ఆయనకి సలాం చేసేడు.

''జహాపనా! సుల్తాన్ సంషేర్ మన లోకానికి వచ్చేరు. ఆయన కొత్త దేశం భూకంపంలో ముక్క - ముక్కలై పోయింది. నా యింట్లో ఆయనకి చాలా కష్టం కలుగుతోంది. ఓ రాజ్యం ఆయనకి గాని యిచ్చేరా సుల్తాన్ సంషేర్ సుఖంగా స్వతంత్రంగా ఉంటారు.''


ఖలీఫా గదిలో నిశ్శబ్దం ఆవరించింది. ఖలీఫా కొత్వాల్ వేపు చూసేరు.

''అయితే సిరాజ్ సాహెబ్ ఆ మనిషి మంచి యౌవనంలో ఉన్నాడు కదూ! గుండెల మీద గుంపు [illegible] ఉందా?'' కొత్వాల్ సిరాజ్‌ని అడిగేడు.

''ఆఁ....'' అన్నాడు సిరాజ్.

''అహా అయితే జహాపనా! ఈసారింక అల్లాఉద్దీన్ బేగం[illegible] మన కంట్లో మారి పిల్లి తప్పించుకు పో[illegible]! చూస్తూ ఉండండి!'' అని కొత్వాలు [illegible]తో పకపక అవతలికి వెళ్ళిపోయేడు.

అల్లాఉద్దీన్ బేగం[illegible] [illegible] పట్టుకుపోయేడు. [illegible] [illegible] చెవులు నొక్కుకుని వాడు తనకి విపత్తు [illegible]. గోడ బద్దలు కొట్టి పారిపోదామనుకున్నాడు. రాతి గోడ పగల లేదు, పిచ్చివాడిలా కిటికీ నాలుగు వైపుల చూసేడు. కిటికీ గజాలు రక్తంతో నిండిపోయేయి. కాని వంగలేదు. నేలని



కాళ్ళతో తన్ని దెబ్బ తిన్న [illegible] భయంతోనూ క్రోధంతోనూ గట్టిగా ఛీత్కారం చేసేడు. తర్వాత యిల్లు దద్దరిల్లేటట్టు 'హాఁ....హాఁ!' అని గట్టిగా నవ్వేడు.

"సుల్తాన్ సంషేర్! సుల్తాన్ సంషేర్! ఏదీ నీ గుర్రపు దండు? ఏదీ నీ దర్బారు కవి సిరాజ్?"

సరిగ్గా ఆ సమయానికి [illegible] గ్గొట్టి [illegible] తీసుకొని [illegible] కొచ్చేడు. వాళ్ళతోపాటు సిరాజ్ వచ్చేడు.

సిరాజ్‌ని చూసి ఒక క్షణం వాడు సిపాయిల మాట, తన మాట మరిచిపోయేడు. వాడి కళ్ళ ముందు కొత్త దేశపు కల కనిపించింది. మరుక్షణంలో పిస్తోలుతో తన గుండెనే పేల్చుకున్నాడు.

వాడి మీదకి పిచ్చివాడిలా ఉరికేడు సిరాజ్:

"సుల్తాన్ సంషేర్! ఏమిటిది? నిన్ను నువ్వే పిస్తోలుతో పేల్చుకున్నావా?"


"[illegible] కొత్త దేశానికి వెళ్ళాక [illegible] అర్హుడికావు, తెలివైన [illegible] బాబూ! నేను [illegible] కున్నాను." [illegible] అల్లావుద్దీన్ జమాయిదార్ [illegible].

• "నా [illegible] పెట్టాలను కుంటున్నాను" అని [illegible] పిస్తోలు [illegible]

"[illegible] సిరాజ్! [illegible] చెప్తున్నావ్? పిచ్చివాడా! వాడు సుల్తాన్ సంషేర్ కాదు. అల్లావుద్దీన్ జమాయిదార్. బందిపోటు దొంగల నాయకుడు. వాడి మాట వినకు" అంటూ కొత్వాలు 'ఆఁ....ఆఁ' అని సిరాజ్ చెయ్యి పట్టుకుని ఆపేలోగా సిరాజ్ పిస్తోలుతో తన గుండె పేల్చేసుకున్నాడు.

# స్వర్గంలో అర్ధరాత్రి సూర్యదర్శనం

డాక్టర్. మహీధర నళినీమోహన్‌రావు



కిటికీతలుపులు తెరవకు. దోమలు లోపలికి వచ్చేస్తాయి! అని నన్ను హెచ్చరించాడు బెంగ్ట్.

"మరి ఎలాగ? ఉక్క పోస్తోంది కదా."

"ఈ తీగల చట్రం కిటికీకి బిగించాక తెరుచుకుందాం."

"ఇదెక్కడి ఊరయ్యా! ఇన్నిదోమలు ఆఖరికి మా బెజవాడలో కూడా చూడ లేదు. దీనివి 'కిరూనా' అనడం కన్నా మాత్రం 30 వేలకి లోపు. ఊరు ఇనప గనులకి ప్రసిద్ధి. కాని మే మిక్కడికి వచ్చినది ఇనప గనులకోసం మాత్రం కాదు. యూరప్ అంతలోకీ పెద్ద "రాకెట్ రేంజి" ఇక్కడఉంది. సుమారు ఏడు నెలలుగా శ్రమించి మేము తయారు చేసిన "రాకెట్ పేలోడ్" తీసుకొని, ఇక్కడినుంచి పైకి ఎగురవేయడానికి వచ్చాం మేము ముగ్గురమూనూ.

వేసవిలో ఈ ప్రాంత మంతటా దోమలు అన్నీఇన్నీ కాదు. చెట్లల్లో,

---

ప్రపంచంలోని వింతల్లో అర్ధరాత్రి సూర్యదర్శనం
మనకు వింత కావచ్చు.
స్వీడన్‌లోని దోమలకు మాత్రం అతి సాధారణం.

---

"మిగూనా" అని పిలిస్తే బాగుండేలా ఉంది" అన్నాను.

"మీగ్" అంటే స్వీడిష్ భాషలో దోమ అని అర్థం.

కిరూనా అనే పట్టణం స్వీడన్‌లో బాగా ఉత్తరాన ఆర్కిటిక్ వృత్తంలో ఉంది. ఆ దేశంలో ఇదే ఆఖరిపట్టణం. ప్రపంచంలో కెల్లా ఇదే పెద్ద పట్టణమని గర్వంగా చెప్పుకుంటారు స్వీడ్సు. నిజమే, వైశాల్యంలో పెద్దదే. మైలుకో ఇల్లు చొప్పున 60 మైళ్ళవరకూ ఈ పట్టణం విస్తరించి ఉంది. జనాభా చూడబోతే షట్టల్లో, వీధుల్లో, వాకిళ్ళలో ఎక్కడా ఖాళీ లేకుండా కోటానుకోట్ల దోమలు. కందిరీగలంతేసి ఈగలూనూ. వీధిలో వెడుతూ పరాగ్గా ఆవలిస్తే పాతికదోమలు నోట్లో దూరతాయి (పేగులు లెక్క పెట్టడానికి కావచ్చు) దుకాణాలలో రకరకాల క్రీములు, ఆరకులు అమ్ముతారు. వాటిని మొహానికీ, చేతులకూ రాసుకుంటే ఆ ఘాటుకి ఓ అరగంటదాకా దోమలు దగ్గరకు రాలేక ఓ అరగజం దూరంలో నృత్యంచేస్తూ ఉంటాయి కసిగా. చేతా తలమీద ముసుగులా తగిలించుకోడానికి

దోమతెర బురఖాలు అమ్ముతారు. ఈ బురఖా నాకు బాగా నచ్చింది. ఇవి ఏవీ లేకుండా ఒకేస్థలంలో ఒక్క అరనిమిషం కూడా నిలువబడలేము. ఈ విషయంలో ముందుగానే స్వీడిష్ స్నేహితులు నన్ను హెచ్చరించారు. మరికొందరు ఈ దోమలు చాలా మంచివనీ, కుట్టినా జబ్బుచెయ్యదనే వాటి తరపున వకాల్తా పుచ్చుకుని నాకు హామీ ఇచ్చారుగానీ నమ్మకం చాలక ఈ బురఖా నెత్తికి తగిలించుకుంటున్నాను బయటికి వెళ్ళవలసినప్పుడల్లా.

అది జూలై నెల మొదటివారం. రకరకాల దేశాలనుంచి సైంటిస్టులు తమ తమ "పేలోడ్సు" తీసుకుని వచ్చారు ఒకేరాత్రి వరసగా ఏడు రాకెట్లు పేలుతాయి. మాది రెండవది.

"రాల్ఫ్! మీ దేశంలో దేవతలు చాలా మంది ఉన్నారు అన్నావు కదూ?" అన్నాడు హెరాల్డ్.

"దాదాపు మూడుకోట్లు. ఎప్పుడూ అదే సంఖ్య" అన్నాను.

"అదేమీ? జనాబా పెరగదా?" అన్నాడు బెంగ్త్.

"మనం ఈనాడు కనిపెట్టిన ఫామిలీ ప్లానింగ్ వాళ్ళకి ఏనాడో తెలుసు."

"వాళ్ళల్లో నీకు నచ్చిన ఒక దేవత పేరు చెప్పు పేరు అందంగాఉండాలి."

"ఏమిటి కథ?"

"మన రాకెట్టుకి దానిపేరు పెడదాం"

"వలకడానికి కఠినంగా ఉండకూడదు సుమా?" అని హెచ్చరించాడు బెంగ్త్.

నా నోటికి ఊర్వశి అనే పేరుతోచింది.

"ఆ దేవత ఎగురుతుందా?" అన్నాడు హెరాల్డు.

"బేషూగ్గా ఎగరగలదు. మా దేవతల్లో ఎగరడం చేతకాని వాజమ్మలు ఎవరూ లేరు" అన్నాను.


"ఆమె చాలా అందమైనది. చిల్లర మల్లర దేవుళ్ళ అవసరాలకు ఆదుకునే నాట్యగత్తె." అని ఊర్వశియొక్క కథా కమామీషులు కాస్త వివరించాను.

"దేవతల్లో కూడా వేశ్య ఉంటారా!" ఆశ్చర్యపోయాడు హెరాల్డు.

"ఏమీ, ఎందుకుండకూడదూ? వాళ్ళు చేసుకున్న పాపం ఏమిటి? దేవతల్లో కూడా పెళ్ళి మీద రోతపుట్టినవాళ్ళూ పరాయివాడి పెళ్ళాన్ని ఎత్తుకుపోయిన వాళ్ళూ బోలెడంత మంది" అన్నాను.

"ఇంతకీ ఊర్వశి ఎవరిగర్ల్ ఫ్రెండు అసలు?" బెంగ్త్‌కి మంచి సందేహామే వచ్చింది.

"ప్రస్తుతం ఇంద్రుడి అండలో ఉంటోంది. యజ్ఞంచేసిన సోమయాజులు గారలతోటే. వియత్నాం యుద్ధంలో వీర మరణం చెందిన అమెరికన్ సోల్జర్లతోటే




ఆడపా తడపా దేటింగు జరుపుతూ ఉంటుంది.''

''బేష్, ఆ పేరే మన పేలోడ్‌కి ఖాయం చేద్దాం'' అన్నారు హరాల్డు.

కుంచెని ఇండియన్ ఇంకులో ముంచి పేలోడ్ పైభాగాన పెద్దపెద్ద తెలుగు అక్షరాలతో ''ఊర్వశి'' అని వ్రాశాను. అంతలో బెంగ్టుకి ఒక సందేహం కలిగింది.

''మీ ఊర్వశి నాట్యగత్తె అని కదూ అన్నావు. కొంపతీసి మన రాకెట్టు మార్గమధ్యంలో నాట్యం మొదలుపెట్టదుకదా?''

''నాట్యం అంటే రికార్డు ప్లేయరు గూబలు అదరగొడుతుండగా మీరు చేసే తలాతోకా లేని షేకింగ్ లాంటిది అనుకున్నావా?'' ఊర్వశి చక్రబొంగరంలా తిరుగుతుంది. రాకెట్‌కి స్పిన్ అనేది అవసరమే కదా?'' అన్నాను.

రాత్రి పన్నెండు అయింది. ప్రస్తుతానికి పని కట్టిపెట్టి ఇరవై మైళ్ళ దూరాన ఉన్న మా బసకి బయలుదేరేం. అద్దెకుతీసుకున్న ''వోల్వో'' కారుని ''యూకస్స్యేర్వి'' సరస్సుఒడ్డున ఆపేం కాస్తసేపు. ఆ సరస్సులో నీళ్ళకి బదులు నెత్తురు ఉన్నదా అన్న భ్రమ కలుగుతుంది. ఉత్తర దిక్పర్వతం మీద జేగురు ముద్దలా వేలాడుతున్న సూర్యబింబం ఆ సరో జలంలో ప్రతిఫలించి అలలు కదలికలకి సుతారంగా ఉయ్యాలలూగుతోంది. అంత చిక్కని ఎరుపు రంగులో సూర్యుణ్ణి ఇదివరలో నే నెప్పుడూ

చూడలేదు. అర్ధరాత్రి సూర్యుణ్ణి గురించి వినడమేకాని. చూడడం ఇదే. సూర్యుడు తూర్పు పడమర కొండలను తాకడం ఎరుగుదును గాని ఉత్తరాచలాగ్రాన్ని చుంబించడం నాకు బొత్తిగా అపరిచితం. ఈ వింత చూడడానికి ప్రపంచంలో నలుదిక్కుల నుంచీ వచ్చిన టూరిస్టులు దిగ్భ్రమ చెంది మెల్లిగా తేరుకొని కెమెరాలు క్లిక్కు మనిపిస్తున్నారు.

ఈ సరస్సుకి ఇదేం పేరు?

"ఏర్వ్ అంటే ఫిన్నిష్ భాషలో సరస్సు అని అర్థం" అని వివరించాడు బెంగ్తు.

ఇది స్వీడన్‌లో భాగమే అయినా ఇక్కడ చాలామంది ఫిన్నిష్‌భాష మాట్లాడుతారు. ఇక్కడ భాషావివాదాలు లేవు కాబోలు.

మెలికలు తిరుగుతూ పైన వృక్షాల చిట్టడవిలోంచి వెళుతోంది కొత్తగావేసిన రోడ్డు. అర్ధరాత్రి అయినా ఎర్రనిచిక్కని సూర్యకాంతి చెట్లమీద పడుతోంది, పట్టపగలులాగ వెలుగు. దీపాల అవసరం లేని ఆ బహువేగంగా నడిపిస్తున్నా మా కారు ముచ్చటైన అనుభవంతో బెంగ్తు. ఎదురుగా "రెయిన్‌డీర్" దుముకు రోడ్డు దాటిపోయె. దాదాపు కారు అంటే భయం ఉన్నట్లుగా లేదు. తాపీగా నడిచి వెళుతున్నాయి.

"వాటిని చంపితే 250 క్రౌనులు జుల్మానా ఇచ్చుకోవాలి" అన్నాడు బెంగ్తు వాటికేసి చూస్తున్న నాతో.

అవి నేను ఊహించుకున్నంత అందంగా లేవు. వాటిబొచ్చు నున్నగా మెత్తగా మెరుస్తూ లేదు. వెంట్రుకలు ఊడిపోతున్న పాత బ్రష్షులాగే వెలిసిపోయినట్లు బూడిద తెలుపురంగులు కలిసి పళ్ళికలలాగ కనిపిస్తోంది. కొమ్ములమీద వెల్వెట్టులాంటి నూనూగు చర్మం మాసి ఉంది నల్లగా. ఆడ లేళ్ళకికూడా కొమ్ములున్నాయి.

"ఈ లేళ్ళు చాలా అందంగా ఉంటాయనుకున్నాను. వీటిచర్మం ఇలా ఉందేమిటి?" అన్నాను.

"వేసవిలో ఇలాగే ఉంటాయి. శీతాకాలంలో అయితే మెత్తటి దట్టమైన ముదురు గోధుమవన్నె బొచ్చుతో చాలా అందంగా ఉంటాయి" అన్నాడు బెంగ్తు.

వాటిబొచ్చు రంగు చుట్టు పక్కల రాళ్ళరంగుతో కలిసిపోయిఉంది. అవి కదలకుండా నిలుచుంటే వాటిని పట్టుపడ గమనించలేం. వాటికి ఆ రక్షణ ప్రకృతి కల్పించింది.

అవి అడవిలో స్వేచ్ఛగా తిరుగుతున్నవి కావు. వాటిని "లాప్స్" పెంచుకుంటారు. పెంపుడు జంతువులలో వాటికి యజమాను గుర్తులువేసి. పూర్వం లాప్సుకి అవే జీవనం. వాటి పాలు తాగడం, మాంసం తినడం, చర్మాలు కప్పుకోవడం, ఇళ్ళుకట్టుకోవడం

కొమ్ములు అలంకరించుకోవడం. మంచు మీద జారుడుబళ్ళకి వాటినికట్టి లాగించడం వగైరా అన్నింటికీ అవే.

"అన్నట్లు వాళ్ళని లాప్స్ అనకూడదు. అది చెడ్డమాట. అలా పిలిస్తే వాళ్ళకి కోపం వస్తుంది. వాళ్ళని సామె అనీ వాళ్ళ భాషని సామీ అని పిలవాలి" అన్నాడు హెరాల్డు.

రాత్రి పన్నెండు దాటేక సూర్యబింబం పైకి తూర్పుగా లేవడం మొదలుపెట్టింది. సూర్యాస్తమానం కానేలేదు. చీకటిపడనే లేదు. అసలు రాత్రేమిటి? అంతా పగలే.

(జూన్ 21 వ తేదీ ప్రాంతాల ఆర్కిటిక్ వృత్తందగ్గర విలుచున్నవారికి సూర్య బింబం బొమ్మలో విధంగా కనిపిస్తుంది.)

జనవరి మొదటివారంలో ఇక్కడికి వస్తే మరో చిత్రం కనిపిస్తుంది. సూర్య బింబం దిక్చక్రానికి దిగువన కనబడకుండా వుండి, పైకి రావాలా వద్దా అని తటపటాయిస్తున్నట్లు కొన్నాళ్ళుండి, ఆతరువాత క్రమంగా పైకివచ్చి కనపడుతుంది. ఈ తటపటాయింపు కొన్నివారాల పాటు సాగుతుంది. దక్షిణాన వెలుగు కనిపిస్తుంది. ఉషస్సేకాని సూర్యోదయం

కాదు. కొన్నిగంటల తరువాత ఆ వెలుగు మాసిపోయి చీకటి అలముకుంటుంది. తరువాత మళ్లీ 24 గంటల తరవాత దక్షిణాకాశం తమళ్ళు వెలుగు కనిపి స్తుంది మళ్లీ చీకటి. మళ్ళీ ఉషస్సు. మళ్ల చీకటి. మళ్లీ ఉషస్సు. అంతే కాని. సూర్యదర్శనం మాత్రం కాదు. సరిగా ఇటువంటి చిత్రాన్నే బాలగంగాధర తిలక్ గారు (ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ వేదాస్) అనే తమ పరిశోధన గ్రంథంలో ఋగ్ వేద సంహితనుంచి ఎత్తి చూపించారు.

"సముద్ర తరంగాలలాగ పంథొమ్మిది ఉషస్సులు ఒకదానితర్వాత ఒకటిగా వచ్చి వెళ్ళిపోయాయి. ఇంకా సూర్యుడు కని పించ దేమి!" అని ఆ వేదమంత్రానికి అర్థమట!

చాలా చిత్రంగా ఉందే! ఉషస్సులు ఒకదాని వెనుక ఒకటిగా పంథొమ్మిది వచ్చి వెళ్ళిపోవడ మేమిటి? ఉషస్సు తరు వాత సూర్యోదయం అయి తీరుతుంది మన అనుభవంలో. ఉషస్సు తరువాత సూర్యుడు ఉదయించకుండా మరోఉషస్సు రావడం మనం ఎరగం. సముద్రతరం గాల లాగ వచ్చినట్లే వచ్చి వెనక్కి జారు కున్నాయని ఉపమానం! ఒడ్డున సము ద్రపు కెరటాలు నురుగుతో తెల్లగా ఉంటాయి ఉషఃకాలాకాశంలాగ. కెరటం ఒడ్డుమీదికి కొంతదాకా వచ్చి వెనక్కి వెళ్ళిపోతుందే కాని చెలియలి కట్టను దాటదు

వేదాలకు వ్యాఖ్యానం వ్రాసిన విద్యా రణ్యులవంటి ఉద్దండ పండితుడుకూడా ఈ వేదమంత్రం ఎలా అన్వయించాలో అర్థంకాక. వేదాంతపరమైన నిగూఢార్థం ఉందని భ్రమించి ఏకాక్షర నిఘంటువులు తిరగదోడి గజిబిజి చేశేశారని తిలక్కు గారు వ్రాశారు. ఈ దేశంలో ఆ ఋక్కు అరటిపండులా విడిపోయి నా మనస్సుకి అనిర్వచనీయమైన ఆనందాన్ని కలిగిం చింది.

రాత్రి రెండు గంటలకి బసకి చేరు కున్నాం.

"రేపు బోలెడంత పని ఉంది. తెల్లార కట్టే లేవాలి. గుడ్ నైట్!" అన్నాడు హరాలు.

తెల్లవారకట్ట. రాత్రి అనే మాటలకి ఇక్కడ అర్థంలేదు. అసలు చీకటిపడితే కదా తెల్లవారడానికి? ఇది రాత్రా? పగలా? గడియారంలో ముళ్ళని చూసి. రాత్రి కాబోలు అనుకుని నిద్రపోవాలి.

కిటికీలోంచి బోలెడంత వెలుగు దళ సరిపాటి నల్లని తెర కిందికిలాగి. పడు కున్నాను. మళ్ళీ మరోసారి లేచి వెళ్ళి. సూర్యుణ్ని కొత్తగా చూస్తున్నట్లు చూచి వచ్చి నిద్ర కుపక్రమించాను. •

# ప్రముఖ రచయితల వింత అలవాట్లు

పెద్ద పేరు పొందిన హేమా హేమి రచయితలు కూడా ఏదో ఒక అలవాటుకు బానిసలే!

తుడుపు పడితే రవీంద్రనాథ టాగోర్‌కు మరి కలం నడిచేసి కాదు. ఆ తుడుపును రంగు పెన్సిల్‌తో ఏదైనా ఒక బొమ్మ కిందికి మార్చివేసేవాడు.

చేతిలోని చివరి దమ్మిడీ కూడా చెల్లిపోవాలి. బాకీలు మోపుకావాలి, అప్పుల వాళ్ళు వెంటదరమాలి—అప్పుడుగాని డాస్టవస్కీకి వ్రాయడానికి వేడి పుట్టేది కాదు.

రత్నకంబళాలతో, చక్కని చిత్ర పటాలతో, ఉత్తమ గ్రంథసంచయంతో, సుగంధ పుష్పాలతో అలంకరించిన గదిలో ఏకాంతంగా కూర్చుంటేనే తప్ప 'షెకవ్'కు కథ నడిచేది కాదు.

రాత్రి పన్నెండు దాటిన తర్వాత కాని 'మాక్సిం గోర్కీ'కి వ్రాత నడిచేది కాదు.

సిగరెట్ లేకపోతే టాల్‌స్టాయ్‌కి రచన సాగేది కాదు.

ఒక్కొక్క మాటను పదిసార్లు పైకి చూసుకుని, అది చెవికి ఇంపుగా ఉన్నదో లేదో నిర్ణయించుకోవడమే కాకుండా, దాన్ని బ్లాక్ బోర్డుమీద సీమ సున్నంతో వ్రాసి కంటికి సొంపుగా వున్నదో లేదో తేల్చుకున్న మీదటగాని 'ఫ్లోబేర్'కు అపై మాట తోచేది కాదు.

మనసుకు పుల్లాసాన్ని కలిగించే సుగంధ పరిమళాల మధ్య కాని 'సోమర్ సెట్ మామ్'కు కలం సాగేది కాదు.

—అంగర కృష్ణారావు, విశాఖపట్నం.

# పెద్ద కథ



అమ్మకు తొలి చూలు బిడ్డను. కాని—

అమ్మ బాలింత జాడ్యం పుట్టి నా మూడో మాసంలోనే నన్ను విడిచి పోయింది. నాన్న ఎలిమెంటరీ స్కూల్ మాస్టరు. మాస్టరు గిరి తప్ప మరో ఆధారం లేని పేద వాడు. ఒంటరి వాడు. ఆడ దిక్కు లేని అతడు నన్ను ఏడాది పాటు పెంచేటప్పటికి నానా అవస్థా పడ్డాడు. ఇరుగు పొరుగులు ఒకటి రెండు రోజులు సాయపడ గలరు. ఎల్లకాలం ఎవరు చేస్తారు? "పెళ్ళి చేసుకో బాపనయ్యా" అంటూ సలహా ఇచ్చారు. ప్రథమ కళత్రం మీద ఎంత ప్రేమాభిమానాలు ఉన్నా అవసరాన్ని గమనించక తప్పింది కాదు నాన్నకు. సంతాన కుచేలుడైన మరో బతకలేని బడిపంతులు కూతురే నాకు పిన్నిగా వచ్చింది.

సీరియల్

## పోల్కంపల్లి శాంతాదేవి

"పిన్ని తరువాత చాలా మంది తమ్ముళ్ళూ, చెల్లెళ్లూ ఉన్నారట. పిల్లలకు లాల పోయడం లాలించడం పాలు పట్టించడం ఎత్తడం దించడం అన్నీ పుట్టింటనే అబ్బాయి ఆవిడకు. పిల్లలను ఎత్తిఎత్తి రొండి కాయకాచి పోయిందట మా యింటికి వచ్చేటప్పటికే. అందుకే చాలా సహజంగా, నిస్సంకోచంగా తన స్వంత చెల్లెలిని చూచుకొన్నంత ముద్దుగా అపురూపంగా చూచుకొనేది పిన్ని నన్ను. కాని ఆత్మీయుల నుండి ప్రేమాభిమానాలు తనివితీరా పొందే అదృష్టమే నాకు ఉంటే అమ్మ ఒడికి దూరమయ్యే దాన్ని కాదు. మా యింటికి వచ్చిన ఏడాది లోపలే తను పండంటి పాపను ఎత్తడంతో నా మీద శ్రద్ధ తగ్గిపోయింది పిన్నికి." ఆగింది సావిత్రి.

"అక్కడనుండి కష్టాలు మొదలయ్యాయేమో నీకు?" సానుభూతి వ్యక్తపరిచాడు హరనాధ్.

"ఆఁ....అవి కావాలని పెట్టిన కష్టాలనడం తప్పేమో. పిన్నిది ఏటా కాన్పు. కాపరానికి వచ్చిన పదేళ్ళలో అష్టమ సంతానాన్ని పొందింది. పెరిగి పోయిన సంసారం. నాన్నకు వచ్చే చాలీ చాలని జీతంతో కడుపు నిండిన తిండి. ఏటా కాన్పులతో పూర్తిగా నీరసించి పోయింది పిన్ని. పిల్లలు జబ్బులు ఏడుపులు ఎడతెగని పని. దరిద్రం. చికాకు. అలాంటి వాతావరణంలో నాకు సుఖమయ జీవితం కల్పింపబడలేదని వాపోవడం తెలివి తక్కువేమో. అక్కడికే పిన్ని వాపోయేది, నా తల మీద చెయ్యేసి బొట బొటా కన్నీరు కార్చేస్తూ. 'మీ అమ్మ ఉంటే నువ్విలా అయ్యేదానివి కావేమో సత్తీ! ఎంచక్కా అందరి పిల్లల్లా చదువుకొంటూ....హుఁ! నా అదృష్టమే చిన్నది. దానికి నేనేం చేస్తాను? నా కడుపున పుట్టినా యింతకంటే చేసేదాన్ని కాదు. నీ చెల్లెలు పరిమళను చూడు! పిల్లలను ఎత్తి ఎత్తి దాని రొండికాయ కాచిపాయింది....నీకు మారుటి తల్లిగా వచ్చి నీకుండే సుఖం కూడా తుడిచి పెట్టాను. నన్ను క్షమించు, సత్తీ!"

"అందుకే నేనంత బాధ పడేదాన్ని కాదు ఆ జీవితానికి, నాన్న కూడా నా

కోసం ప్రత్యేకంగా చేయగలిగింది లేదు ఏ అపరాత్రిలోనో లేచి నా తలమీద చెయి వేసి నిశ్శబ్దంగా రోదించడం తప్ప ఎన్నో సార్లు అలాంటి దృశ్యం నా కంట బడింది.


"పిల్లలతో చేసుకోలేని పిన్నికి సాయంగా బడి మానవలసి వచ్చినా నాన్నకు కొంచెం మనసు స్థిమితంగా, శాంతంగా ఉన్నప్పుడు పిలిచి దగ్గర కూర్చోబెట్టుకుని భారత భాగవతాలలో ఏదో పద్యం రాగయుక్తంగా ఎత్తుకొని దాని సందర్భం ఆ ఘట్టం ఎంతో చక్కగా వివరించి చెప్పేవాడు. ఎన్నో పురాణ ధర్మాలు వినిపించేవాడు. బాగా ఎండిన నేల వాన చినుకు పడుతూనే పీల్చి వేసు కొన్నట్టుగా జిజ్ఞాసతో అలమటించి పోయే నాకు ఏది విన్నా ఒక్కొక్కసారికి ఒంట బట్టి పోయేది. ఎంత పేదపిల్లనైనా నలుగురిలో మంచి అనిపించుకొనేలా నడుచుకోగలుగు తున్నానంటే మా నాన్న పెట్టిన జ్ఞాన భిక్షే."

"అంత పేదరికంలోనూ నువ్వొక విలక్షణమైన యువతిగా రూపొందావంటే నిన్ను పెంచిన మీ పిన్ని కూడా కొంత మట్టుకు సంస్కారవంతురాలే అనిపి స్తుంది."

"ఆఁ ..తనూ పేదరికంలో పుట్టి పేదరికంలో బ్రతుకు ఈడ్చిన మనిషి అందరిలో ప్రవహించేది ఎర్రటి రక్తమే ఉండేది ఒకటే కండ కదా కులమేమిటి మతమేమిటీ అనుకొంటాం గాని కొంత సంస్కృతీ సంస్కారయుత భావాలు జన్మతః వసాయనుకొంటాను నా అనుభ వాన్ని బట్టి. కట్టు గుడ్డతో తపస్సు చేసిన రోజులున్నాయి, ఒంటిపూట భోజనంతో డొక్క కట్టిన రోజులున్నాయి. ఇంట్లో ఎంత దుర్భరమైన రోజులున్నా చెరగని కుంకుమతో, మాయని గుడ్డతో బ్రాహ్మ ణ్యం ఉట్టిపడుతూ ఉండేది పిన్ని, ఇరుగు పొరుగులో మాట్లాడేది రెండుమాటలైనా మృదువుగా ఎదుటి మనిషిని నొప్పించ కుండా మాట్లాడగలగేది. అంతటి దారి ద్ర్యంలోనూ కుటుంబ మర్యాదను కాపా డుకో గలిగిందంటే ఆ శక్తి ఆవిడ రక్తంలోనే ఉండాలి."

"మీ నాన్న ఉన్నాడా ఇప్పుడు? పెన్షన్ తీసుకున్నాడేమో బహుశః" కరక్టేనా అన్నట్టు చూచాడు.

"ప్రభుత్వం ఇవ్వలేదు పెన్షన్. భగ వంతు డిచ్చాడు తన ఇరవయ్యోఏటమండి బరువు బాధ్యతలనే కాడి మెడమీదికి ఎత్తుకొని నీరసించి నడవలేకపోతే కండ కరిగిఎండిపోయిన చర్మంక్రింద హృదయ విదారకంగా అగుపడేగూడలమీద ఇల్లాలు పిల్లలు అనే ముల్లుగర్రలు పొడిచి పొడిచి హెచ్చరిస్తూంటే ఈడ్వలేక ఈడిగలబడు తూన్న ఆయన కష్టాలకు కనికరించి తలుగు తప్పించి కాడి దించాడు భగవం తుడు, రెండేళ్ళయింది ఆయన పోయి."




"మితిమీరి ఉంటాయి మీ కష్టాలప్పటి నుండి."

"అంత మితిమీరలేదు. మా పిన్ని పుట్టింటివాళ్ళు కొంచెం మెరుగుపడ్డారు ఈ మధ్య నాన్న పోయాక వాళ్ళసాయం అడపాదడపా అందుతూ వచ్చింది. మా పెద్ద తమ్ముడిని తీసుకుపోయి ఏదో పని నేర్పుతున్నాడు కూడా మా పిన్ని అన్న గారు. స్నేహి భరించుకుపోయే మనిషి ఉండగా తెలియని బరువు బాధ్యతలు ఆయన పోయాక ఎవరివి వారు గుర్తుచేసు కొన్నారు, సంసారం అంతా బజారున పడకుండా సాగిపోతుంటే మా పిన్ని అన్నగారు ఓ సంబంధం తెచ్చాడు నాకు. "నాకు బొత్తిగా సమ్మతంలేని సంబంధం ప్రథమ కళత్రం తన జ్ఞాపకార్థం ఇద్దరు పిల్లల్ని మిగిల్చిపోయింది, వయసంత మీరిపోకపోయినా చాలీచాలని జీత గాడు. నా అయిష్టత గమనించింది పిన్ని.'ఒప్పు కోకపోతే ఎలానేస్త్రీ? రెండో సంబంధ మని నాకూ మనస్సు కొట్టుకుంటూనే ఉందనుకో. కాని మీ నాన్నకు నేను రెండో సంబంధమని ఎప్పుడూ జ్ఞాపకం వచ్చేది కాదు నాకు. రానురాను అన్నీ మామూలుగా సర్దుకుపోతాయి జీవితంలో. అదీ నా అనుభవం. ఇంతకంటే మంచి సంబంధం నీ పేదపిన్ని ఎక్కడి నుండి తెస్తుంది చెప్పు?"

"ఇప్పుడు నాకు పెళ్ళికాకుంటే నేం? నా తమ్ముళ్ళకూ. నా చెల్లెళ్ళకూ చేసు

కొంటూ ఇక్కడ ఇలా ఉండనీ పిన్నీ!'' ఏడిచాను, పిన్నిపాదాలు చుట్టేసి.

''పిన్ని పాదాలు కర్కశంగా అంది: 'ఎదిగిన పిల్లవు పెళ్ళి పెటాకులులేకుండా ఉండిపోతా నంటావా! నీకు హాయిగా ఉంటుందేమో గాని లోకులు విసిరే రాళ్ళదెబ్బలకు మీ నాన్న తల అడ్డంగా కూడా లేదు. అన్ని రాళ్లదెబ్బలకు తట్టు కొనే శక్తి నా తలకు లేదు, ఆ రాళ్ళవర్షం నుంచి ఈ మారుటమ్మ తలను కాపాడు దయచేసి' వలవలాఏడుస్తూ అక్కడినుండి పారిపోతూ. 'ఇష్టం లేకపోతే అంత బల వంతం చేయనులే. అయితే ఆ సంబంధం తప్పిపోనీయను. నా బిడ్డ పరిమళకు నిశ్చయం చేయమని చెబుతాను' అంది నా బిడ్డ అని ఒత్తి చెప్పడంలో నువ్వు కావన్న సంగతి మొదటిసారిగా గుర్తుచేసి నట్టు అనిపించింది.

''ఒప్పుకోనూ లేను ఒప్పుకోకుండా ఉండి ఆమె ఎదుట నిర్భయంగా నిస్సం కోచంగా తిరగనూలేను. ఒక రాత్రంతా ఆలోచించిన మీదట తోచిన పరిష్కార మార్గం ఒక్కటే- ఇంట్లోనుండి పారి పోవడం! గమ్యం నిర్ణయించుకోకుండా రైలెక్కిన నాకు దైవంలా తటస్థపడింది రాజమ్మగారు. పెద్ద వయసులో పడినమనిషి. వయసు ఇచ్చిన పెద్దరికంతో తన కేమీ అడ్డు లేదన్నట్టుగా 'ఏ ఊరమ్మాయ్! పెళ్ళయిందా? ఎక్కడికి వెడుతున్నా' వంటూ అడుగుతూంటే ఏవో అబద్ధాలతో తప్పించుకొంటున్నాను. ఎదురు బెర్తుమీద ఉన్న బామ్మ ఏదో అడిగితే రాజమ్మగారు తన సంగతి చెబుతూంది. ''ఉమాపతి రావుగారిని-దొరలు లెండి, వాళ్ళ ఇంట్లో నా ఇరవయ్యో ఏటనుండి వంటమనిషిగా ఉంటున్నాను. వయసు వస్తూందా? పోతూందా! ఏ ఏటి కా యేడు ఓపిక తగ్గి పోతూంది నాకు మరో మనిషిని చూచు కొమ్మని అయిదేళ్ళనుండి చెబుతున్నాను. ఉహుం. నన్నే పట్టుకు వేలాడుతున్నారు. నన్ను విడిస్తే నాలా కలిసిపోయే మనిషి నమ్మకమైన మనిషి దొరుకుతుందో లేదో నని వాళ్ళభయం. ఏం చేసేది! నా కో కూతురు ఉంది. పెళ్ళయింది. పిల్లలు కూడా ఉన్నారు. ఇంకా ఎన్నాళ్లుచేస్తావు. చాకిరీ-వచ్చిఉండమని ఒక టేపోరు.''

''నాన్న చిన్నప్పుడే పోయాడు: అమ్మ ఈ మధ్యేపోయి దిక్కులేనిదాన్ని అయ్యా నని రాజమ్మగారి చేతులు పట్టుకొన్నాను. ఫలితంగా ఆవిడస్థానంలోకి నేనువచ్చాను. యిదీ నా కథ!''

''అక్కడినుండి వచ్చేశాక మీ పిన్ని వాళ్ళ సంగతు లేవీ తెలియవన్నమాట.''

''ఉహుం. పరిమళను ఆ రెండో సంబంధం వాడికిఇచ్చి చేసిఉంటారేమో!''

సావిత్రి కథ ముగిసేలోపల పిల్ల లంతా జారుకొన్నారు, తాటికమ్మల కప్పు క్రింద యిద్దరే మిగిలారు.

''ఈ మధ్యాహ్నం మంచి కాలక్షేపమే అయింది నీ కథతో. ఉం! చక్కని ఒక పాట వినిపించు.''

''మీకంటే పనిలేదు. నాకు లేదనుకున్నారా?'' నవ్వుతూ లేచి చాపచుట్టింది సావిత్రి. బలవంతపెట్టకుండా తనూ లేచాడు హరనాథ్. ''అప్పుడప్పుడూ తీరికచేసుకొని నాకు సంగీతం నేర్పుతావూ? నేర్చుకోవాలని మహా ఉబలాటంగా ఉంది.''

''ఫీజు వంద రూపాయలు!'

''అంత విలువైన సంగీతం నాబోటి వాడికి ఒంటబడుతుందో లేదో?''

''మరే!'' అంటూ నిర్లక్ష్యంగా వెళ్ళిపోతున్న సావిత్రికి వెనకనుండి — ''సా....రీ....'' అంటూ హరనాద్ తీస్తున్న రాగం వినిపించి నవ్వుకొంది' 'గర్వపోతే కాదు. కొంటెమనిషి కూడా,'

## 5

హరనాథ్ వాచ్ చూసుకొన్నాడు. అయిదు దాటింది. సావిత్రి [illegible]కోసం పావుగంట నుండి నిరీక్షిస్తున్నాడు, ఈ సాయంత్రం తోటకేసి వెళదామని కూర్చొన్నాడు. సావిత్రి వచ్చేదాకా కనిపించక తనే క్రిందికి వెళ్ళాడు.

వంటింట్లో పీటమీద స్థిమితంగా కూర్చొని [illegible] ఆరగిస్తున్నాడు తమ్ముడు సుధాకర్. ఎమ్మే పరీక్షలయ్యాక ఫ్రెండ్స్‌తో వినోద యాత్రంటూ వెళ్ళి ఇవాళ ఉదయం దిగాడు. ''మీ చేతిలో ఏదో మంత్రం ఉందండోయ్! మీ చేత ఏది చేసినా యింతరుచిగా ఉంటుందేమిటి? పసిరిక పాముతోక నిమిరారా.''

''అదేమిటి?'' అంది సావిత్రి నవ్వుతూ.

''జనం వాడుకది. పసిరిక పాము నిమిరితే ఆచేత వంటకాలు బాగా కుదురుతాయని.'' అప్పటికే మూడుప్లేట్లు ఖాళీ చేసి



ఓ చెంబుడునీళ్ళు గటగట తాగేసి బేవ్ మని తేల్చాడు.

"మీరే వచ్చారా! యిప్పుడే తెద్దామనుకొంటున్నాను" పీటవేసి ఆలూ బోండా ప్లేటుపెట్టి ఆహ్వానించింది హరనాధ్‌ను.

"అదంతా తీసివెయ్యి. టీ మాత్రం యివ్వు!" గుమ్మందగ్గరే నిలబడ్డాడు హరనాధ్.

కెటిల్‌నుండి డికాక్షన్ కప్పులోకి వంచుతూన్న సుధాకర్ మరో కప్పులోకి కూడా వంచి పాలూ, పంచదారా కలిపి "యిందా అన్నయ్యా! తీసుకో" అంటూ కప్పు అందించి, మరోకప్పు తను తీసుకొని అరనిమిషంలో పీల్చేసి గబగబా వెళ్ళిపోయాడు. హరనాధ్ కావాలనే నిదానం చేశాడు. పొన్నచెట్టుక్రింద కృష్ణమూర్తి వలె షోగ్గా కాలుమీద కాలువేసుకొని కూర్చొని "అబ్బో! యిద్దరికీ దోస్తీ బాగా ఉన్నట్టుందే!"

"తెలిసే!" ఫక్కుమని నవ్వింది సావిత్రి

ఆ ఉచ్చారణకు కించిత్ ఆశ్చర్యానికి లోనయ్యాడు హరనాధ్ " ఓ! యింగ్లీషులో మాట్లాడగలవే!"

ముసిముసిగా నవ్వుతూనే అంది: "ఇంకాలి ఎంత వంటమనిషైనా ఒకనాడు స్కూలు మాస్టరు కూతురినే కదండీ!"

"ఊఁ" మూలిగాడు దీర్ఘంగా. "అది సరే. అసూయ ఏం కనిపించింది యిప్పుడు?"

"మరి, అతి ప్రియమైన ఆలుబోండా ఎందుకక్కర్లేదన్నట్టు!"

"నా కోసమే చేసినట్టు!"

"భలేవారు! మీ కోసమని పేరుపెట్టి చేస్తేనే మీరు ఆరగిస్తారన్న మాట" ఒకే రక్తం పంచుకొని ఒక తల్లికడుపులో పుట్టిన అన్నదమ్ముల్లో ఎన్నతగిన వ్యత్యాసమే ఉంది. ముఖ్యంగా స్త్రీపట్ల వారికుండే దృక్పధాల్లో అన్నగారికి స్త్రీ ఒక ఆకర్షణీయమైన అవసరవస్తువు. పురుషాధిక్యత ఎప్పటికప్పుడు ప్రదర్శించుకొంటూ ఆడవాళ్ళని చిన్నచూపు చూడడం అతడి స్వభావం. తమ్ముడు పూర్తిగా వ్యతిరేకం. స్త్రీ అంటే అతడికో పూజ్యభావం. "ఆడవాళ్ళంటే నీ కెందుకయ్యా యింత అభిమానం" అందో సారి. "ఆడవాళ్ళ ఆత్మీయత సాహచర్యమే శ్రీరామరక్ష సావిత్రమ్మా" అన్నాడతను నిర్మలంగా నవ్వుతూ.

"పాపం.ఆడవాళ్లు ఎంతపనిచేస్తారు?" అంటూ జాలిపడే సహృదయుడైన అమాయకుడు. అతను వొచ్చాడంటే సావిత్రి వంటింట్లో ఉన్నంతసేపూ ఆ దరిదాపుల్లోనే ఉంటాడు. వద్దన్నా వినకుండా కూరగాయలు తరిగిపెడుతూనో వంటకు అవీ యివీ అందిస్తూనో.



''వంట మనిషితో ఆ చనువూ, ఆ రాసుకుతిరగడం ఏమిటిరా మర్యాద తెలీకుండా?'' అంటూ ఓ సారి తల్లి మందలించగా సావిత్రి విన్నదికూడా.

''యించమించు మా యిద్దరికీ ఒకే వయసేమో. నీకు కవలపిల్లలు వుట్టారనుకో, అమ్మా'' తేలిగ్గా నవ్వేశాడు సుధాకర్, ''తెలివి తక్కువగా, అ

ద్యంగా ఏవీ చిత్రించటాకమ్మా. నీకు తెలీకుండా ఏదీ జరుగబోదు ఈ యింట్లో నా మీద విశ్వాసముంచి నిశ్చింతగా ఉండు.''

ఆ తరువాత ఏమనడానికీ సాహసించలేదు కళ్యాణి.

''ఎక్కడికో తయారైనట్టున్నారు?'

''తోటదాకా వెళ్ళొద్దామని. వస్తావా నాతో?''

చురుగ్గా చూచింది సావిత్రి. ''వంటలక్కతో షికారుకొడితే ఊరివాళ్ళు నవ్వుతారు, అంత సరదాఉంటే తొందరగా శ్రీమతిని తెచ్చుకోండి.

''ఎక్కడుందని?''చిలిపిగా అడిగాడు.

''అమ్మ చూచినచోట.'

మాట మార్చాడు. ''తోటచూచావా?''

''ఏదీ? ఒకటి రెండుసార్లు అమ్మను అడిగాను తోటకు వెళదామని. పోదాం పోదాం అంటూనే ఏడాదితిరిగిపోయింది.''

''వన భోజనం ప్రోగ్రామ్ వేసుకొందామా? అమ్మా. నువ్వూ.... అయితే ఓ చిన్న రిక్వెస్టు! తోటలో నీ పాటొకటి ఉండాలి.''

''పాట లేకుంటే తోట బాగుండదా?''
నవ్వింది సావిత్రి.

''చాలా చక్కటి నవ్వు గులాబీరేకల మీద వెలుగు దొరికినట్టు!'' వెనుదిరిగాడు.

*     *     *

నాలుగురోజులల వర్షం పడుతూనే ఉంది ఏదో ఒకపూట. నేల బాగా తడిసి భూమి పచ్చబడింది. పొలాల్లో విత్తనం పడింది.


బాగా మబ్బుపట్టినరోజు. వనభోజనం ఏర్పాటు జరిగింది. పదిగంటలకల్లా పెసరపద్ది, పులిహోర, వెజిటబుల్ బిర్యానీ చకచకా రెండు స్టీల్ కారియర్‌లోకి నింపేశారు సావిత్రీ, సుధాకరూ.

తొలుత ''అలాగే పోదామ్రా''అన్న కళ్యాణి తీరా వాకిట్లో బండికట్టే సమయానికి-''ఏం వనభోజనమ్రా! వర్షం పడేట్టుంది. అనవసరంగా తడిసి.... అదో అవస్థ'' అంది నిరుత్సాహంగా.

సావిత్రిగుండె గతుక్కుమంది. ఇంట్లో కట్టిపడేసినట్టుగా ఉంది, మార్పులేని నిత్యకృత్యాలతో విసుగ్గాఉంది. కొన్ని గంటలు ప్రకృతి మధ్య ఆహ్లాదంగా గడిపిరావచ్చని మనసు గంతులు వేస్తుంటె కళ్యాణి అయిష్టత నీళ్ళబుగ్గమీద టప్పున కొట్టినట్టయింది.

కళ్యాణికూడా ఎప్పుడప్పుడూ అలా బయటికి తిరిగిరావాలని అనిపిస్తోంటుంది, కాని గడప దాటి బయటికి కాలు తీయాలంటే అదేమిటో భయం. గుండెలో దడ పుడుతుంది. ఇంట్లోనే కూర్చొందామనిపిస్తుంది, అదొక మానసికదౌర్బల్యం.

''వర్షంవస్తే తోటలో మనింట్లో




కూర్చోవచ్చు పదమ్మా'' అన్నాడు పెద్ద కొడుకు.

''దారిలో వస్తే!''

''నీ వన్నీ అనుమానాలే పదమ్మా. అంతగా వర్షంవస్తే గొడుగు పడతాం గాని.''

''ఏదైనా పడితే అదే పట్టు ఈపిల్లల ఉడుంపట్టు.'' విధిలేక లేచింది కళ్యాణి.

'అమ్మయ్య' అనుకొంటూ కారియర్‌లు, బావినుండి నీళ్ళు తెచ్చుకోడానికి చిన్న బిందె, నాలుగు గ్లాసులూ బండిలోకి చేర్చింది సావిత్రి.

''మీరూ రండి.'' భర్తను పిలిచింది కళ్యాణి.

''ఏముంది చూడడానికి అక్కడ? ఇంత అట్టహాసంగా బయల్దేరారు'' నిత్యం చూచేతోటే గనుక ఆయన కేమీ ప్రత్యేకత కనిపించలేదు.

''ఏదో ఆ చెట్టూచేమా, పిల్లలు సరదాపడుతున్నారని గాని నాకు మాత్రం అంతగా వెళ్ళాలని ఉందా ఏమిటి? మీరు పదండి వెనుకొస్తాను.''

అరగంటకు బయలుదేరినా వాళ్ళను అందుకోగలడాయన.

వెనుకటికాలం వాళ్ళనడక వేరు. చూడడానికి నడకే అయినా సాగేది పరుగు. రామావతారంలో మూరెడుపాదాల వాళ్ళు ఉండేవారన్నా, చెట్లంత మనుషులుండేవారన్నా, పర్వతాలను బంతుల్లా ఎత్తిఎత్తి

ఆదుకొన్నారన్నా నమ్మవచ్చుననుపిస్తుంది మన ముందే వెనుకటితరంవాళ్ళనుచూచి, వాళ్ళ దేహదార్ఢ్యంచూచి.

బండి మెయిన్‌రోడ్డు ఎక్కింది. పెద్ద రోడ్డు కాబట్టి రెండుపక్కలా పెద్ద పెద్ద మేడలు లేవుగాని. డాబాఇళ్ళే ఉన్నాయి. అవి మోతుబరిరైతులవీ. పేద రైతులను వడ్డీలలో ఆదుకొనే పెద్ద కోమట్లవీ ఉంటాయి. ఏదో రెండుమూడు ఆఫీసు బోర్డులుకూడా కనిపించాయి ఇళ్ళమధ్య.

బండి రోడ్డుదిగి సందులోకి మళ్ళి తూంచేసన్నంలేక బూజుపెట్టైలున్నఎత్తయిన ప్రాకారంతో ఆలయమొకటి కనిపించింది. "ఏం దేవుడు?" అడిగింది సావిత్రి.

"చెన్నకేశవ స్వామి" బండివాడు చెప్పాడు.

ఓ కొత్త ప్రదేశం చూస్తుంటే ఏదో వింత అనుభూతి. ఎలాంటి మనిషైనా [illegible]పిపేస్తుంది, అందులోనూ ఏవో పూర్వ కట్టడాలో, దేవాలయాలో, [illegible] సౌధాలో, ఎత్తయిన అందమైనకొండలో విశాలమైన పచ్చనితోటలో అయితే ఆ [illegible] మరింత అనిర్వచనీయం.

[illegible] కాలంగా [illegible]స్తూంటే సావిత్రి. [illegible] వచ్చి [illegible] వస్తూవుండా ఇటువైపు వచ్చే అవసరం రాలేదు. [illegible] కూరగాయలు కోసం వస్తున్నా వెళ్లనిచ్చేది కాదు కళ్యాణి. తెచ్చేవాళ్ళు ఉన్నారు కదాని. ఎప్పుడో మరీ విసు గనిపించినప్పుడు. దిక్కు తోచకుండా ఉన్నప్పుడు దొడ్డి ద్వారంలోంచి అవతలపడి అక్కడేవున్న వడ్లకమ్మర్ల దాతిలో కాసేపు కూలబడేది వాళ్ళపని చూస్తూ, వాళ్ళకబుర్లు వింటూ, నాగళ్ళు బాగుచేయించుకు పోయేవాళ్ళు, బండిగిర్రలకు పట్టా లేయించుకు పోయే వాళ్ళు—పొద్దుటినుండి చీకటిపడేదాకా భలే సందడిగా ఉంటుంది. ఊరి విషయాల్ని ఎన్నో వింతలు విడ్డూరాలూ కూడా విన వచ్చు. ఊళ్ళో ఏ విశేషం జరిగినా వడ్ల కమ్మర్లను దాటకుండా పోదు. అప్పు డప్పుడు కావలసినంతకాలక్షేపం అక్కడ సావిత్రికి.

ఊరు చివర చిన్నచిన్న పాకలు. పేద [illegible]గా పెంటకుప్పలు. బండిలోకి కుతూహలంగా తొంగిచూచే అనాగరిక జనం సరిగ్గా ఒంటిమీద గుడ్డలులేనిపిల్లలు వికృతంగా కేకలుపెడుతూ బండిని పట్టుకొని బండివెనుక పరిగెత్తుకు వస్తూంటే బండి వాడు అదిలించాడు.

బండి ఇళ్ళ పాకలు దాటి పొలాల [illegible] పట్టింది.

అక్కడక్కడా ఎత్తుగా పెరిగిన [illegible] తుప్పలు, [illegible] [illegible] గేదుపెట్లు [illegible] [illegible]. దగ్గరగా అగు పిస్తూనే [illegible] కొండలు. వాటిని [illegible] పరిగెత్తు[illegible]

వస్తున్న నీలి మేఘాలు - మనోల్లాసానికి అంతకంటే మించినదృశ్యం ఏంకావాలి!

తోటముందు బండి ఆగింది.

వాళ్ళకంటే ముందే చేరిన సుధాకర్ రెండుచేతులా రెండు కారియర్లు అందు కొని ముందుకు దారితీయగా బిందె చేత బట్టుకొని ఏదో తన్మయత్వంతో కదిలింది సావిత్రి.

బండివాడితో ఏదో మాట్లాడుతూ మెల్లగా వాళ్ళను అనుసరించింది కళ్యాణి. పిల్లలు ఎప్పుడో బండిదిగి మాయ మయ్యారు.

తోటచుట్టూ ఎత్తుగా గుబురుగా వెదురు పొదలు పెరిగాయి. సపోటా, ముసాంబీ జామ, మామిడి - పళ్ళచెట్లే అధికంగా ఉన్నాయి. పూలచెట్లు ఒకప్పుడు వైభ వంగా పెరిగాయేమోగాని ఇప్పుడు నామ మాత్రంగా ఉన్నాయి శ్రద్ధా పోషణ లేక. "శ్రద్ధ తీసుకొంటే చాలా బాగా పూసేవి కదా పూలు?" నొచ్చుకొంది సావిత్రి.

"మా మామగారు పెట్టారు ఈ తోట, పూలమ్మి చూద్దామని పూలతోట వేసి, పెంచాను. పూలమ్మిన ఏడే మా అత్తయ్య పోయింది అనుకోకుండా. అచ్చి రాలేదని పూలమ్మడం మానేశారు.ఇహ ఈ పూలన్నీ పూసి ఏం ప్రయోజనమని శ్రద్ధతగ్గి చివరికి పాడుపెట్టారు." చెప్పింది కళ్యాణి.

తోట మధ్యలో పెద్దది మోటబావి వుంది. నిత్యం ఇంజన్ పెడతారు కాబట్టి బాగా లోతుకు అడుగుకుపోయాయి నీళ్ళు. లోపల కూతపెడితే పైకి వినిపించదేమో బావిపక్కనే ఊడలుదిగిన మర్రి చెట్టు. క్రింద పచ్చికలో ట్రాన్సిస్టరు పెట్టుకొని శేషతల్ప శాయిలా తలక్రింద చెయిపెట్టు కొని అడ్డంగా పడుకొన్నాడు హరనాధ్.

పచ్చని పచ్చికమీద తెల్లని లాల్చీ పైజామాలలో అతడు....

ఒక క్షణం చూచి ముఖం తిప్పుకొని ముందుకు పోయింది సావిత్రి.

కొడుకుదగ్గరే చతికిల బడింది కళ్యాణి. రావుగారు కూడా వచ్చారు. ముగ్గురూ కబుర్లలో ఉండగానే సుధాకర్ వచ్చాడు. కొన్ని మోదుగాకులు రెండు చొప్ప దంట్లతో సావిత్రికోసం అటూ ఇటూ చూచి "అమ్మో, సావిత్రమ్మో! ముందు వనభోజనాలయ్యాక తరువాత వనవిహారం రండి ముందు" అంటూ కేకేశాడు.

కొత్తగా వాళ్ళనాన్న ధోవతితీసి కట్టు కొన్నాడు. అలవాటులేని గోచి ఎగదోపు కొంటూంటే తల్లి ఆపేక్షగా చూచి నవ్వింది. ఎదిగిన పిల్లల్లో ఇంకా పోని పిల్లచేష్టలు, కుర్రతనం ఉత్సాహం చూస్తుంటే తల్లికి అదో ముద్దు వేడుక.

"సుధకు ఏళ్ళువచ్చాయి గాని ఇంకా కుర్రతనం పోలేదండీ!"

సావిత్రి వచ్చింది. మూడు మోదు కాకులు దగ్గరగా పేర్చి పరిచి కొంగులో కోసుకు వచ్చిన బొండు మల్లెమొగ్గలు పోసింది.

జాలిని అభినయిస్తూ చొచ్చొచ్చో! కన్నెపిల్లల కన్నుపడ్డాక సుమ కన్నెలు పూర్ణజీవితం నోచుకోవు కదా?" అన్నాడు సుధాకర్.

"భావకవిత్వమునకు ధన్యవాదములు" నవ్వుతూ ఆకులు తీసుకొంది. ఆకులు కుట్ట డానికి సావిత్రి, విస్తళ్ళు అయ్యాక బిందె అందుకొని బావిదాకా వెళ్ళి-"ఒక్కదాన్ని బావిలోకి దిగాలంటే భయమేస్తుంది" అంటూ కేకపెట్టింది. "ఇంజన్ వెయ్యి పో అలాగే కాళ్ళు కడుక్కోవచ్చు." చిన్న కొడుకుతో చెప్పింది కళ్యాణి.

సుధాకర్ వెళ్ళాడుగాని కరెంటు లేదు "దిగండిక. తోడుగా నేనూ వస్తాను."

"కరెంటు లేదా?" అంటూ లేచాడు హరనాధ్. ఇంజన్ గదిలోకి వెళ్ళి ఏదో చూచినట్టు చూచి ఇవతలికివచ్చి బావిగట్టు మీద నిలబడ్డాడు లోపలికి చూస్తూ బిందె తోమి నీళ్లనింపుకొని మెట్లెక్కి వస్తూ సుధాకర్ విసిరిన ఏ విట్టుకో పగలబడి నవ్వుతూన్న సావిత్రి దీర్ఘంగా ఇటే చూస్తున్న హరనాధ్‌ను చూడలేదు. వాళ్ళు పైకివచ్చాక అతడు బావిలోకి దిగాడు.

భోజనాలు అయ్యాయి.

"ఊఁ ఇక కానీ గానకచేరీ." తల్లి పాన్‌దాన్ దగ్గరపెట్టుకొని నింపాదిగా ఆకుకు సున్నం పట్టిస్తూ అడిగాడు హరనాధ్.

"అబ్బే! ఇప్పుడుకాదు. గొంతుదాకా మెక్కి....ఇప్పుడు పాడమంటే - అబ్బే ఎక్కసంగా ఉంది."

"మంగళారాతూలివిగో....మా రామా చంద్రునకు...." కీచుగా రాగంతీసి. "ఇంతేకదా ఏం పాడినా? అలాంటి పాట అయితే అక్కరలేదు. మాంచి చక్కని సినిమా...."

"కాస్సేపు నువ్వూరుకోరా సుధా. సావిత్రి ఏం పాడుతుందో వింటే గుడ్లు వెళ్ళబెడతావు."

"అహాఁ?"

"అప్పుడప్పుడు పద్యాలవీ పాడుకొం టూంది. గొంతు బాగానే వుంది. పాడవే, సావిత్రీ!"

రావుగారుకూడా చిరునవ్వుతో అడి గారు "పాడమ్మా నీ పాట వినిపోతాను. మీరు తరువాత నిదానంగా వచ్చేద్దురు."

పెద్దమనుషులు అర్థించాక కాదనడం మూర్ఖంగా ఉంటుందని సావిత్రి గొంతు సవరించి. త్యాగరాజ కీర్తన ఎత్తుకొనే ప్పటికి విస్తుబోయారు శ్రోతలు ముగ్గురు!

సావిత్రిలో గుప్తమైన పాండిత్యం బయటపడడంతో పనిపాటలో చురుకైన పిల్ల అన్న వాళ్ల ప్రేమకుతోడు ఇప్పుడు ఓ విధమైన గౌరవభావం కూడా మిళిత మైంది.

"ఇంత చక్కని గాత్రం ఎక్కడ దాచావే ఇన్నాళ్ళూ?" బుగ్గమీద వేలుంచు కొంది కళ్యాణి. (సశేషం)

# పనికిరాని పరిజ్ఞానం

1. తుపాకీ గుండు సెకనుకు 800ల మీటర్ల ఆరంభ వేగంతో బయలు దేరుతుంది కాని వాయునిరోధం వల్ల దాని వేగం చివరి దశలోకవచ్చేసరికి 40 మీటర్లే వుంటుంది. విమానాల వేగం కూడా యింతే!

2. సెకనులో సహస్రాంశం గురించి ఆలోచిస్తే, ఆ కాస్త సమయంలో మామూలు రైలు బండి 3 సెంటీ మీటర్లు, ధ్వని 33 సెంటీ మీటర్లు, విమానము అర మీటరు, కాంతి 300 కిలో మీటర్లు దూరం పోగలవు.

3. మామూలు మనుష్యులు సాధారణంగా సెకనుకు ఒకటిన్నర మీటర్ల వేగంతో నడుస్తారు.

4. మామూలు సినిమా కెమెరాలు సెకనుకు 24 బొమ్మలు తీస్తాయి.

5. పొట్టిగా లావుగా వుండేవారు అడ్డచారల దుస్తులు ధరిస్తే మరింత లావుగానూ, అదే నిలువుచారల దుస్తులుధరిస్తే కాస్త సన్నగావున్నట్లు కనిపిస్తారు.


6. దెబ్బతినే వారికి తుపాకీ ప్రేల్చినప్పుడు వినబడేలోపునే గుండుతగిలి చనిపోతాడు.

7. జంతువుల రెండు కళ్ళూ రెండు వేర్వేరు దృశ్యాలను చూడగలవు. కుందేలు ఎడంగా అమరివున్న తనకళ్లతో తల కదల్చకుండా ముందున్నది వెనుకున్నదీ కూడా చూడగలదు. అయితే వేటికి తమముక్కుకి సమీపంలో వుండేవస్తువులు కనపడవు.

8 ధ్వనిని గాలిలో ప్రసారం చేయటంకన్నా రేడియోద్వారా ప్రసారంచేయడం దాదాపు నూరింతలు శీఘ్రంగా జరుగుతుంది.

9. ఇంగ్లండ్‌లోని వుడ్ స్టాక్ దుర్గం ప్రతిధ్వని 17 విడి అక్షరాలను స్పష్టంగా వినిపించగలదు.

సేకరణ;—గాధంశెట్టి రాజేంద్ర, విజయవాడ.



టానిక్ ఏదైనా ఆకలిని మాత్రమే పెంచగలిగితే
అది సగం పనిని మాత్రమే చేసినట్లు అవుతుంది
ఇన్‌క్రిమిన్* ఇవ్వండి...
అది అధిక ఆహారమును అధిక పెరుగుదలగా మారుస్తుంది.
Incremin syrup
*
ఇన్‌క్రిమిన్ దళంలో చేరండి...
పెరుగుదల నిచ్చు ఆకలి పొందండి!
పెద్ద పిల్లలకు (ఐరన్‌తో కూడిన)
ఇన్‌క్రిమిన్ సిరప్ — 175 మి.లి 57 మి.లి.
ఇన్‌క్రిమిన్ డ్రాప్స్ పసి బిడ్డలకు 10 మి.లి.
*ఇన్‌క్రిమిన్
టానిక్
*అమెరికన్ సయానమిడ్ కంపెనీ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్
Lederle



# పరువు

గోవిందరాజు సీతాదేవి

హైదరాబాద్ - ఆనందనగర్‌లో ఓ చిన్న యిల్లు. అందులో మరీ చిన్న చిన్నవి పది కాపరాలు. ఆ వాటాల్లోకల్లా అతిచిన్నదైన ఒక గదిలో అద్దెకున్నారు ప్రభాకరం జయలక్ష్మి. ప్రభాకరానికి చేస్తూన్న వుద్యోగం కాస్తా పోయి రెండు నెలలైంది. ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తూన్నాడే కానీ ఏ ఒక్కటీ దొరక

లేదు. అసలు దొరుకుతుందనే ఆశ కూడా లేదు. అయినా ప్రయత్నిస్తూనే వున్నాడు.

ఆ చిన్న గదికి అర్థవైఅయిదు రూపాయలు అద్దె. అయినా ఆ యింటి కనక మహాలక్ష్మికి సంతృప్తి లేదు. మా రోడ్డున ఎవ్వరూ యింత తక్కువ అద్దె కిచ్చిన వాళ్ళు వున్నారేమో చెప్పండీ అంటూ తన దాతృత్వం తనే గొప్పగా చెప్పుకుంటూ వుంటుంది. జయలక్ష్మి వాళ్ళా ఎంత చిన్న యింట్లో వున్నా వచ్చీ పోయే చుట్టాలకి మాత్రం కొదువ లేదు. అయ్యో అతనికి వుద్యోగం యింకా దొరకలేదూ! అంటూ సానుభూతి నటిస్తూనే వాళ్ళ పని అయేవరకూ వుండి ఆపైన వెళ్ళిపోతూ వుంటారు. పిల్లలు కూడా లేని యిల్లు కావటం అతిథులకి చాలా హాయిగా వుంటుంది.

మూడు రోజులుగా అసలు కుంపటయినా అంటించని జయలక్ష్మి నీరసంగా శూన్యంలోకి చూస్తూ కూర్చుంది ... కళ్ళల్లో నీళ్ళు కూడా యింకిపోయినాయి.

"అమ్మా జయా!" అంటూ టాక్సీ దిగింది కామేశ్వరమ్మ నలుగురు పిల్లలతో.

ఎవరో ..గుర్తే రాలేదు జయలక్ష్మికి. అయినా ఆవిడే గుర్తుకు తెచ్చింది.

"మీ అక్కయ్యగారి యింటి ప్రక్కన వుండే వాళ్ళం కాదుటోయ్! ఏలూరులో .."

ఆ!....కామేశ్వరమ్మకీ, యీమెకీ చాలా వ్యత్యాసం కన్పిస్తూంటే పోలికవి గుర్తు తెచ్చుకుని వీళ్ళకింత అయిశ్వర్యం ఎలా వచ్చిందబ్బా అనుకుని నిస్తుపోయింది. కామేశ్వరమ్మ భర్తది చిన్న వుద్యోగమే! కానీ ఆవిడది చాలా భారీ చెయ్యి, ఆయన సంపాదన ఆవిడ పౌడర్లకి సరిపోదు అనుకునే వారు అందరూ. ఏది ఏమైనా యింత భాగ్యం ఎలా వచ్చి వుంటుందీ అని పిచ్చి చూపులు చూస్తూంటే కామేశ్వరమ్మ ఆప్యాయంగా జయలక్ష్మి భుజం మీద చెయ్యి వేసి—

"పిచ్చి తల్లీ! ఎంత మారు రూపు పడిందే ...ఒరేయ్ పిల్లలూ! జయక్కకి నమస్తే చెప్పండి!" అంటూ పరిచయం చేసింది. వాళ్ళు నలుగురూ ముద్దుగా

---

- ఉపాధ్యాయుడు ; గోపీ!... కాకివలన మన కేమైనా ఉపయోగము ఉందా?....
  గోపి : లేకేం సార్!....ప్రక్కవాళ్ళింట్లో గరిటలు, చెంచాలు, సబ్బులు మనింట్లో పడేస్తాయి!"
  ఉపాధ్యాయుడు ; ఛీ....నోర్ముయ్! నెక్స్ట్....
  నెక్స్ట్ ; తద్దినాలు పెట్టేటప్పుడు పిండాలు తినడానికి పనికొస్తాయి సార్!....
  —రామవరపు గిరిజాశంకరి, విశాఖపట్నం—1

'నమస్తే' చెప్పారు. టాక్సీ డ్రైవర్ సామాను లోపల పెడుతూంటే జయలక్ష్మి ప్రాణం పైన పోయింది. కామేశ్వరమ్మ పెద్దకూతురు భోషాణవంత హేండ్ బాగ్ తెరిచి అయిదు రూపాయిల కాగితం నిర్లక్ష్యంగా విసిరి చిల్లరైనా తిరిగి తీసుకోకుండా లోపలకి వచ్చేసింది. జయలక్ష్మికి వళ్ళంతా నీళ్ళు కారిపోతోంది ... వీళ్ళకి ఏం పెట్టాలి అని

"జయా! ఇది పెద్దది మేనక. ఇది రెండోది ఊర్వశి. ఆ యిద్దరూ కిట్టూ, పిన్నూ. ఆ అల్లుడుగారింకా ఆఫీసు నించి రాలేదామ్మా. కాపిని నీళ్లుయిస్తే స్నానం అదీ చేస్తాం. ..ముందు తలనొప్పి పగిలి పోతోందమ్మా, కాస్త కాఫీ యివ్వు - నా స్నానం త్వరగా కానిస్తాను."

పిల్లలు సామానంతా యింటి నిండా పరిచేశారు. పెద్ద సూటుకేస్. హోల్డాల్ స్టీలు కారియర్. స్టీలుదే మర చెంబూ, పెద్ద బాస్కెట్. కాఫీ ఫ్లాస్కూ.

"ఎన్ని రోజులుంటారో .." గుండె గుబగుబ లాడుతూన్నా కుంపటి వెలిగించి కాఫీకి నీళ్ళు పడేసింది. కాఫీపొడి డబ్బా మూత తియ్యకుండానే గుర్తుకొచ్చింది. అది ఖాళీ అయి చాలా రోజులే అయిందని అవమానం, దుఃఖం, ఏం చెయ్యలేని అశక్తతా అన్నీ కలిసి కన్నీటి రూపంతో ప్రవహిస్తూన్నాయి.

"మమ్మీ! నౌబత్ పహాడ్ యిప్పుడే చూపేద్దాం" అంటూ పిల్లలందరూ బట్టలు పెట్టుకొని రెడీ అయినారు.


వంట యింట్లో వున్న జయలక్ష్మి ఎంతకీ బయటికి రాదు.

"జయా! కాఫీ తయారయిందా? ..." అంటోంది కామేశ్వరమ్మ అద్దం ముందు కూర్చుని. వచ్చేప్పుడు పెట్టుకున్న నగల సెట్ మార్చి, ఎర్ర రాళ్ళ అడ్డిగా, అదే రంగు గాజులూ, ఎర్ర పట్టు చీరా, అదే రంగు రెవికా. అదే రంగు 'శాయీ' వెనకనించి వేసుకుని, తలలో కనకాంబరాల మాల దాదాపు పది మూరలది పెట్టుకుంటూ, కళ్ళద్దాలు సరి చేసుకుని వెనక్కి తిరిగింది.

ఊర్వశి అందమైన అంచున్న లుంగీ కట్టుకుని,దానికి మేచింగ్ షర్టు వేసుకుంది. మేనక పాంటూ-షర్టూ వేసి, బెత్తెడు వెడల్పు బెల్టు బిగించింది, బాబ్ హెయిర్ నీట్‌గా దువ్వింది. మగ పిల్లలిద్దరూ టెర్లిన్ బట్టల్లో వులెన్ స్వెట్టర్లు వేసుకుని రెడీ అయారు.

జయలక్ష్మి కాళ్ళీడ్చుకుంటూ ప్రక్కయింటి కాశీరత్నం దగ్గరకి వెళ్ళింది. అప్పటికి నాలుగు సార్లన్నా అప్పు పెట్టిన కాశీరత్నం ముఖం మాడ్చుకున్నా జయలక్ష్మి స్థితికి జాలి పడి లేదనటానికి నోరు రాక నాలుగు చెంచాలే వుంది అంటూ అందించింది.

ఆ పొడితో ఎలాగో కాఫీ తయారు




చేసిందే కానీ వాళ్ళు తాగుతారా? అయినా అందించింది. గ్లాసులోకి తొంగి చూసి ప్రక్కన పెట్టేశారు ఊర్వశీ, మేనకా, కాస్త ఎంగిలి చేసి వదిలేసింది కామేశ్వరమ్మ.

"మాకు బోర్న్‌విటా!" అంటూ గోల చేశారు మగపిల్లలు.

మా యింట్లో అలాంటివి ఉండవు అని చెప్పటం ఎంత కష్టం అయినా ఇలాంటి వాటికి అలవాటు పడ్డ జయలక్ష్మి నవ్వు ముఖాన పులుముకుని చెప్పేసింది.

కామేశ్వరమ్మ కొడుకులని మందలిస్తూ—

"అమ్మా జయా! మేం రావటానికి చాలా ఆలశ్యం కావచ్చు. అల్లుడుగారు ఆఫీసు నించి వస్తే భోజనం చేసేయమను. నువ్వూ సుమ్మా! వీళ్ళందరినీ కాస్త అలా తిప్పి తీసుకొస్తాను. హైదరాబాద్ చూడలేదో అంటూ ఒకటే గొడవ పెట్టేస్తూంటే తీసుకొచ్చాను. ఆఁ వస్తాం" అంటూ పిల్లలని వెంటేసుకుని ఆవిడ వెళ్ళిపోయింది

ఈ హైక్లాసు కుటుంబం తిరిగి-తిరిగి వచ్చేసరికి నేను ఆతిథ్యం యివ్వాలి. కానీ .ఎలా?. .ఎలా సాధ్యం అవుతుంది? ఇంట్లో ఒక్క బియ్యం గింజ కూడా లేదు. ప్రభాకర్ ప్రొద్దుటనగా యిల్లు విడిచి వెళ్ళాడు. ఇంకా తిరిగి రాలేదు.

అతను లేడని అనుకోవటమేగానీ వుంటే మాత్రం ఏం చేస్తాడు. ఉద్యోగం వున్నప్పుడే యీ చుట్టాల బెడద ఆ యిద్దరి సహనాన్నీ పరీక్షకి పెట్టేది. ఒక్కొక్కరు వెళ్ళేసరికి పచారు దుకాణంలో సద్దు పెరిగిపోయేది. అది తీర్చుకోక ముందే మరో కుటుంబం ఏవేవో అవసరాలంటూ వచ్చి తిష్ట వేసేశారు.

"ఈ గోల నేనింక భరించలేను వాళ్ళని వెళ్ళిపొమ్మని చెప్పు!" అంటూ ప్రభాకరం మండి పడేవాడు.

"అలా అంటే పరువు పోదూ!... ఇల్లన్న తర్వాత ఎవ్వరూ రాకుండా వుంటారా?" అంటూ భర్తకి నచ్చజెప్పజూసేది జయలక్ష్మి.

చిరచిర లాడుతూనే అప్పులు చేసి తెచ్చి పడేసి చివరికి వాళ్ల వెళ్ళిన తర్వాత తీరుబడిగా తగూకి దిగేవాడు. రెండు-మూడు రోజులు యిద్దరూ వుపవాసాలు వున్న తర్వాతగానీ రాజీకి రాలేక పోయేవారు. ఉద్యోగం వున్నప్పుడే అంతంత అవస్థలు....ఇప్పుడు వుద్యోగమే లేదు. ఈ రోజు గడిచేదెలా? అప్పుడే టైము చాలా అయివుంటుంది అంటూ నిట్టూర్చింది జయలక్ష్మి.

ప్రభాకరం తలుపు తోసుకుని వుసూరుమంటూ వచ్చాడు. ఎదురుగా పెద్ద రాశులా కన్పించాయి. లెదర్ కేసూ దయ్యమంత హోల్డాలూ. స్టీలు కారియర్, మరచెంబూ, అందరూ విడిచి పడేసిన బట్టలూ ...

కామేశ్వరమ్మ వస్తూనే తలలో నించి తీసిపారేసిన నాలుగు మూరల కదంబమాలా సగం వాడిపోయి వుంది.

ఏడుపు ముఖంతో కూర్చున్న జయలక్ష్మిని చూడగానే వళ్ళు భగ్గుమంది ప్రభాకరానికి.

"మళ్ళీ ఎవరు తగలడ్డారు? ఎవరు వచ్చినా సరే నా మొగుడికి వుద్యోగం పోయింది. మేమే పస్తులుండలేక పస్తున్నాము. మీకేం పెట్టలేం మహానుభావుల్లారా! దయచేసి వెళ్ళి పొండీ అని ఖచ్చితంగా చెప్పమని ఎన్ని వందల సార్లు చెప్పాను నీకు. అసలు వీళ్ళని లోపలకి

---

● టీచరు ; "రామూ! —పుటాకార, కుంభాకార కటకాలకి ఏవైనా ఉదాహరణలు చెప్పగలవా!...."

రాము : "మరే(....పుటాకారకటకాలికి మా బామ్మ దవడలు; కుంభాకార కటకాలికి మా నాన్న బుగ్గలుస్సార్...."

—రామవరపు గిరిజాశంకర్, విశాఖపట్నం—1

ఎందుకు రానివ్వావ్....'' కడుపులో కర కరమంటున్న ప్రభాకరం పిచ్చిగా కేకలు మొదలెట్టాడు. ప్రొద్దున తాగిన మంచినీళ్ళ కడుపులో తిప్పి తిప్పి పెద్దగా వాంతి అయింది. మళ్ళీ ఆకలి బాధ ప్రారంభ మైంది. ఆకలిని జయించలేని ప్రభాకరం ఆ క్షణాన వున్మత్తుడిలా జయలక్ష్మి మీద కొచ్చాడు.

జయలక్ష్మికి కన్నీళ్ళు కూడా రావటం లేదు. సహనం సన్నగిల్లుతున్నా కూడ దీసుకుంటూ చెప్పింది.

''నేను రమ్మనలేదు. వాళ్ళే తలుపు నెట్టుకుని లోపలకి వచ్చారు. ఈ సామా నంతా యిల్లంతా పర్చారు. వచ్చిన వాళ్ళని బయటకి వెళ్ళకొట్టటం చేతకాక యిలా కూర్చున్నాను.''

''ఏదవలేక పోయావ్... పరువు-పరువు అంటూ నన్నీ స్థితికి తెచ్చావు .. నాకింక సహించే శక్తి లేదు. అందుకే వెళ్ళిపోతూన్నా ..వారం రోజుల వరకూ ఈ ఛాయలకి రాను. నీ చావు .నువ్వు చావు.... చేతకాని అసమర్ధురాలా.... అనుభవించు ..." అంటూ వెడుతూన్న భర్త దగ్గరకి పరుగెత్తుకొచ్చింది జయ లక్ష్మి.

''ఆ పని చెయ్యకండి. మీకు దణ్ణం పెడతాను.''

"నీ దణ్ణం నాకక్కరలేదు. ఇప్పుడు నాక్కావల్సింది అన్నం."

జయలక్ష్మి కన్నీళ్ళు కాల్వలై పారు తూన్నాయి.

భర్త ఆకలి కూడా తీర్చలేని తన అసమర్థతకి తనే కుళ్ళిపోయింది.

"ఏడవటం తప్ప మరేం చేతకాదని నాకు తెల్సు. ఉండు నేనే వాళ్ళని బైటకి గెంటేస్తాను. నీ పరువు పోతే పోయింది. నాకీ నరకం తప్పుతుంది" అంటూ స్టీలు కారియర్ బాస్కెట్ వాకిట్లోకి విసురుగా గిరాటు కొట్టాడు. పెట్టె ఎత్తి బయటకి విసరబోతూండగా పూర్వశి వయ్యారంగా లోపల అడుగు పెట్టింది.

"ఓ.... సమ్మీ!" పిచ్చి కేక పెట్టింది ముఖంమీద పడబోయిన పెట్టెని తప్పించు కుంటూ.

శిలాప్రతిమలా నిల్చి పోయింది జయ లక్ష్మి.

* * *

ప్రభాకరం బి. ఎ చదివే రోజుల్లో ఎంతో అందంగా-హుషారుగా ఎప్పుడూ తను నవ్వుతూ చుట్టూ వుండే వాళ్ళని నవ్విస్తూ ఎంతో సరదాగా వుండేవాడు. జయలక్ష్మి అన్నయ్య గిరి, ప్రభాకరం ప్రాణ స్నేహితులు. ఇవన్నీ కాక ప్రభా కరం బాడ్మింటన్ ప్లేయరు చాలా బాగా ఆడతాడు అతని మాచ్ వున్నప్పుడల్లా జయలక్ష్మి అన్నగారితో కల్సి వెళ్ళి చూస్తూ వుండేది. అతని కళ్ళలోని ఏదో శక్తి జయలక్ష్మిని అయస్కాంతంలా లాగే సింది.

అతన్నే పెళ్ళి చేసుకుంటా అని పట్టు పట్టింది.

"అతనికి చదువు తప్ప సరైన వుద్యోగం గానీ వెనుక ఆస్తి గానీ లేవు. వీల్లేదు" అన్న తల్లిదండ్రుల మాట చచ్చినా వినలేదు.

ప్రభాకరం కూడా జయలక్ష్మికి నచ్చ జెప్ప చూశాడు.

"నా జీవితం అతి సామాన్యమైంది. సరైన వుద్యోగాన్ని కూడా యింకా సంపా దించుకోలేక పోయాను. నలుగురు అన్న దమ్ములకీ ఒకే చెల్లెలై ఉరుల్లాముద్దుగా పెరిగిన నీకు ఆర్థిక దుస్థితి భరించే శక్తి వుండదు. జయా! నన్ను మర్చిపో...." అని ఎంతో చెప్పాడు.

జయలక్ష్మి కొంచెం కూడా వినలేదు.

అయితే నీకూ నాకూ సంబంధం లేదు అని తండ్రి తలుపు మూసేశాడు. ప్రభా కరం అయోమయంగా చూశాడు జయ లక్ష్మిని.

"పదండి మన యింటికి వెళదాం.... మీరు వుంటే మరెవ్వరూ అక్కరలేదు" అంటూ అతని చెయ్యి పట్టుకుని గాలిలో తేలిపోతూ ప్రభాకరం వుండే అద్దె గదిలో




గృహప్రవేశం చేసింది జయలక్ష్మి. ఎలాగో కష్టాలు పడి హైదరాబాద్ వచ్చి ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం సంపాదించాడు ప్రభాకరం.

జీతం తక్కువే అయినా రెండు సంవత్సరాలు స్వర్గసుఖాల్లో తేలియాడారు.. పిల్లలు కలగకుండా ఉండే జాగ్రత్త తీసుకున్నారు. తనని నమ్మి అందరినీ దూరం చేసుకున్న జయని ఎప్పుడూ సుఖపెట్టాలనే ప్రయత్నించేవాడు ప్రభాకరం. జయలక్ష్మిలో కాస్త కూడా అసంతృప్తి లేదు

కానీ మధ్య-మధ్యన చుట్టాల గొడవ భరించటం చాలా కష్టమై పోతోంది ఆ భార్యాభర్తలిద్దరికీ. జయలక్ష్మి పుట్టింటి వారికి దూరమైనా మిగతా చుట్టాలు వచ్చి తమ అవసరాలు గడుపుకుని వెళ్ళిపోతూనే ఉంటారు.

ఉద్యోగం కూడా పోవటంతో ప్రభాకరంలోని సహనం చచ్చిపోయింది.. చీటికీ మాటికీ చిరచిరమంటూ ఉన్నాడు. జయలక్ష్మికీ లోపల బాధగానే ఉంది. కానీ ఏం చెయ్యాలేక నోరు మూసుకు ఉండిపోయింది

ప్రభాకరం ప్రొద్దున ఒక స్నేహితుడి దగ్గరకి వెళ్ళి నాలుగు రూపాయిలు అప్పు

కావాలని అడిగి అతను హేళనగా ఏదేదో మాట్లాడేసరికి చాచి చెంపలు పగిలేలా కొట్టి ఆ మాటకి కడుపులో మంట తోడై యింటికి వచ్చాడు. ఇక్కడ ఆకలికి అన్నం లేకపోతే పోనీ ప్రశాంతంగా కళ్ళు మూసుకుని పడుకునేందుకు కూడా వీల్లేక మరీ మండిపోయి అన్నీ బైటకి గిరాటు కొడుతూండగా పూర్వశి వయ్యారంగా వచ్చి అమ్మో అంటూ కేక పెట్టేసరికి ప్రభాకరంలో అప్పటివరకూ వున్న ఆవేశం మెల్లగా దిగిపోయింది.

"ఏమిటే అంత లావు కేక పెట్టావ్" కామేశ్వరమ్మ తన భారమైన శరీరాన్ని యీడ్చుకుంటూ లోపలకొచ్చింది.

వీళ్ళు-మా యింటికి వచ్చిన చుట్టాలా! పెద్ద జమీందారీ ఫాయాగా కన్పిస్తున్న వీళ్ళు మా యింటికి వచ్చారా! ఆశ్చర్యంగా చూస్తూ వుండిపోయాడు ప్రభాకరం.

"అమ్మాయి!... జయా! ..అల్లుడుగారేగా:" అంటూ ముసి-ముసి నవ్వులు నవ్వింది కామేశ్వరమ్మ.

"న....నమస్కారం!" ప్రభాకరం అప్రయత్నంగానే చేతులెత్తి నమస్కరించాడు. జయలక్ష్మి గుండె కాస్త కుదుట పడింది

"ఇది పూర్వశి; ఇది మేనక.... వీళ్ళిద్దరూ మగపిల్లలు. జయ చిన్నప్పుడు వాళ్ళ అక్క దగ్గర వుంది కొన్నాళ్ళు.... అప్పుడు ఎంత బాగుండేదనీ! ఇప్పుడసలు ఆ రూపమేలేదు. చాలా పాడై పోయింది. కళ్ళల్లో ప్రాణాలు వున్నాయి మీరూ అలాగే వున్నారనుకోండి ...అం-ఇంతకీ యింటికొచ్చి ఎంత సేపయిందీ? అమ్మా! జయా? అల్లుడుగారు భోజనం చేశారా లేదా? నీకు తగని మొహమాటం. నేను చెప్పేశానుగా మాకోసం వెయిట్ చెయ్యవద్దనీ!" కామేశ్వరమ్మ భుజాల మీద కప్పుకున్న 'షాంలూ' మెల్లగా తీసింది. మెడలోని రాళ్ళ నెక్లెస్ ధగధగ లాడుతోంది.

ప్రభాకరానికి చప్పున తన కర్తవ్యం గురుకొచ్చింది. జయ వీళ్ళందరికీ ఏం వండి వడ్డిస్తుందీ ...వెళ్ళాలి ఎక్కడైనా

---

● ఫారెన్‌లో పి. హెచ్. డి. తీసుకొన్న ఒక సైన్స్ లెక్చరర్ మెమోగా ఓ ఇంటర్మీడియట్ క్లాస్ కెళ్ళి ఏదో చెపుతున్నాడు. 'డిరక్షన్' అన్న పదానికి తెనుగులో ఏం చెప్పాలో తెలీక ఇటు అటు చూస్తున్నాడు. ఇంతలో ఓ స్టూడెంటు ఇలా అరిచేడు —

"దర్శకత్వం సార్! ..."

—రామవరపు గిరిజాశంకర్. విశాఖపట్నం—1

సరే-తల తాకట్టు పెట్టి అయినా సరే— అప్పు తేవాలి అనుకుంటూ చెప్పులు వేసు కుని గబగబా బైటకి పోబోతూంటే కామేశ్వరమ్మ గావుకేక పెట్టింది.

"అయ్యో ఎక్కడికి నాయనా మరీ వెడుతూన్నావూ.... పోనీ అంతగా పని వుంటే ఈ కాస్త ఫలహారం చేసి వెళ్ళు" అంటూ జయని ప్లేట్లు తెమ్మని తను బజారు నించి తెచ్చిన స్వీట్లూ, పళ్ళూ అన్నీ సర్ది అందరికీ యిమ్మని చెప్పింది.

జయ అందరికీ ఫలహారం ప్లేట్లు అందించి, భర్తకి కూడా అందించింది.

జయ కళ్ళు గర్వంగా మెరుస్తున్న ట్లుగా కన్పించాయి ప్రభాకరానికి.

"చూసు నాకు తెల్సిన వాళ్ళు కూడా ఎంత శ్రీమంతులో...నన్ను వెతు క్కుంటూ ఎలా వచ్చారో!" అన్నట్లుగా వుంది.

"అంకుల్! మీరు బాట్‌మింటన్ ప్లేయర్‌ట కదూ! చాలా బాగా ఆడతారుట. అవన్నీ చూసే జయక్క మిమ్మల్ని...." సిగ్గుతో ఆగిపోయింది మేనక.

ప్రభాకరంలో ఎన్నో రోజుల తర్వాత

తనమీద తనకే ఎంతో అపేక్ష కల్గింది. ఆ కళ్ళల్లో చిన్న గర్వరేఖ తళుక్కుమంది. పద్దెనిమిదేళ్ళ మేనకా, యిరవై ఏళ్ళ ఊర్వశీ ప్రభాకరం దగ్గరగా కూర్చుని ఎన్నో కబుర్లు చెప్తూన్నారు. కామేశ్వరమ్మ జయకి కొసిరి-కొసిరి స్వీట్లు పెడుతోంది.

* * *

కామేశ్వరమ్మ వచ్చి మూడు రోజులయింది. ఆ మూడు రోజుల్లో ప్రభాకరం అప్పు తెచ్చిన వంద రూపాయిలూ ఎగిరి పోయాయి. ఎంతో సంతోషంగా క్షణాల్లా దొర్లింది కాలం....తమ యింటికి యిదివరలో చాలా మంది చుట్టాలొచ్చారు కానీ యింత హాయిగా కబుర్లు చెప్తూ డబ్బు కోసం వెనక్కి లాక్కుంటా వున్నవాళ్ళు ఒక్కరూ లేరు. కామేశ్వరమ్మ వంద రూపాయిల కాయితం అందించి "చూడు బాబూ! కాస్త చిల్లర తెచ్చి పెడుదూ!" అంది. అంతకు ముందే ఒక వందకి చిల్లర కావాలంటే జయ తన యింటావిడ నడిగి తెచ్చింది. వంటావిడ కనుక మహాలక్ష్మి తన భర్తకి తెలియకుండా దాచుకున్న డబ్బు లెక్క చూసి ఓ పది తక్కువ... అంటూన్న కామేశ్వరమ్మ— "మరేం ఫర్వాలేదు. ఆ పదీ తర్వాత యిద్దువు గాని!" అంటూ చిల్లర తీసేసుకుంది.

అబ్బ మా కామేశ్వరి పిన్ని ఎంత మంచిది అనుకుంది జయలక్ష్మి.

బైటకి వెళ్ళిన ప్రభాకరం ఎంతకీ రాలేదు.


"జయా! ఏదో సరుకులు కావాలన్నావుగా! ముందీ కాయితం మార్చి తెచ్చుకుని మిగతాది నాకివ్వు. తర్వాత చూసుకుందాం. ఈ పిల్లలున్నారే....అబ్బ దెయ్యాలంటే నమ్మూ! చూసినవన్నీ కావాలి. అందుకే ఎందుకైనా మంచిదనీ డబ్బు ఎక్కువే వుంచుకుంటాను దగ్గర...." అంటూ పర్సు తెరిచి వంద కాయితం అందించింది కామేశ్వరమ్మ. ఆ పెద్ద బ్యాగ్‌లో ఎన్నో నోట్లు కన్పించాయి జయలక్ష్మికి. అబ్బా అన్నీ వంద కాయితాలే....అనుకుంది ఒకసారి. అదృష్టవంతులు అనుకుంది మనస్సులో.

అలవాటుగా కిరాణా కొట్టు అతను అన్నీ కట్టి యిచ్చి, మరికొందరు రావటంలో జయ అందించిన కాయితం గల్లా పెట్టెలో పెట్టుకుని మిగతా చిల్లర అందించాడు.

జయ కామేశ్వరమ్మ వుదార హృదయానికి వుప్పొంగి పోతూ సామానులు కట్టిన సంచీ బరువుకి చెయ్యి నొప్పెట్టుతున్నా అలాగే మోసుకు వస్తోంది.

వెనకనించి పరుగెత్తుకొచ్చాడు సేటు.

"తల్లీ....నా కొంప ముంచావు. నాకీ నోటొద్దు....మరోటి యివ్వు." అంటూ




హడావుడి చేస్తూంటే నలుగురూ పోగై నారు.

"ఏమైందీ దానికి? సరికొత్త నోటు" అంటూ జయలక్ష్మి సెట్ అవివేకుడని, సరిగ్గా చూసుకోమనీ బిగ్గరగానే చెప్తోంది.

క్షణాల్లో పోలీస్ జీప్ వచ్చి ఆగింది అక్కడ. ఇన్‌స్పెక్టర్ శాంతం లెచ్చి పెట్టుకుంటూ అడిగాడు.

"ఇది మీదేనా? ఎక్కడ సంపాదించారూ?" అంటూ జయలక్ష్మిని పరీక్షిస్తూ.

"అవును! మాదే ...ఎందుకూ?" అంది అప్పటికీ అర్థం కాని జయ.

"మీదేనా! అయితే స్టేషన్‌కి పదండి! అక్కడే అన్ని విషయాలూ చెప్తాం!"

స్టేషన్ అనేసరికి ఖంగారు పడిపోయి "ఇది....ఇది నాది కాదు. ..కామేశ్వరి పిన్నిది, నాకేం తెలియదు." వణికిపోతూ చెప్పింది.

"ఎవరా కామేశ్వరి పిన్ని? రండి.... చూపించండి. మా కళ్ళల్లో దుమ్ము కొట్టి పారిపోతూనే వుంది. ఈసారైనా పట్టుకోవాలి...." హడావుడిగా జయని కూడా జీపు ఎక్కించుకుని యింటికి తీసుకొచ్చారు.


ఇల్లంతా బార్లగా తెరిచి వుంది.

"మీ కామేశ్వరి పిన్ని ఏదో అర్జెంట్ అంటూ యిప్పుడే వెళ్ళిపోయింది" అంది కనకమహాలక్ష్మి.

కామేశ్వరమ్మ తన పరువు పోతుండా పారిపోయింది

అభం-శుభం తెలియని జయలక్ష్మి తన పరువు బజారు పాలైందని శిలా ప్రతిమలా నిల్చి పోయింది. కనకమహాలక్ష్మి గుండె పట్టుకు కూలబడింది. •

## మాదిరెడ్డి సులోచన



(గత సంచిక తరువాయి)

వ్యాపారంలో దొంగతనమూ మోసము లేనివి అసలు జరుగదు. అందరు చేసిందే నేను చేశాను. ఏ వ్యాపారస్తుడు లాభం లేనిదే అమ్ముతాడు చెప్పు? అలా అమ్మిన నాడు అతనికి తినడానికి తిండే ఉండదు. తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్మటం దొంగతనం అయితే అందరూ దొంగలే. నేను చెప్పేది వ్యర్థం.''

"అది వ్యాపారం! దొంగ నోట్లు వెయ్యటం కూడా వ్యాపారమేనా?" వెటకారంగా అడిగింది.

"కావచ్చు. చిన్నవాడు చిన్న తరహాగా చేస్తే, అది దొంగతనం అవుతుంది. పెద్ద వాడు పెద్ద దొంగతనం చేస్తే అది వ్యాపారం అవుతుంది. ప్రపంచమే అలా నడుస్తోంది."

"మీరు చేసేది చేస్తూ పైగా అందరినీ అనడం దేనికి? విదేశ వస్తువులు అమ్మటం

చట్టానికి విరుద్ధం కాదా? ప్రభుత్వం కన్ను గప్పినట్టు కాదా?"

"పెద్ద-పెద్ద పదాలు వాడుతున్నావు సుశీ! ప్రభుత్వం అంటే ఏమిటి?"

"ప్రజలకు రక్షణ కల్పించునది.... బాగోగులు చూచునది."

"చట్టమన్నావే అదేమిటి?"

"ఏమని చెప్పాలి. జీవితానికి కొంత క్రమశిక్షణ అవసరం. అలాంటి క్రమశిక్షణే కొన్ని శాఖలుగా చేసి చట్టంగా మార్చినారు."

"ఓహో! సుశీ! ప్రజలకు రక్షణ కల్పించే ప్రభుత్వం నిన్ను బలవన్మరణం నుండి ఆపలేదే. మానవాళిని క్రమ పద్ధతిలో నడిపే చట్టం నీ జీవితానికి రక్షణ కల్పించ లేదేం?....అవి నిదుర పోతున్నాయా?"

"ప్రభుత్వం చెయ్యలేని పనులు మీరు చేశామని చెప్పుతున్నారా?"

"పొరపడుతున్నావు. బయట యిలాంటివి కోకొల్లలు. అవి చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. అందుకే మన జీవితాన్నే ఉదాహరణగా తీసుకుంటున్నాను."

"ప్రభుత్వం ప్రతి యింటికి వచ్చి బాగోగులు చూస్తుందా? నేను వెళ్ళి నా గోడు చెప్పుకుంటే, నా విషయంలో శ్రద్ధ చూపేది." అన్నది బింకంగా.

"మరెందుకు చెప్పుకోలేదు? మీ వాళ్ళు నీకు చేసిన మోసం బయట ఎందుకు పెట్ట లేదు? వారి రక్షణ లభించేదిగా?"

"చెప్పుకోవచ్చు. ఎవరితో మాట్లాడినా డబ్బు, పరపతి ఉండాలి. అవి రెండు లేని నన్ను నా మాటలను ఎవరు లెక్కచేస్తారు?" అంది అమాయకంగా.

"మళ్ళీ మొదటికి వచ్చావు. పోనీ— ఏ పని చేయాలన్నా డబ్బు కావాలి కదా? అది ఉన్నచోటే న్యాయం వుంది. అది ఉన్నచోటే నిజం వుంది. డబ్బున్న చోటే పరపతి వుంది. డబ్బున్న చోటే అందం వుంది. డబ్బున్న చోటే దేవుడు వున్నాడు తెల్సిందా సుశీ?"

"అందుకని అది సంపాదించుటకు ఏ మార్గం అవలంబించినా తప్పు లేదా?"

"తప్పే....కాని నేను అంత తప్పు చేయలేదు. పాలవాడు యింటికి తెచ్చి పాలు పోస్తాడు. వాడు నీళ్ళు కలిపాడని దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేస్తారు. అక్కడ యస్. ఐ. మంచి వాడయితే వార్నింగ్ యిచ్చి వదులుతాడు. కాస్త బ్రతుకనేర్చిన వాడయితే వాడిని బెదిరించి పది, పాతిక వదిలిస్తాడు. ఇది చిన్న తరహా జరుగుబడి. పాలవాడు

సీరియల్

మోసపోడు. వాడు రాగానే యింట్లో చిన్న పిల్లల దగ్గరనుండి ముసలమ్మలు ఏవో జోకులు : సరబోతారు. అదే పెద్ద-పెద్ద పార్టీలలో అయితే త్రాగడానికి వందలు పోసి సారా బుడ్లు తెస్తారు. రబ్బరు బిం డాలో సిరంజి పెట్టి సగం తీసి నీళ్ళు పోస్తాడు. అది ఎవరికి తెలియదు. 'అహా' అంటే 'ఒహో' అంటూ త్రాగుతారు. తప్పు బయట పడితే నేరం, దాగితే ఒప్పు. అదే కదా రీతి. నేను అవలంబించిన పద్ధతిలో నాకు తప్పు కనిపించలేదు. వారికి సామాన్లు తేవడం చేతవునుగాని అమ్మడం తెలియదు. నాకు పెద్దమనుషులనే వారు చాలా మంది తెలుసు. అమ్ముతాను. లాభాలు చెరి సగం పంచుకుంటున్నాము. ఆ లాభాలలో నాకు కావల్సిందే వుంచుకుంటున్నాను. మిగిలింది బీద ప్రజలకు వినియోగిస్తున్నాను.''

''మీ తప్పుకు పరిహారం చెల్లించుకుంటున్నారు కాబోలు! నాకీ పద్ధతి నచ్చలేదు. మీరెన్ని చెప్పినా నేను ఆమోదించలేను. క్షమించండి. కాని నన్ను ఈ కూపంలోకి ఈడ్చటం ధర్మం కాదు.... వంటరి దాన్ని అయితే ఎలాగో బ్రతికే దాన్ని. నా కాళ్ళకు బంధం వాడినేం చెయ్యాలి. విడి తండ్రి దొంగ, మోసగాడు అని అందరు అంటుంటే ఎలా సహించాలి?''


''సుశీలా! ఇప్పుడు తెలుస్తుంది. నేను చాలా పొరపాటు చేశాను. నిన్ను మోసం చేశాను క్షమించు దురుద్దేశంతో మాత్రం కాదు. అది గ్రహించుకో....చాలా పెద్ద ఆశలు పెట్టుకున్నాను. అనాధగా పెరిగిన నువ్వు తోటి అనాధుల బాధలు అర్థం చేసుకుంటావనుకున్నాను. ఇంకా నువ్వు ఆ స్థితికి రాలేదు. అది నా దురదృష్టం!'' అతని కంఠం నెమ్మదిగా వుంది.

''కాదు. అంతా నా దురదృష్టం. నష్ట జాతకురాలిని.'' అని అడ్డు పడినది.

''నువ్వు ఎప్పుడూ అదృష్టవంతురాలివే. నిన్ను చూచిన మొదటి క్షణంలోనే ఏవేవో భావాలు నన్ను చుట్టుముట్టాయి. నీ చల్లని వడిలో పడుకుని నా కథ వినిపించి సానుభూతి పొంది, మండే నా హృదయాన్ని చల్లార్చుకోవాలనుకున్నాను. కరుడు కట్టిన ఆవేదన కరిగించుకోవాలనుకున్నాను. సమయం రావాలని వేచి ఉన్నాను. ఆ సమయం నా పాలిట శనిగా వస్తుందని ఆశించలేదు. గతం నాస్తి. పది-పన్నెండు రోజులలో నా కేసు గెలుస్తుంది. నా ఆస్తి నాకు వస్తుంది. అదంతా మీకు యిచ్చి వేస్తాను. రాజా పేర వ్రాసి నిన్ను ట్రస్టీగా పెడతాను....''

''ఆస్తి పాస్తులతో మచ్చ తుడిచి వేయబడుతుందా? చెడు పేరు మంచిగా మారుతుందా?''

''నీకు సంఘంలో మంచి పేరే వుంది




సుశీలా! నువ్వు సుధీర్ భార్యగా కాక రాజారామ్ కృష్ణారాయ్ కోడలివి. నీ ఆస్థి పాస్తులు, నీ వంశం అన్నీ చూచి ఎవరూ పేరు పెట్టరు. వేలెత్తి చూపించరు. నేను ఎటో దూరదేశాలకు వెళ్ళిపోతాను.''

''మీ ఆస్తిపాస్తులు నాకు తృప్తి నిస్తాయా? నాకు ఆనందాన్ని కలుగ జేస్తాయా?''

''అది నీ బుద్ధిని బట్టి వుంటుంది.... ఇంకోచోట నీకు శాంతి సౌఖ్యాలు లభిస్తా యని తోచిననాడు నీ పేర వ్రాసిన ఆస్తితో నిరభ్యంతరంగా నీకు నచ్చిన చోటుకు నీకు నచ్చిన వ్యక్తితో వెళ్ళిపోవచ్చు.... రాజాకు రక్షణ కల్పించు. ఇది నేను చేయ దలిచిన ఏర్పాటు. నీకై నీవు యింకేం సూచించినా నాకు అంగీకారమే.'' తన వంతు ఐపోయిందన్నట్టు కూర్చున్నాడు. అతన్ని చూచినవారెవరూ అతడంటే నమ్మరు. గోడకున్న గడియారము టంగు మన్నది, సుశీల అదరిపడి అటు చూచింది. ఒక గంట ఆమె హృదయం పిండినట్లే అయింది. సుధీర్ యెప్పుడు ఉదయం వచ్చినా, ఫలహారము చేసి, నిద్రబోయి లేచి భోజనానికి సిద్ధమయ్యే సమయము. తను యెంత మూర్ఖంగా ప్రవర్తించింది. వాదనకు అతనిమాటలకు అడ్డు వచ్చిందే కాని అతను చెప్పేవన్నీ వినాలి. తను ప్రత్యక్షంగా గురుకులం చూడలేదా? ఘరానాదోపిడి. నెమ్మదిగా అడిగి అతనిని

# జరిగిన కథ

సుశీల చిన్నతనంలోనే తల్లి-తండ్రు లను పోగొట్టుకొని మేనత్త కనకదుర్గమ్మ దగ్గర పెరుగుతుంది. విధివశాత్తు అరవై ఏళ్ళ చలపతితో వివాహం నిర్ణయమవ టంతో యింట్లోంచి పారిపోయింది సుశీల కారు యాక్సిడెంట్‌లో సుధీర్‌తో పరిచయ మేర్పడుతుంది. శీలాన్ని పోగొట్టుకొన్న శశితో చలపతి వివాహమవుతుంది. సుధీర్ ఆదరణలో చదవటమేగాక అతన్ని వివాహం చేసుకుంటుంది సుశీల. దుర్గమ్మ కుటుంబ పరిస్థితి తారుమారైంది. శంకర్ శశి మానసిక శత్రువైనాడు. కుమారుడు దాదా సెంపకంలో జాగ్రత్త తీసు కుంటోంది సుశీల. భర్త పూర్వ వృత్తాంతం అర్థం కాక సతమతమవు తుంది సుశీల. వర్షంలో తడుస్తున్న ఉమాపతి దంపతులను యింటికి తీసుకు వస్తాడు సుధీర్. కోడలి జీవితాన్ని చూసి సంతోషించి కన్ను మూస్తాడు ఉమాపతి. సుధీర్‌పై పోలీసులు నిఘా వేశారు.

—ఇక చదవండి.

ఆ దారినుండి తప్పించవల్సింది పోయి అన్నం ఆదరవులేకుండా వాదులాడుతూ కూర్చుంది. లేచి వంటింట్లోకి వెళ్లింది. కూర చారు చపాతీలు ఉన్నాయి. బియ్యం పొయ్యిమీద పెట్టి బాయిలర్ చూచింది. చల్లారిపోయింది, నీళ్ళు చల్లారిపోయి నాయి. నిప్పువేసింది. పాలు వేడిచేసి ఓవల్టిన్ కలిపి తీసుకుని వచ్చింది. అతను వెళ్ళి రాజాప్రక్కలో కూర్చుని వాడి ముంగురు సవరిస్తున్నాడు. అతనిదుస్తులు మాసి నలిగిపోయి ఉన్నాయి. షేవ్ చేసుకోలేదేమో ముఖం మరీ నీరసంగా కవిపిస్తుంది. "తీసుకోండి" గ్లాసు ముందుకు చాపింది.

"థాంక్స్." అందుకుని రెండు గ్రుక్కల్లో త్రాగేసి గ్లాసు యిచ్చాడు. "దాదా లేడా?" అన్నాడు.

"లేదు ఉదయమే నేను అత్తయ్య వాళ్ళింటికి పంపివేశాను."

"మార్కెట్టుకు వెళ్లా లనుకున్నాను" రెండు చేతులు నెత్తికింద పెట్టుకొని పడు కున్నాడు. ఆమె వెళ్ళింది. ఇస్త్రీబట్టలు స్నానాలగదిలో పెట్టివచ్చింది. బకెట్టు నిండా నీళ్ళు తోడిపెట్టింది. గదిలోకి వచ్చింది. అతనికళ్ళు చెమ్మగిల్లినట్టు కని పించాయి. "స్నానానికి రండి" అన్నది.

"ఇప్పుడు రాలేను, ప్లీజ్! క్షమించు. నాకు పడుకోవాలని ఉంది."

"మీ బట్టలు చూచుకోండి? యెంత



ముమ్ముందో! రాజా లేచాడా మళ్ళీ మీ పైనే దొర్లుతాడు.''

అతనికి సిగ్గు అనిపించింది. యేనాడు తన అశుభ్రతగూర్చి ఎవరిచేత చెప్పించుకోలేదు. లేచి బాత్‌రూమ్‌లో దూరాడు. స్నానంముగించి తడితల తుడుచుకుంటూ గదిలోకి పోబోయాడు.

''భోంచేసి పడుకోండి. వంటయింది''

అతను ఆమెవంక చూచాడు. చీర మార్చింది. ముఖం కడిగి బొట్టుపెట్టుకుందేమో! తేటగా కనిపిస్తుంది. మరి మాట్లాడక వెళ్ళికూర్చున్నాడు. గరిటెడు అన్నం పెట్టుకుని పెరుగు వంచుకోబోయాడు.

''అదేమిటి? కూర. చారుఉన్నాయి.''

''చూచాను. నాకు తినాలని లేదు'' అన్నాడు తలవంచుకునే. అతని చేతిలోని

పెరుగుగరిట లాగి. మరో రెండుగరిటల అన్నం వడ్డించింది. కూర వడ్డించింది. ''ప్రొద్దుటినుండి టిఫిన్‌కూడా లేదు, తినా లవి లేదు'' అని తనూ వడ్డించుకుంది! ఇద్దరి భోజనాలు మౌనంగా ముగిశాయి, రాజా లేచాడు. వాడికి పాలుపట్టి ముఖం కడిగి యెత్తుకుని వచ్చింది. అతను కళ్ళు మూసుకున్నాడు. ''నాన్నా! బెలూన్.... బెలూన్ తేలా?'' వాడొచ్చి తండ్రిమీద పడ్డాడు. "మరిచిపోయాను. తరువాత తెస్తానమ్మా. నీ సైకిలుఎక్కి ఆడుకో.'' అన్నాడు.

''మరివాన్లే'' చేతులు వెనక్కిచాపి అడిగాడు, ''అలాగే! అని వాడి బుగ్గలు ముద్దిడుకుని పంపివేశాడు. వాడు తన సైకిల్‌తో హాల్లోకి వెళ్ళాడు. సుశీల వచ్చి అతని దగ్గర కూర్చుంది.

''ఏమండీ?'' అతను ఏమిటన్నట్టు చూచాడు. ''ఆవేశంలో అన్న మాటలు పట్టించుకోవద్దు. మీరు లేని ఆస్థి నాకెం దుకు? మీరు లేని ప్రపంచంతో నాకేం పని? ఇదంతా ఏమిటి? నాకేం అర్ధం కావటం లేదు. ఆస్థి ఎక్కడిది? పోలీసు లకు పట్టుపడ్డ అతనెవరు? చెప్పండి." అన్నది అతని చేతులు పట్టుకొని.

అతనేం మాట్లాడ లేదు.

''నాపై కోపం వుంటే నాల్గు చావాట్లు పెట్టండి. అంతేగాని యిలా మౌనంగా వుండొద్దు. మీ కంటే నాకెవ రున్నారు?''

ఆమె కండ్లల్లో నీరు తిరిగింది. కొని క్షణాలు నిదానంగా చూచాడు. ''ఏం చెప్పినా అపార్ధం తప్ప అర్ధం కాదు సుశీలా! నా నిర్ణయం చెప్పానుగా. నీకేం భయం లేదు.''

అతని హృదయంలో తల పెట్టి కన్నీ టితో తడిపింది. ''ఆవేశంలో అన్న మాటల నాధారం చేసుకుని నిర్ణయాలు చేస్తారా? మీరు తప్ప నాకేం వద్దండీ ...నా మీద ఏ మాత్రం ప్రేమ అనేది వున్నా నాకు నిజం చెప్పండి... ఎంత తేలికగా నిర్ణయం చేశారు! సుశీలకు డబ్బే ముఖ్యమనుకున్నారా?''

''లేదు సుశీ! నువ్వే పలుసార్లు నన్ను దొంగ అంటూ రెచ్చగొట్టావు'' అన్నాడు ఆమె తల నిమురుతూ.

"పొరపాటండి.... నిజం. మీ మీద అయిష్టంతో అనలేదు'' అన్నది.

''నేనే పొరపాటు చేశాను. మొదటే నేనెవరో చెప్పాల్సింది. లేచి కళ్ళు తుడు చుకో రాజాను చూచి రా. వాడు ఏదో చేస్తాడు.'' సుశీల వెళ్ళింది.

సైకిలు తిరగేసి దాని క్రింద పడుకుని గంభీరంగా పరీక్ష చేస్తున్నాడు. చేతిలో చిన్న పుల్ల వుంది. భర్తను పిలువాలను కునే లోపలే వాడి ఏకాగ్రత చెడింది.... బయట ఎవరో తలుపు తట్టారు. వెళ్ళి తలుపు తీసింది. కూరగాయల బుట్టతో దాదా వచ్చాడు.




shilpi hpma 51/71 tel

"ఊర్కెనే హడలిపోయారు. వాళ్ళు అంతా నిక్షేపంలా వున్నారు" అని లోపలికి వచ్చాడు.

"సరే. మీ చిన్నమ్మగారుంటారు." అతని మాటకెదురు చూడకుండానే వెళ్ళిపోయినది.

అమ్మాయిగారు విచిత్రంగా ప్రవర్తిస్తున్నదన్న ఆశ్చర్యంగా చూచాడు. రాజాను ఎత్తుకుని పెరడువైపు వెళ్ళిపోయాడు.

"దాదా వచ్చినాడు. ఇక యిద్దరూ కాలక్షేపం చేస్తారు." అన్నది మీరు ప్రారంభించవచ్చు నన్నట్లు చూస్తూ.

"మాది ఢిల్లీ దగ్గర చిన్న గ్రామం. దానికి మా తాతగారు జమీందారు. ఆ చుట్టు ప్రక్కల భూములు, తోటలన్నీ మావేనట. తాతగారికి అయిదుగురు కుమారులు. అందరూ తోటలు, భూములూ చూచుకుంటూ హాయిగా కాలక్షేపం చేస్తే జమీందారి నిలవదని తలచారుట. ఢిల్లీలో బట్టల కొట్లు పెట్టించి దానికి మా పెదనాన్నగారిని యజమాని చేశారట. రెండో పెదనాన్నగారు కొంచెం మందమతి. ఆయనను వ్యవసాయం చూచుటకు నియమించినారట. మూడో పెదనాన్నగారిని చదువులకని విదేశాలు పంపితే ఆయన అక్కడే సెటిల్ అయిపోయారు. మా నాన్నగారు నాల్గో ఆయన. ఎగుమతి-దిగుమతి వ్యాపారము చేస్తూ భారత దేశం అంతా తిరిగినారట. మా బాబాయి చిన్నవాడు. చదువుకువాడు. ఒకసారి నాన్నగారు హైద్రాబాదు వచ్చినారు; ఇక్కడే కొన్నాళ్ళు వుండవల్సి వచ్చింది. ఆయన వుండే యిల్లు కూడా ధనవంతులదే. పత్తర్ ఘట్టిలో వుంది. ఆ యింటి ఆడబడుచును చూడటం తటస్థించింది. ఇరువురికి యిష్టమయింది. వివాహం చేసుకున్నారు. దానితో అమ్మ పుట్టినింటికి దూరం అయింది. మా యింటికి రావలదని చెప్పివేసినారు."

"బాగా ధనవంతాలన్నారు. విద్యావంతులై యుంటారు కదా! మీ నాన్నగారు వారి అంతస్థుకు తగినవారే కదా!"

"అది యిప్పటి మాట. ముప్పై సంవత్సరాల క్రితం యింత అభివృద్ధి ఎక్కడ? ధనవంతులందరూ ఉన్నతాశయాలు కుల మత బేధాలు లేకుండా వుంటారా? ఇప్పుడు నిజాము ప్రభుత్వం స్త్రీలకు ఘోషాలుండేవిట. నలుగురి ఎదుట భర్తను మాట్లాడించడం తప్పుగా భావించే వారుట. అమ్మ నాన్నగారితో ఢిల్లీ వెళ్ళిపోయింది. అక్కడ కూడా పరిస్థితులు తారుమారు అయ్యాయి. ఘజియాబాద్ దొరల పుత్రికను పెద్ద కట్న కానుకలతో నాన్నగారికై కుదిర్చి ఉంచారు తాతగారు. భార్యాసమేతుడై దిగిన కుమారుడిని చూచి మండిపడినారు. ఆస్థియందు ఆసక్తిగల అన్నలు కూడా నాన్నగారిని హర్షించలేక పోయినారు. కట్టుబట్టలతో అమ్మా, నాన్నా హైద్రాబాద్ చేరి వ్యాపారం

ప్రారంభించినారు. వారికి లోటు లేకుండా గడిచిపోయేది. అలాంటి సమయంలోనే నేను పుట్టినాను. తాతగారి మనసు మారినది. ఆస్థి పంపకం చేసేటప్పుడు నాన్నగారి వాటా నేను పెరిగి పెద్ద అయిన తరువాత నాకు చెందాలని వ్రాసినారు. అది ప్లీడరుగారి వద్ద వుంచి ఆయన మరణించినారు. ఆయన మరణించగానే అన్నతమ్ములంతా ఎప్పటివలెనే కలిసి మెలసి వున్నారు. నా వంతు భూములను మా బాబాయి చూస్తూ వుండేవారు. నాన్న, చిన్నాన్న కలిసి వారి మకాం విశాఖపట్టణం మార్చినారు. అక్కడ హార్బరుంది, వ్యాపారానికి అనుకూలంగా వుంటుందని. అక్కడే నా తరువాత యిద్దరు తమ్ములు పుట్టి పోవటం అమ్మ ఆరోగ్యం, దెబ్బ తినటం జరిగింది. ఇక తమకు సంతానం కలుగదని తెలుసుకున్న అమ్మా, నాన్నా నన్ను అపురూపంగా పెంచ సాగినారు. అమ్మ, నాన్న మాత్రం హిందీ, తెలుగు మాట్లాడేవారు. మిగిలిన వారమంతా తెలుగే మాట్లాడేవారము . బాబాయి కుటుంబం కూడా తెలుగు నేర్చుకున్నది, నా చదువు తెలుగులోనే నేను మొదటిసారి పరీక్ష ఫస్టు క్లాసులో పాసయినప్పుడు నాన్నగారి సంతోషం యింతా అంతా కాదు. అమ్మ వద్దన్నా వినకుండా పెళ్ళి అంతా పార్టీ చేశాడు లవి మగాచ్చ రాని రోజులు. ఒక రాజాలా గడిచిపోయింది బాల్యం. నేను కాలేజిలో అడుగు పెట్టాను. అమ్మ ఆరోగ్యం దెబ్బ తిన్నది. దిగులుగా వుండేది. వ్యాపారమంతా బాబాయి కప్పగించి, నాన్నగారు హైద్రాబాద్‌లోనే ఎక్కువగా వుండేవారు. ఆంధ్ర ప్రదేశ్‌గా మారి, శరవేగంతో అభివృద్ధి పొందుతున్న పట్టణం. అమ్మకు విశ్రాంతిగా వుంటుందని, పట్టణానికి దూరంగా ఈ స్థలం కొని యిల్లు కట్టించారు. ఆయన ఎన్ని చేసినా అమ్మను దక్కించుకోలేక పోయినారు. మొదటిసారి అమ్మ వంక చుట్టాలను అమ్మ వద్దే చూచాను. నాన్న వాళ్ళను పలుకరించ లేదు. అమ్మమ్మ కాబోలు వణుకుతూ వచ్చి నన్ను దగ్గరకు తీసుకుని కంట తడి పెట్టింది.'' అతనీ కనులు అశ్రుపూరితాలు అయ్యాయి. ఆనాటి సంఘటన గుర్తుకు వచ్చినదేమో తన కొంగుతో కన్నీరు వత్తినది సుశీల. తన తల్లి పోవటం గుర్తుకు వచ్చింది. తరువాత ఎవరి దారులు వారివి. ఒకసారి మాత్రం అమ్మమ్మను చూచి వచ్చాము. అమ్మను తలుచుకుని బాధ పడరాదని నాన్నగారు నాకు ఎన్నో సదుపాయాలు కలుగచేసినారు. నా భోజనం మొదలగునవి ఆయన స్వయంగా చూస్తే గాని తృప్తిగా వుండేవి కాదు. నా చదువు, నా లోకం వేరు. ఇంటి విషయాలు నాన్నగారి విషయాలు పట్టించుకునే వాడిని కాను. బి. ఏ చదువుతున్నప్పుడు, మా స్నేహబృందం కలిసి ఏదో ఒక పనిచేసేవారం. సైకిళ్ళ విప్పటం, మళ్ళీ అసెంబుల్

చెయ్యటమూ మెకానిజంలో ఇంటరెస్టు పెరిగింది. "పోనీ-వాడి వయసెంత? బి. ఏ చేసి ఇంజనీరింగులో చేరుతాడు. లెక్కల గ్రూపేగా?" అన్నాడు. నేను అలాగే చేరాలని ఉబలాట పడేవాడిని. పరీక్షలని దీక్షగా చదువుతున్నాను. ఇంట్లో ఏం జరిగేది తెలియదు. ఆ రోజు పొద్దుట, సాయంత్రము నాన్నగారు కనిపించలేదు. అప్పుడు ఆరా వచ్చింది. యెక్కడున్నారని పనివారిని అడిగాను. చాలా కాలంనుండి ఉన్న పని అవ్వ నెమ్మదిగా నా వద్దకు వచ్చింది. 'బాబూ! నాన్నగారు మీతో చెప్పొద్దని కోపగించారు ఈమధ్య ఆయనకు తరుచూ గుండెనొప్పి వస్తుంది. రాత్రి చాలా బాధపడ్డారు: తెల్లవార్లు డాక్టర్లు వారివద్దే ఉన్నారు. భయంగా ఉంది. "దాని మాటలు విని తింటున్న కంచములో చెయ్యి కడిగివేసి ఆయనగది లోకి వెళ్లాను. గుమస్తాతో నెమ్మదిగా మాట్లాడుతున్నారు. "సుధీ! నువ్వు వచ్చావా? కొంచెం ఒంట్లో బాగుండక నేను రాలేకపోయానురా. నీ ఆరోగ్య మెలా ఉంది? పరీక్షలు అంటూ భోజనం చేస్తున్నావా లేదా?"


"నాకేం నాన్నగారూ దుక్కలా ఉన్నాను. మీకు రాత్రి అంత నొప్పివస్తే నాకు చెప్పలేదేం?" అన్నాను కోపంగా.

ఆయన నాచెయ్యిపట్టి దగ్గరకూర్చుండ బెట్టుకున్నాడు. "ఒట్టి ఆవేశపరుడవు. యెట్లా బ్రతుకొతావో ఏమో. నీ కెవరు చెప్పినారు? నాకు కొంచెమే నొప్పి.... డబ్బున్నవాళ్ళము కాబట్టి హడావుడి." ఆయన కప్పిపుచ్చుకున్నా ఆయన మాట్లాడిన మాటలే యెంత ఆయాసంగా ఉన్నాయో తెలుసుకున్నాను. రాత్రులు చదువుతూ ఆయనగదిలోనే గడిపేవాడిని. ఆయన తృప్తిగా నిట్టూర్చేవారు. పదిహేను రోజులు పరీక్షలు జరిగాయి. ప్రొద్దుటమాత్రం ఆయనకు చెప్పి వెళ్ళేవాడేని కాని, ఆయన ఆరోగ్యం గురించి అంతగా పట్టించుకోలేదు. నా పరీక్షలు ముగిశాయి. జీవితములో పరీక్ష మొదలయింది. నాన్నగారి పరిస్థితి విషమించినది. నన్ను బాబాయిచేతిలో పెట్టి కన్ను మూశాడు. నాకు ప్రపంచమంతా చీకటిగానే కనిపించింది. "అన్నగారు తిరిగిన ఈ ప్రదేశంలో ఉండలేనురా." అని బాబాయ్ మొసలి కన్నీళ్ళు కార్చినాడు.

---

జడ్జి: నువ్వెంత పెద్ద తప్పు చేశావో నీకు తెలుసా?

దొంగ: తెలుసండి. జేబు కత్తిరించబోయి చూసుకోకుండా వేలు కత్తిరించేశాను.




నిజమేనని నమ్మినాను. వ్యాపారమంతా అప్పటికే మందకొడిగా సాగుతున్నది. అంతా డబ్బుగా మార్చి ఢిల్లీ చేరుకున్నాము. నేను ఉద్యోగానికి తిరుగుతున్నాను. ఆ సంవత్సరం చదువు ఆగిపోయింది.''

అతని మాటలు పూర్తికాకముందే రాజా వచ్చాడు. ''దాదా! అపచ్చి....'' దాదా, ట్రేలో పలహారం కాఫీ తెచ్చాడు. సుశీల దూరం జరిగికూర్చున్నది, అతను స్టూలు జరిపి, అవి పెట్టినాడు. ''రాత్రికి ఏం చెయ్యమంటారమ్మా?'' అని అడిగినాడు.

''నీకిష్టమయినదేదయినా చెయ్యి'' అనగానే అతను వెళ్ళిపోయాడు.


''లేవండి'' అన్నది.

''పడుకునే తినాలనిలేదు. కాఫీ చాలు'' అన్నాడు లేచి కూర్చుంటూ.

''మీరు భోజనం కూడా సరిగ్గా చెయ్యలేదు. ఇంత బాధను మనసులో దాచుకుని ఎలా తిరుగుతున్నారండీ? నన్ను కూడా పరాయిదానిలా భావించారా?''

''గతించినది చెప్పుకుని ఏం లాభం?'' ఆమె అందించిన ప్లేటు అందుకున్నాడు.

(సశేషం)



దసరా కలకత్తాలో చాలా వైభవంగా జరుగుతుంది. మా చెల్లాయిని రమ్మన్నాను. ఆమె కూతురు పాపాయికి నాలుగైదేళ్ళ వయస్సే. దాని బుర్ర నిండా ఆలోచనలే. వచ్చి రావడంతోనే కలకత్తా అంతా చూపించమని కూర్చుంది.

చూచినవన్నీ ఆమెకి విచిత్రంగానే కనుపించాయి. ఈ రోడ్లు ఎందుకింత పొడుగా ఉన్నాయి? రోడ్డు మధ్య చెత్త కుప్పలెవరిలా పోసేరు? ఈ వూళ్ళో పాకీ వాళ్ళు లేరా? బస్సుకు పట్టుకు వేలాడితే పడిపోరా? ఆ అబ్బాయి తొడుక్కున్నది బ్లౌజా షర్టా? వాడి జుత్తు చెంపల మీద నుండి జారి పోతున్నాదేమి? ఆవిడకంత పెద్ద సిగముడి ఎలా వచ్చింది? బుబ్బు

రోలు పొత్తం జుత్తులో పెట్టి చుట్టేసు కున్నాదా? రోడ్లు నిండా యింత మంది ప్రజలెందుకున్నారు? ఈ వూరు వాళ్ళకి పనీ పాటూ లేదా?

ఈ విధంగా అన్నీ ప్రశ్నలే. అన్నిటికీ ఏదో సమాధానం చెప్పక తప్పలేదు.

ట్రాములో కూర్చున్నాం. ఎదురుగా బెంచీపై ఒక వ్యక్తి కూర్చున్నాడు. అతడు గెడ్డం సూదిగా మొన తేరేటట్లు పెంచుకున్నాడు. పాపాయి వాడి వైపు ఎగాదిగా చూచింది, "వాడెందు కలా గెడ్డం పెంచేడు?" అని అడిగింది.

'ఎవడివెర్రి వాడికానందం' అనేశాను.

ఒక్క నిమిషం ఆగి "వాడెవరు?" అన్నది, ట్రాములో ఉన్న ప్రతి మానవుడి పుట్టుపూర్వోత్తరాలూ నాకు తెలిసి ఉన్నట్లు ఏదో ఒక సమాధానం.

చెప్పేస్తే ఊరుకుంటుంది కదా అని "అతని పేరు జాన్" అనేశాను.

అతనెక్కడికి వెళ్తున్నాడని వెంటనే ప్రశ్న.

ఒక అబద్ధం ఆడిన తరువాత మరొక అబద్ధం ఆడడానికి వెనుదీయడమెందుకూ? "బాలీగంజ్" అని జవాబు చెప్పేను.

"ఎందుకూ?" అని మళ్ళీ ప్రశ్న.

"వాళ్ళ అక్కయ్యగారింటికి."

"వాళ్ళక్కయ్యగారింట నా లాంటి పాపా[illegible]రా?"

"[illegible]"

"[illegible] మామయ్యగారింటి[illegible] రాడే[illegible]దేమి"

"వాళ్ళ[illegible] వెళ్తున్నాడు.

ట్రాములో ఎవరికీ తెలుగు రాదు కనక నేనూహించగలిగినంత వరకూ జాన్ కథ చెప్పేశాను. ఈ జనాబులన్నీ వేరు చేసి కూర్చుతే ఒక చక్కని కథానిక అవుతుందా అనిపించింది.

గొప్ప రచయితలందరకూ అటువంటి పాపాయిల సహాయం ఉండి తీరాలను కున్నాను. ఇంతలో ట్రామ్ ఆగిపోయింది. పాపాయి మాత్రం ఆగదు. నాకు తెలుసును. ఒక్క గుక్కలో ఆమె అడగబోయే ప్రశ్నలకన్నిటికీ సమాధానాలు చెప్పడం మొదలు పెట్టేను. "ఎవరో చెయ్యి ఊపేరు. గందరగోళం అంటే పోలీసువాళ్ళు తుపాకులు పేల్చేరు. ఎవరో తుంటరులు వాళ్ళపై బాంబులు రువ్వడం వల్ల పోలీసులు కాల్పులు జరిపేరు" అన్నాను.

బాంబుల పేరు వినగానే పాపాయి ఉలిక్కి పడ్డది. "ఎవరా తుంటరులు? ఎందుకు బాంబులు విసిరేరు?" అన్నది.


గట్టి ప్రశ్న. ఏం చెప్పాలో నాకు తోచలేదు. నాల్గు ప్రక్కలా చూపి ఒ నవ్వు నవ్వేశాను. అదే తన ప్రశ్నకి సమాధానంగా అంగీకరించేటంతటి అమాయకురాలు కాదు పాపాయి.

"ఎందు[illegible] బాంబు[illegible] విసిరేరూ?" అని మళ్ళీ అడిగింది.

నాకు [illegible]. "[illegible] యిలాంటివి జరుగుతూ ఉంటాయి. [illegible] కత్తా [illegible]" అన్నాను.

# పదబంధ ప్రహేళిక

**శ్రీ శ్రీ**



## ఆధారములు

### అడ్డము

1. సిద్ధాంతి (గురుద్వయం)
2. వజ్రం
6. బీడీల్లో ఏదైనా
7. అహింసాయుధం
9. గజేంద్ర మోక్షానికి కారణం
12. వి. ర. సం. చిహ్నంలో ఉంది
14. ఇతిదోక యిల్లు
15. అన్నానంతరం మరో మద్రాసు డాక్టరు
16. పొమషా వాకి ఫర్మానా
17. నోట్లోనూ, నోట్లోకీ
18. ఏ రంగో చెప్పు
20. ఓం మరచీ
21. కావేరికి ఆ పొదం
22. సినీమాల వాళ్ళలో చాలా మంది
23. ఈయన యింటి పేరు శ్రీపాద

### నిలువు

1. పూర్వ సహోదరులు
3. పెళ్ళి ఎద్దుల్లో ఒకటి
4. పేదల హరికథల్లో ప్రవహిస్తుంది
5. నేస్తమా
8. పల్లెటూరి పిల్ల
10. మానవుని రేపు
11. 2 × 2 = 4 మాత్రం
13. విప్లవం తెస్తాయి
17. ఉపతాగాలు
18. పిల్ల—చల్లగా వీస్తుంది
19. తెలుగు బోండా
20. తెలుగు యతి

ప్రతి నెల 15 వ తేదీ లోగా పూరించిన వాటిని మాకు చేరవలయును.
ఆల్ కరెక్టు వాళ్ళకు ఒక 'జ్యోతి'ని బహుమతిగా ఇవ్వగలం.

# అక్టోబర్ నెల పజిల్ క్లూ

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| అ | న | గా | ■ | ■ | ర | సా | య | నం |
| రి | ■ | రె | మా | ■ | వి | రి | ■ | డూ |
| కా | రు | ■ | దౌ | వి | క | ■ | దా | రి |
| బు | జ | ప్ర | ■ | ష్ల | ■ | క | డి | ■ |
| ■ | ■ | పం | తు | వ | రా | శి | ■ | ■ |
| ■ | లం | చం | ■ | క | ■ | క | పొ | తం |
| రై | క | ■ | క | వి | త | ■ | రా | జా |
| వ | ■ | మా | ల | ■ | తి | కృ | ■ | వూ |
| త | ను | వు | బు | ■ | ■ | ప | న్ని | రు |

ఆల్ కరెక్ట్

1 గొడవ శ్రీ నాగేశ్వరరావు, మద్రాసు. 2. శ్రీమతి సరస్వతీ భానుప్రకాష్. హైద్రాబాదు. 3. వల్లూరి విజయకుమార్, మద్రాసు. 4. అణ్ణాజిబసప్ప, హైద్రాబాద్. 5. సుసర్ల రాజరాజేశ్వరి, మద్రాసు. 6. ఎం. టి. భగవాన్, మాలికిపురం. 7. కె. లక్ష్మీరావ్, మద్రాసు.

ఒక తప్పు

1. కె. కె. ప్రసాద్, సికింద్రాబాద్. 2. పి. శీతారామయ్య, గుణదల. 3. టి. నాగభూషణరావు, చిలకలూరిపేట. 4. ఎస్. రామకృష్ణ, విజయనగరం. 5. వి. రాజ్యశ్రీ, వరంగల్. 6. పి. రేవతి, నరసారావుపేట. 7. కె. సూర్యనారాయణ రెడ్డి, కొమరిపాలెం. 8. ఎ సీతామాళి, అనంతపురం

---

డ్రూడిల్:

సమాధానాలు :

AAA సీమ టపా కాయ, BBB కాకర పూ వత్తులు, CC పాం యంలు (లేక) బిళ్ళలు, DD భూ చక్రం, EE విష్ణు చక్రం, FF చిప్ప గింతుదు, GG చిచ్చు బుడ్డులు, HH ఆటం బాంబ్, K రాకెట్, L విమానం.

# కండక్టరు కొడుకు కలెక్టరవుతాడా!

సిటీ బస్సర్వీసు కండక్టరు కనకారావు కొడుకును కాలేజీలో చేర్పించాడు. యజమాని మాణిక్యాలరావు ఎదురయ్యాడు.

"వాణ్ణి పనిలో పెట్టకండా కాలేజీకేస్తావా—వాడేం కలెక్టరు చెయ్యాలా గవర్నరు చెయ్యాలా—మధ్యలో డబ్బులేక చదువు మానిపించే బదులు...." అన్నాడు.

కనకరావు, "నా చిన్నప్పుడలాటి ఇబ్బంది వచ్చే చదువు మానేసి కండక్టరయాను—అంచేతే మావాడు పుట్టిన ఏడే వాడి చదువు కోసం భీమా చేశానండి. మొన్ననే ఆ పాలసీ పండి అయిదువేలు చేతి కొచ్చింది" అన్నాడు.

"ఎంత జాగర్త పడ్డావయ్యా—ఈ లెక్కన వాడు కలెక్టరయినా ఆశ్చర్యంలేదు" అని మెచ్చుకున్నాడు యజమాని.

జీవితభీమాను
మించినది మరియేదియు లేదు



# సినిమా

సత్య చిత్ర సమర్పించు

"తాసిల్దారుగారి అమ్మాయి"

తాత తాసిల్దారు చేస్తే తండ్రి కండక్టరయ్యాడు. ఆ కండక్టరు కొడుకు కలెక్టరవుతాడా? శ్రీమతి కాలివిపాటి విజయలక్ష్మి రాసిన 'విధి విన్యాసాలు' నవల ఆధారంగా నిర్మించ బడింది చిత్రం!

తాసిల్దారుగారి అమ్మాయి-'విధి విన్యాసాలు' నవలకు నాయకి పాఠకుల్లో విపరీతమైన సంచలనం తీసుకు వచ్చిన యీ నవల సినిమాకు చాలా బాగుంటుందని అనేక మంది ఉత్తరాలు రాశారు.

ఈ నవలలో ఒక విశేషం ఉంది. దీన్ని సినిమాకని రాయలేదు. ఓ కథ కోసం కథగా రాయబడింది. సినిమాకని రాసి ఉంటే అటూ, యిటూ వంకరలు తిరిగి ఉండేదేమో?....

మానవ జీవితం విధి వశం! లేకుంటే శ్రీరామ చంద్రమూర్తి లాంటి ఏక పత్నీ వ్రతుడికీ, సీతమ్మ లాంటి పతివ్రతకీ వియోగం ఎందుకు సంభవిస్తుంది?— విధి విన్యాసం?

దేవుళ్లే యీ విధి విన్యాసాలకు తల వంచుతుంటే "తాసిల్దారుగారి అమ్మాయి" గొప్పేమిటి?.... తనూ తల వంచింది.

శ్రీరామచంద్రుడు సీతాదేవిని విసర్జించాడు. తాసిల్దారు గారమ్మాయి భర్తను విసర్జించింది. కారణాలు లక్ష ఉండచ్చు! ఏమీ లేక పోవచ్చు. ఒకటి మాత్రం నిజం!— విధి విన్యాసం?

మళ్ళీ అదే విధి చల్లని చూపు చూసిన నాడు అడ్డులన్నీ తొలగి పోయి తిరిగి కలుస్తుంది భర్తను.

శ్రీరాముడి కథలో దైవత్వం ఎంత ఉందో "తాసిల్దారు గారి అమ్మాయి" కథలో మానవత్వం అంతఉంది. మిమ్మల్ని నవ్విస్తుంది. కవ్విస్తుంది. కంట తడి పెట్టిస్తుంది.

"విధి విన్యాసాలు" నవలలో ఉన్న విశేషాంశం యిదే!

ఆంధ్ర ప్రేక్షకులకి ఒక చక్కని

చిత్రం చూపించాలన్న ధ్యేయంతో ఈ నవల హక్కులు కొని, మంచి చలన చిత్రంగా సత్య చిత్ర సంస్థ పేరిట 'తాసిల్దారుగారి అమ్మాయి'గా సమర్పిస్తున్నారు నిర్మాతలు శ్రీయుతులు సత్యనారాయణ, సూర్య నారాయణ.

ఈ చిత్రంలో జంటలు:

జమున శోభన్‌బాబు చంద్రకళ. నాగభూషణం నిర్మల, రాజబాబు వర లక్ష్మి (జూ). రావి కొండలరావు రూపిణి. సాక్షి రంగారావు పుష్పకుమారి, నవంబరు 12వ ఆంధ్రప్రదేశ్ అంతటా లక్ష్మి ఫిలింస్ ద్వారా విడుదల అవుతున్న యీ చిత్రంలో ఆచార్య ఆత్రేయ ఆణి ముత్యాల్లాంటి పాటలు ఆ పాటలకు మహా దేవన్ మధురమైన బాణీలు ఒక ప్రత్యేక ఆకర్షణ। కెమెరా స్టార్ యస్. వెంకట రత్నం.

'ప్రేమనగర్' చిత్రాన్ని కావ్యంలో రూపొందించినసాంకేతికనిపుణుల చక్కని టీమ్ వర్క్‌తో యీ చిత్రం నవరసభ రితంగా తయారయి మీ ముందుకు వస్తున్నది.

మంచి చిత్రాలను కోరే ప్రేక్షకులకి శ్రీ కె. యస్. ప్రకాశరావు దర్శకత్వం లో వెలువడు తున్న మరో మచ్చుతునక తాసిలారు గారి అమ్మాయి.



"తాసిల్దారు గారి అమ్మాయి"
శోభన్‌బాబు, జమున

## లెనిన్‌బాబు దర్శకత్వాన తమ్మారెడ్డి రంగల చిత్రం

నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి రవీంద్ర ఆర్టు పిక్చర్స్ బ్యానర్‌తో నిర్మి స్తున్న రంగుల చిత్రం పాటల రికార్డింగ్ ప్రారంభమయింది.

ఈ చిత్రానికి కృష్ణమూర్తి గారి కుమా రుడు లెనిన్‌బాబు దర్శకత్వం వహించడం ఒక ప్రత్యేకత.

తమ్మారెడ్డి కృష్ణమూర్తి నిర్మించిన అయిదు చిత్రాలూ హిట్ కావడం, వారికి

సహనిర్మాతగా, సాంకేతిక సలహాదారుగా యువకుడు లెవిన్‌బాబు విశేషానుభవం గడించిడం మరో విశేషం.

జెమినీ స్టూడియోస్‌లో అక్టోబరు 19 డాక్టర్ సి. నారాయణ రెడ్డి వ్రాసిన —

"చక్కని చిన్నవాడే చుక్కల్లో చందురూడే

మెరుపల్లె మెరిసేదే తొలకరి వానల్లే కురిసేదే"

పాటకు సంగీత దర్శకులు టి. చలపతి రావు చక్కని సరాగాలు కూర్చగా పి. సుశీల పాడారు.

హైద్రాబాద్ సారధి స్టూడియోలో అక్టోబరు 26 నుంచి షూటింగ్ ప్రారంభమైన ఈ కుటుంబగాధా చిత్రంలో నాగేశ్వరరావు, వాణిశ్రీ హీరో, హీరోయన్లు. ఇంకా ఈ చిత్రంలో కృష్ణ, నాగభూషణం, సత్యనారాయణ, పద్మనాభం, అల్లు రామలింగయ్య, బాలకృష్ణ, రావి కొండలరావు, రమాప్రభ, వెన్నిరాడై నిర్మల మొదనగు వారు ప్రధాన తారాగణం.

రచన: పినిసెట్టి పాటలు; సి. నారాయణ రెడ్డి, కొసరాజు; ఫొటోగ్రఫీ; ఎస్. వెంకట రత్నం; సాంకేతిక వర్గం

శిక్ష

శ్రీమతి మాదిరెడ్డి సులోచనగారి "శిక్ష" సీరియల్ నవల హక్కులను పొంది రవిశశంకర్ పిక్చర్స్ వారు చలన చిత్రంగా నిర్మిస్తున్నారు. అఖిల భారత ఖ్యాతి నార్జించిన ప్రముఖ దర్శకులు శ్రీ ఎ. భీమ్‌సింగ్ స్క్రీన్‌ప్లే సమకూర్చగా సంభాషణలు పినిసెట్టి వ్రాశారు, జమున, హరనాథ్, గుమ్మడి, సూర్యకాంతం ముఖ్యపాత్రలు ధరిస్తున్న ఈ చిత్రానికి సంగీతం ఘంటసాల, కళ, పి. పి. రాయ్ చౌదరి, కూర్పు భక్తవత్సలం, దర్శకత్వం బి. ఎస్. నారాయణ, నిర్మాత: వై. సుసీల్ చౌదరి.

త్రిమూర్తి ప్రొడక్షన్స్

కలర్ చిత్రం

ఉత్సాహవంతులయిన యువకులు శ్రీ పి. బాబ్జి, శ్రీ జి. సాంబశివరావులు "త్రిమూర్తి ప్రొడక్షన్స్" పేరిట చిత్ర నిర్మాణసంస్థను స్థాపించారు. ఈ సంస్థ ప్రముఖ నిర్మాత శ్రీ డూండీ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్నది. ఈ చిత్రంలో 'శుభ' అనే కొత్త అమ్మాయికి కథానాయకిగా అవకాశం కల్పిస్తున్నారు.

మరాఠీ భాషలో అనేక అవార్డులు గెలుచుకున్న 'అపరాధ్' చిత్రం ఆధారంగా యీ చిత్రం పూర్తిగా రంగుల్లో నిర్మించబడుతున్నది. ఉత్సుకతను రేకెత్తిస్తూ అసాధారణ కథాంశంతో సాగిపోయే యీ చిత్రంలో కృష్ణ కథానాయకుడు. మిక్కిలినేని, నాగయ్య, ప్రభాకర రెడ్డి, కె. జగ్గారావు, ఛాయాదేవి యితర

ముఖ్య భూమికులకు యింతవరకు ఎన్ను కోబడ్డారు.

సహజ వాతావరణంలో పూర్తిగా అవుట్‌డోర్స్‌తో సుందర ప్రకృతిలో నిర్మించే యీ రంగుల చిత్రం షూటింగ్ అక్టోబరులో ప్రారంభించి. డిసెంబరు మాసాంతానికి పూర్తి చేయాలనే సంకల్పంలో వున్నారు నిర్మాతలు.

స్క్రీన్‌ప్లే: పి. ఢూండీ, దర్శకత్వం: పి లక్ష్మీదీపక్, మాటలు: పెంచోరావ్. పాటలు, కొసరాజు, దాశరధి, ఆరుద్ర, సంగీతం: యస్. పి. కోదండపాణి, కెమెరా: రాజు, కూర్పు: ఎస్. ఎస్. ప్రకాశం నిర్వహించే యీ చిత్రానికి కెమెరా పర్యవేక్షణ, సాంకేతిక సలహాదారుడు: రవీకాంత్ నగాయిచ్.


శ్రీఫిలింస్ ద్వారా యీ చిత్రంఆంధ్ర ప్రదేశ్ అంతటా విడుదలఅవుతుంది.



రవిచిత్ర ఫిలిమ్స్‌వారి "మొనగాడొస్తున్నాడు జాగ్రత్త"లో త్యాగరాజు, రాజసులోచన,

## అమ్మమాట

మంచీ చెడుల మధ్య నలిగిపోయే సమస్యలు ఎక్కువగా ఆడదానికే ఎదురవుతూంటాయి, అందుకే ఆడదాని బ్రతుకు లేత అరిటాకుతో పోల్చారు. పవిత్రమైన స్త్రీ జీవితాన్ని సెంటిమెంటునూ జతచేసి ఆడజన్మ చిత్రాన్ని నిర్మించిన విజయలక్ష్మి మూవీస్ వారు 'అమ్మ మాట' చిత్రాన్ని ఎంతో చక్కని యితివృత్తంతో నిర్మిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం నెరపిన పీ. రామచంద్రరావు బి. ఏ; (అనర్స్) దర్శకత్వం వహిస్తున్నారు. భమిడిపాటి రాధాకృష్ణ సంభాషణలు సమకూర్చారు.



విజయా యింటర్నేషనల్ వారి "ఘర్ ఘర్ కీ కహానీ" లో రాకేష్‌రోషన్, భారతి.

శోభన్‌బాబు, వాణిశ్రీ, రాజ్‌బాబు, సావిత్రి, నాగభూషణం, నాగయ్య, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, మాస్టర్ ప్రభాకర్, సుజాత, బేబీ శ్రీదేవి, బేబీ లత ప్రభృతులు నటించిన ఈ చిత్ర నిర్మాణం త్వరలోనే పూర్తయి విడుదల కానున్నది.

ఈ చిత్ర నిర్మాత శ్రీ డి. వి. యస్. రాజు.

అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైజెస్‌వారు నవయుగద్వారా యీ చిత్రాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో విడుదల చేయనున్నారు.

## గజేంద్ర ఆర్ట్ పిక్చర్స్ తొలి చిత్రం ప్రారంభం

గజేంద్ర ఆర్ట్ పిక్చర్స్ బేనర్‌తో శ్రీయుతులు జి. వి. ప్రభాకర్, దేవరాజు సంయుక్తంగా నిర్మిస్తున్న సాంఘికచిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం వీనస్ స్టూడియోలో సెప్టెంబరు 2న అత్యుత్సాహంగా జరిగింది.

శ్రీ సరస్వతి చిత్రనిర్మాత నల్లి వెంకట్రావు కెమెరా స్విచ్ ఆన్ చేయగా వరంగల్ పురప్రముఖులు శ్రీ వి.బి.ఎస్.



శ్రీ. యం. బాలయ్య సమర్పించు అమృతా ఫిలింస్ వారి "చెల్లెలి కాపురం"లో మణిమాల.

శర్మ క్లాప్‌కొట్టారు. ఈ ఉత్సవానికి ప్రముఖ దర్శకులు బి. ఎ. సుబ్బారావు, గిడుతూరి సూర్యం. మరికొందరు ఫిలిం పరిశ్రమ పెద్దలు ప్రముఖులు వీచ్చేశారు. వారంరోజులు జరిగిన ఈ షెడ్యూలులో గుమ్మడి, రేలంగి, హరనాథ్, బ్రహ్మం, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, మోతుకూరి సత్యం, నూతన నటుడు డి. నర్సింహారావు మొదలగువారిపై కొన్ని సన్నివేశాలను దర్శకులు ప్రతిభావంతంగా చిత్రించారు.

ఈ చిత్రదర్శకులు జి. వి. ప్రభాకర్ శ్రీయుతులు బి. ఎ సుబ్బారావు, గిడుతూరి సూర్యం మొదలగు ప్రముఖ దర్శకులవద్ద అసోసియేట్‌గా పెక్కుచిత్రాలకు పది సంవత్సరాలుగా పనిచేసి బహుముఖ ప్రజ్ఞాశాలి.

## భరణి పిక్చర్స్ 19వ చిత్రం నిర్మాణ ప్రారంభం

చక్కని చిత్రాలు నిర్మించి ప్రశంస లందిన భరణి పిక్చర్స్ వారు దర్శకులు శ్రీ పి. రామకృష్ణ, నటి పద్మశ్రీ భానుమతి గార్ల దర్శకత్వాన మరి రెండు చిత్రాల నిర్మాణాన్ని ఆరంభించారు.



విజయలక్ష్మి మూవీస్ వారి ''అమ్మమాట'' చిత్రంలో
వాణిశ్రీ, శోభన్‌బాబు

పద్మశ్రీ భానుమతి దర్శకత్వాన నిర్మింప బడుతున్న చక్కని సాంఘిక చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవము భరణి స్టూడియోస్‌లో సెప్టెంబరు 21న అతి నిరాడంబరంగా జరిగింది. కళా దర్శకులు రాజేంద్ర కుమార్ కాలేజీ వార్షికోత్సవ సెట్‌ను అతి చక్కగా నిర్మించారు.


కాలేజీ పూర్వ విద్యార్థిని లలితా సావిత్రి (భానుమతి) సితార్ మీటుతూ "నీవేరా నా మదిలో దేవా తిరుమలేశ, ఓ శ్రీనివాసా.

నీ పద దాసిని నేనేరా....''

భక్తి గీతాన్ని తన్మయి రాలై పాడుతూంటే. ఆమె చెల్లెలు ఆ కాలేజీ విద్యార్థిని (కుమారి డి. పద్మిని) ఆ పాటకు, సరాగానికి లయగా అడుగలు వేస్తూ అభినయిస్తూ నృత్యం చేస్తున్న రమణీయ సన్నివేశాన్ని ఛాయాగ్రాహకులు లక్షణ్ గోరే చిత్రీకరించారు.

దాశరధి వ్రాసిన ఈ పాటను మధురగాయని భానుమతి మనసులు ఉప్పొంగేలా అద్భుతంగా ఆలాపించారు.

అయిదురోజులు జరిగిన షూటింగులో



విజయ యింటర్నేషనల్ వారి "ఘర్ ఘర్ కీ కహానీ"లో
బాలరాజ్ సహానీ, నిరూపరాయ్.

మరికొన్ని సన్నివేశాలను శ్రీమతి భానుమతి ప్రతిభావంతంగా చిత్రీకరించారు. రెండు పాటల రికార్డింగ్ కూడా జరిగింది.

ఈ చిత్రానికి దర్శకత్వం వహించటమేగాక కథను, స్క్రీన్ ప్లేను వ్రాస్తున్న భానుమతి గారు సంగీత దర్శకత్వాని కూడాచే పట్టడం విశేషం. ఇన్ని బాధ్యతల్ని నిర్వహిస్తున్న భానుమతి గారే చిత్రంలోని అత్యంత ప్రధాన భూమికను పోషిస్తూండడం విశేషం.

ఈ చిత్రంలో సంగీతం సరిక్రొత్త పోకడల్ని సంతరించు కుంటుందనీ, తను పోషిస్తున్న పాత్రలు "మట్టిలో మాణిక్యం" లోని లలిత పాత్ర వలె మంచి పాత్ర అనీ భానుమతి గారన్నారు.

ఇలాంటి భూమికనే ఏందుకు ఎంచుకున్నారన్న ప్రశ్నకు-

"సమాజంలోని కుళ్ళును కడిగివేయడంలో దోషుల్ని వెలివేయడంలో అంటే మహిళలే-సినిమా ప్రేక్షకుల హెచ్చు ప్రశంసల నందుకున్న విషయాన్ని యిటీ

వలీ          ట్గాంది కదండీ'' అంటూ ఆమె ఒక్కసారి నవ్వారు

కృష్ణకు జంటగా అందాల నూతన తార కుమారి టి. పద్మినిని తొలిసారిగా తెలుగు తెరకు పరిచయం చేస్తున్నట్లు తెలియ పరచారు.

అక్టోబరులో 6 నుండి 14 వరకు, 21 నుండి 27 వరకు తిరిగి షూటింగ్ జరిగినది.

సరికొత్త కథ సంవిధానంతో ప్రేక్షకులను మరింతగా అలరించేఈ చిత్రంలో భానుమతి. నాగయ్య. కృష్ణ.నాగభూషణం కృష్ణంరాజు. ధూళిపాళ. మిక్కిలినేని. సాక్షి రంగారావు కుమారి టి. పద్మిని, సూర్యకాంతం, ఛాయాదేవి. నూతన నటి రాజలక్ష్మి మొదలగువారు తారాగణం.

సాంకేతిక వర్గం: కథ, స్క్రీన్ ప్లే భానుమతి, మాటలు, డి. వి. నరసరాజు, పాటలు, దాశరథి. ఆరుద్ర. సంగీతం భానుమతి, సత్యం ఛాయ లక్ష్మణ గోరే కళ రాజేంద్ర కుమార్, నృత్యాలు పసుమర్తి, కుప్ప సుందరం.

దర్శకత్వం ; భానుమతి. స్టూడియో . భరణి స్టూడియో, విడుదల : నవయుగ



పూర్ణా ఆర్ట్ పిక్చర్స్ "కూతురు కోడలు" చిత్రంలో విజయలలిత.

---

దర్శకులు పి రామకృష్ణగారు దర్శకత్వం వహించే చిత్రం పేపరు వర్క్ శరవేగంగా జరుగుతోంది త్వరలో సెట్స్ పైకి వెళ్ళనున్నారు.

# రాజకీయాలు

మన దేశ సరిహద్దుల వద్ద పరిస్థితి చాల తీవ్రమైంది. పాకిస్తాన్ తన సేన లను, భారత దేశపు పశ్చిమ సరిహద్దుల వద్ద, ముఖ్యంగా జమ్మూ కాశ్మీరు, రాజ స్తాన్, పంజాబ్ సరిహద్దుల వద్ద సమీక రించి ఏ క్షణాన్నయినా దాడి చేయడానికి సిద్ధంగా వుంచి. కాబట్టి భారత దేశం కూడా తగు రక్షణ చర్యలు తీసుకోవలసి వచ్చింది

అయితే భారత దేశపు సైనిక పాటవం గురించి తెలిసి కూడా పాకిస్తాన్ మన దేశం మీద దాడి చేస్తుందా? లేకపోతే ప్రపంచ ప్రజల దృష్టిని బంగ్లాదేశ్ సమస్య మంచి మళ్ళించడానికే ఈ యుద్ధ సన్నాహాలు చేస్తూందా? ఈ ప్రశ్నకు సమా ధానం ఎవరూ చెప్పలేరు. పాకిస్తాన్ చేతిలో తుపాకీ, పిచ్చివాడి చేతిలో రాయిలాంటిది. ఆ రాయిని వాడు విసరొచ్చును. విసరక పోనూ వచ్చును ఎవడు చెప్పగలడు?

ఈ ఉద్రిక్త పరిస్థితికి కారణం బంగ్లా దేశ్ సమస్య. బంగ్లాదేశ్ ప్రజాపోరాటం సులభంగా అణిగి పోతుందని పాకిస్తాన్ అనుకుంది. కాని అణిగి పోలేదు సరికదా మరింత ఉధృతమైంది. దీనికి పాకిస్తాన్ భారత దేశాన్ని నిందిస్తూంది. భారత దేశమే తూర్పు బెంగాల్‌కు గెరిల్లా వీరు లనూ, నిచ్ఛిన్న కారులనూ పంపుతున్న దని వాదిస్తూంది. ఇది అర్థం లేని వాదన అని తెలిపోయింది. ఎందుకంటే మేజర్ జనరల్ ఫర్మాన్ అలీఖాన్ (తూర్పు బెంగాల్ గవర్నరుకు సలహాదారుడు) తూర్పుబెంగాల్‌లో 50,000 మంది గెరిల్లా లున్నారని ఒప్పుకున్నాడు. వీరిలో చాల మంది ఆదివరకటి తూర్పు పాకిస్తాన్ సైని కులూ. తక్కిన వారు విద్యార్థులు మొద లైన వారు ఉన్నారని అన్నారాయన. బంగ్లాదేశ్ ఉద్యమం ప్రజల ఉద్యమమని గుర్తించకుండా కళ్ళు మూసుకున్న దేశాల వారీ విషయం గమనించడం మంచిది.

అసలు బంగ్లాదేశ్ సమస్యతో భారత దేశానికేమీ సంబంధం లేదు. అది ఒక వేపు బంగ్లాదేశ్ ప్రజలకీ, వారి అవామీ లీగ్‌కూ; రెండో వేపు యాహ్యాఖాన్ ప్రభుత్వానికీ మధ్య పోరాటం. భారత ప్రజలకు బంగ్లాదేశ్ ప్రజల పట్ల, వారి పోరాటం పట్ల సానుభూతి వుంది. వలస విధానం మీద పోరాటం సాగిస్తున్న వియట్ నామ్, తదితర దేశాల ప్రజల పట్ల మన ప్రజలకు సానుభూతి వున్నట్టే బంగ్లాదేశ్ ప్రజల పట్ల కూడా వుంది, అని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు. కాని సుమారు కోటి మంది తూర్పు బెంగాల్ శరణార్థులు

భారత దేశంలోకి రావడం వల్ల. వారిని పోషించే భారం మన మీద పడడం వల్ల బంగ్లాదేశ్ సమస్యతో మనకు ప్రత్యక్ష సంబంధం ఏర్పడింది ఈ సమస్య పరిష్కారమైతేనే కాని శరణార్థులు తిరిగి వెళ్ళరు. అందువల్ల యిది అంతర్జాతీయ సమస్య అయింది

ఇక ప్రపంచంలోని యితర రాజ్యాల వారి-ముఖ్యంగా అగ్రరాజ్యాల వారి వైఖరి విచిత్రంగా వుంది. శరణార్థుల పట్ల సానుభూతి ప్రకటిస్తున్నారు కాని వారి పోషణకు తగినంత సహాయం చేయడం లేదు. బంగ్లాదేశ్ సమస్య పరిష్కారానికి మార్గమేమిటో చెప్పడం లేదు. గోడ మీద పిల్లుల్లా "యుద్ధం వద్దు, రాజకీయంగా సమస్యను పరిష్కరించండి" అంటున్నారు. ఆ రాజకీయ పరిష్కారమేమిటో స్పష్టంగా చెప్పరు. వారికి పాకిస్తాన్ అంటే భయమో, ప్రేమో, మొహమాటమో ఏమిటో తెలీదు. ప్రజాస్వామ్యమంటూ కబుర్లు చెప్పే పెద్ద రాజ్యాలవారు, తూర్పు బెంగాల్‌లో ప్రజలెన్నుకున్న అవామీలీగ్ నాయకులందరినీ అరెస్టు చేసి, ప్రజలను మూకుమ్మడిగా హత్య చేస్తున్న యాహ్యాఖాన్ నియంతను ఎందుకు ఖండించడం లేదు? [illegible] యాహ్యాఖాన్ అవామీలీగ్ నాయకులతో చర్చలు జరిపి వారి కోర్కెలను ఆమోదించేటట్టు చేయడానికి ఒత్తిడి తీసుకురారెందుకని? ఈ ప్రశ్నలన్నిటికీ ఒకటే సమాధానం. ప్రతి దేశమూ తన స్వార్థ ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకునే ప్రపంచ సమస్యలను పరిశీలిస్తుంది. వారికి తూర్పు బెంగాల్‌లో సైనిక నియంతలు ప్రజలను హత్య చేస్తూ వుంటే చీమ కుట్టినట్లయినా లేదు.

కాని రోజూ కోటి మంది శరణార్థుల పోషణకై రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న భారత దేశం, పాకిస్తాన్‌లో రాజకీయ ప్రతిష్టంభన గూర్చి పట్టించుకోకుండా వుండడం సాధ్యం కాదు.

అగ్రరాజ్యాలు పాకిస్తాన్ మీద ఒత్తిడి తీసుకు రాలేకపోతే, భారత దేశం శాశ్వతంగా శరణార్థులను పోషిస్తూ కూర్చుంటుందా? భారత దేశం తనంతట తాను పాకిస్తాన్ మీద యుద్ధానికి తలపడదని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. కాబట్టి దీనికి మార్గాంతరం ఒకటే. అది ముక్తి వాహినీ వీరుల చేతిలో వుంది. వారు యాహ్యాఖాన్‌కు అర్థమయే భాష మాట్లాడుతున్నారు. పాకిస్తాన్ నియంతకు అర్థమయే భాష యిదొక్కటే. ముక్తి వాహినీ వీరులు, అగ్రరాజ్యాల వారు [illegible] సందేహమక్కర లేదు.

—కృష్ణవేణి


JYOTI NOVEMBER
REGD No 866
సత్యచిత్ర సమర్పించు
తాసిల్దారుగారి అమ్మాయి
స్క్రీన్‌ప్లే · దర్శకత్వం
కె.యస్.ప్రకాశరావు
నిర్మాతలు:
సత్యనారాయణ
సూర్యనారాయణ
సంగీతం:
కె.వి మహదేవన్
ఫొటోగ్రఫీ:
యస్ వెంకటరత్నం
సోల్ డిస్ట్రిబ్యూటర్స్
లక్ష్మీకంబైన్స్
లక్ష్మీ ఫిలింస్
రిలీజ్
LAKSHMI